Vol. X
No. 1

22nd June, 1979.
(Friday)
Ashadh, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 1 |
| Short Notice Questions and Answers. | .. 27 |
| Matters Under Rule 329 : | |
| re: (1) Delay in conducting Special Qualifying Test for Temporary Employees working in the offices of the Heads of the Departments and in Secretariat Departments. | .. 34 |
| re: (2) Delay in Payment of Money to the Growers of Natu Tobacco of Prakasam, Kurnool, and Cuddapah Districts for the Tobacco purchased in October, 1978. | .. 38 |
| re: (3) Strike by the Workers in Unorganised Sector for implementation of Minimum Wages. | .. 40 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: (1) Imminent danger of Skylab fall out in Andhra Pradesh especially in Nizamabad and Karimnagar Districts. | .. 45 |
| re: (2) Taking over of Co-operative Lift Irrigation Schemes by Government on the Left Canal of Nagarjunasagar Project. | .. 48 |
| Papers Laid on the Table. | 50 |

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Seventh day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 22nd June, 1979.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Preservation of Water level at High level sluice of Parkhal lake at 10 feet

73—

*3946(F) Q:—Sarvasri M. Omkar (Narsampet), A. Lakshminarayana (Miryalaguda) and Smt. M. Swarajyam (Thungthurthy):-Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that the Warangal District Irrigation Development Committee in its meeting held on 5-12-1978 decided that the water at high level sluice of Parkhal lake be preserved at 10 feet level as per carryover system;

(b) whether it is also a fact that the said decision has been now altered by the district authorities unilaterally and arbitrarily thereby causing harm to the 14,000 acres of Ayacut thereunder; and

(c) if so, the reasons therefor?

మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఓబులరెడ్డి):-

(ఎ) కాదండీ, 5-12-1978న జరిగిన జిల్లా నీటిపారుదల అభివృద్ధి మండలి సమావేశంలో 1978లో పాకాల చెరువు దిగువతూములో నీరు పది అడుగుల మట్టంమీద వుండేటట్టు చూడాలని నిర్ణయమయింది.

(బి) కాదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు

---

*An asterisk before the name indicates confirnation by the Member.

అధ్యక్షా, నేను ఈ విషయంలో శ్రద్ధ తీసుకున్నాను. 10 అడుగులు దిగువ తూముమీద ఉండాలని ఇంజనీర్లు చెప్పడం జరిగింది. ఈ ప్రశ్న వేసిన వారి ఉద్దేశం ఎగువ తూముమీద 10 అడుగులు ఉండాలని. ఈ తేడా ఉంటే నిజానిజాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో నేను వరంగల్ నుంచి మా ఎస్.ఇ ని పిలిపించాను. ఈ రోజున ఇ.ఇ ని పిలిపించాను. చాలా ఫండమెంటల్ డిఫరెన్సు ఉంది ఎగువ తూముమీద 10 అడుగులు ఉండాలనే సూత్రమును గణితంమీద వారు చూపించలేకపోయారు. దిగువ తూముమీద 10 అడుగులు ఉండాలని చెప్పి వారు ప్రూవ్ చేయలేకపోయారు ఇది అంతా గౌరవనీయులైన ఓంకార్ గారి సమక్షంలోనే జరిగింది. నేను ఓంకార్ గారికి ఎష్యూరెన్సు ఇస్తున్నాను.

I have taken deep interest in this matter. I will get it re-examined with the help and co-operation of Mr. Omkar and other friends—M.L.As. కాంగ్రెస్ సభ్యుల రైతుల సమక్షంలో చేయిస్తానని చెబుతున్నాను.

Increase of Sugar Price

74—

*4646 Q.— Sri Bhattam Srirama Murthy (Paravada):—Will the Minister for Agriculture and Civil Supplies be pleased to state

(a) whether it is a fact that the scarcity of Sugar is being felt in the State and the prices in the open Market have increased ranging between Rs. 2.75 to Rs.3.00 per kg.; and

(b) the steps proposed to be taken by the Government to improve the situation and to bring down the rates for the benefit of people?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వై. వెంకట్రావు):-(ఎ) లేదండీ. బహిరంగ మార్కెటులో చక్కెర సరసమైన ధరలకు దొరకుతున్నది. మార్కెటు వెల రూ. 2.50 నుండి రూ. 2.70 దాకా ఉన్నది.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—చక్కెర మార్కెట్లో కిలో 2–50 పైసలకు, ఆ పైన దొరుకుతున్నదని మంత్రిగారు చెప్పారు. అందుకే ఈ పరిస్థితిని ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వం ఏమీ ఆలోచించడం లేదా? అటువంటి చర్యలు ఏమైనా సిద్ధంగా ఉన్నాయా?

శ్రీ వై. వెంకట్రావు —ఈ మధ్య కొంత ధర పెరిగిన మాట నిజం. ఇప్పుడు కొంచెము అప్ వార్డు ట్రెండు వచ్చింది నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు దాని

మీద కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాం. ఈ డీకంట్రోలుకు ముందు ఉన్న పాలసీ ఏదైతే ఉందో ప్రతినెల ఎన్ని రిలీజు చేయాలో మొన్న 5వ తేదీన డెసిషన్ తీసుకొని ఈ నెలనుంచి కంట్రీలో ఇంటర్నల్ కన్సంప్షనుకు 5 లక్షల 25 వేల టన్నులు ఇచ్చారు. మన రాష్ట్రానికి ఈ జూన్ నెలలో 23,480 టన్నులు రిలీజ్ చేయడం జరిగింది

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్):—చెరకుకు సంబంధించి రైతుకు గిట్టుబాటు ధర లేకుండా పోవడం, దక్షిణ రాష్ట్రాలలో చెరకుకు ఒక రేటు ఉండడం నార్ధరన్ స్టేట్సులో ఒక రేటు ఉండడం జరుగుతున్నది. ఇదివరకు దీనిని నేషనలైజు చేసే ఆలోచన ఉంది. ఈ పరిశ్రమను నేషనలైజు చేయాలని ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. కాబట్టి ఇప్పుడు దానిని అమలు పరచడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? ఇప్పుడు అదే పరిష్కార మార్గంగా కనిపిస్తున్నది.

శ్రీ వై. వెంకట్రావు:— ఆ ప్రశ్నకు ఈ ప్రశ్నకు సంబంధం లేదు. అయినా చెబుతాను. ఈ షుగర్ ఇప్పుడు ఓవర్ ప్రొడక్షను లాస్టు ఇయర్ది క్యారీ ఓవర్ అయింది 40 లక్షల టన్నుల క్రిందటి సంవత్సరం ఉంది ఈ సంవత్సరం 60 లక్షల టన్నులు ఉంది. ఇంటర్నల్ కన్జంప్షను 58 లక్షల టన్నులు, ఎక్స్‌పోర్టు 8 లక్షల టన్నులు పోతే మళ్లీ క్యారీ ఓవర్ స్టాకు వస్తుంది. నేషనలైజేషన్ అనేది పై లెవెలులో జరగాలి, ఏమైనా దానిని గురించి ఆలోచించి చర్య తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):— వచ్చినటువంటి అనుభవం దృష్ట్యా మళ్లీ తిరిగి లెవీ సిస్టంను ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని సూచించిందా?

శ్రీ వై. వెంకట్రావు:—కిలో 2.75 పైసలు దాటితే సరుకు ఎక్కువ రిలీజు చేసి అందుబాటులో ఉండేట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—షుగర్ ఓవర్ ప్రొడక్షను అంటే ప్రజల అవసరాలు తీర్చగా ఓవర్ ప్రొడక్షనా లేక అమ్ముడుపోవడం లేదు కనుక ఓవర్ ప్రొడక్షనా?

శ్రీ వై. వెంకట్రావు:—కిలో ధర 4-00 రూపాయలు ఉన్నప్పుడు మన కంజంప్షను 35-40 లక్షలు టన్నులు ఉంది. తరువాత కిలో ధర 2-50 పైసలు అయింది, కిలో 2-50 పైసలు అయిన తరువాత కన్జంప్షను 58 లక్షల టన్నులు అయింది. ఆ విధంగా దానిమీద ఆధారపడి ఉంటుంది. ఏదైనా మనం చెప్పు సఫిషియంట్

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు):—జూలై ఒకటవ తేదీనుంచి 2 వేల జనాభాకు ఒక చౌక డిపో ఏర్పాటు చేయబోతున్నారు. ఈ వ్యవస్థ ద్వారా పంచదార గ్రామ ప్రజలకు అందడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నదా?

శ్రీ వై. వెంకట్రావు:—ఇప్పుడు దీనిమీద కంట్రోలు లేదు. ఎక్కడ పడితే అక్కడ దొరుకుతున్నది. అవసరమైతే ఇంకా ఎక్కువ రిలీజు చేయాలని

కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉంది. అటువంటి ఇబ్బంది ఏమైనా ఉంటే తప్పకుండా ఆలోచిస్తాము.

Subsidy on the Loans Sanctioned for Irrigation Wells and Oil Engines through Panchayati Samithis.

75—

*3948 (I)-Q.—Sri T. Balagaud (Yellareddy):—Will the Minister for Agriculture and Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that the Government have issued instructions to give 25 percent subsidy on the loans sanctioned for Irrigation wells and oil engines through Panchayat Samithis till March 1965; and

(b) if so, the reasons for sanctioning subsidy on the loans sanctioned till March 1961 only and returning the remaining proposals?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి):—

(ఎ) అవునండీ. 1961 మార్చి వరకు మాత్రమే.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

8-40 a. m. శ్రీ టి. బాలగౌడ్ :—ఇంతకుముందు 1965 వరకు సబ్సిడీ ఇవ్వాలని ఒక జి.ఓ వచ్చి ఉండే. కాని దానిని 1961 వరకు పరిమితం చేశారు, మరి 1965 వరకు ఎందుకు చేయలేదు?

శ్రీ ఎం బాగారెడ్డి:-ఒకప్పుడు మన దేశంలో తిండికి ఆహార ధాన్యాలు సరిపోనటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలకు ఈ అగ్రికల్చర్ డెవలప్‌మెంటు కొరకు ముఖ్యంగా ఈ ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎక్కువ చేసేందుకు సబ్సిడి ప్రొవైడు చేసింది. ఈ బావులు త్రవ్వేందుకు గాని ఎలక్ట్రిక్ మోటారు పెట్టేందుకు గాని, అందులో కూడా ఒక కండిషను ఏమి పెట్టారు అంటే ఈ బావుల క్రింద ఆహార ధాన్యాలు మాత్రమే ఉత్పత్తి చేయాలి అనే కండిషను కూడా ఉంది. ఇపుడు ఆహార ధాన్యాలలో మన పరిస్థితి మెరుగు అయి మనకు సెల్ఫ్ సఫిషియంటే కాకుండా కొంత సర్‌ప్లస్ అయిన తరువాత వారు 61 నుంచి ఆ సబ్సిడి ఆపేశారు. కేంద్ర ప్రభుత్వము ఆపివేసింది కాబట్టి సబ్సిడి యివ్వాలి అంటేమన రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వవలసి వస్తుంది. మనకు ఉన్న లిమిటెడ్ రిసోర్సెస్‌లో ఇంత పెద్ద డబ్బు ఇచ్చేందుకు వీలు పడుతుందా లేదా అని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ కె. వి. పతి (పుంగనూరు) :—అధ్యక్షా, 1965 సంవత్సరం వరకు ఇచ్చినటువంటి ఈ రాయితీలు అమలు జరగకుండా ఉన్నాయి కొన్ని సమితులలో వీటిని గురించి మంత్రిగారు ఏమైనా చర్య తీసుకొని ఆ రాయితీలు సక్రమంగా చెందేటట్లు చేస్తారా?

శ్రీ ఎం బాగా రెడ్డి :—అధ్యక్షా, 61 వరకు లోన్సు ఏవి అయితే ఇచ్చినారో దాంట్లో సబ్సిడి ప్రొవిజన్ పెట్టబడి ఉండెను. దీనికి 1974 వరకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చినారు. సుమారు 14, 15 సంవత్సరాల వరకు అక్కడ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు గాని, పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగాని వారు పోయి చూసి రిపోర్టు చేస్తే దానిని సబ్సిడీగా మార్చడం జరిగింది. అట్లాంటివి ఇంకా ఏమైనా కేసులు ఉంటే ప్రభుత్వ దృష్టికి వస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు (నందిగామ):—ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులకు తాసీల్‌దారు, బి.డి.ఓ. ఇంజనీరింగు సూపర్ వైజర్ చేస్తే కూడా1969 దగ్గర నుంచి 1977 వరకు కూడా పెండింగు ఉన్నాయి. దాదాపు మా కృష్ణా జిల్లాకి సంబంధించినంత వరకు నందిగామ కంచికచర్ల రెండు పంచాయతీ సమితిల్లోను ఒక 97 వెల్స్ 114 ఆయిల్ ఇంజనులు ఉన్నాయి. గవర్నమెంటు ఫర్‌దర్‌గా ఏమి ఇన్‌స్ట్రిక్షన్స్ ఇవ్వనందువల్లబ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు తాసీల్‌దారు అందరూ కూడా ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. ఆ గ్రామంనుంచి అనేకమంది పెద్దలు వచ్చి చెబుతూ ఉన్నారు. ఈ 94 బావులకు, తరువాత ఇలాంటిది రాష్ట్రం మొత్తం మీద చాల ఉన్నాయి. మళ్లీ ఒక జి. ఓ. ఇష్యూ చేసి ఆలోగ అంటే 74 లోగా బి. డి. ఓ.లు రికమెండు చేసి వాటికి సబ్సిడీ ఇవ్వడానికి కేంద్రం అడ్డు వస్తోంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా పూనుకొని 74వరకు రికమెండు చేయబడినవి అన్నికూడా ఇస్తారా?

శ్రీ ఎం. బాగా రెడ్డి :—పరిశీలిస్తాము.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) :—61 మార్చివి కూడా సబ్సిడీ ఇవ్వకుండా పెండింగులో పెట్టబడి ఉన్నాయి చాలా కేసులు. మా తుంగతుర్తి బ్లాకులో ఉన్నవి. ఇవి అన్నీ పరిశీలించి పోని ఆ లోపలనైనా మాఫీ ఇవ్వడానికి మంత్రిగారు హామి ఇస్తారా? రెండవది ఏమిటంటే ఇప్పుడు మొత్తంగా కొన్ని ఐడెంటిఫై చేసి 78 మార్చి 31 లోపల, అప్పులు ఇస్తామని చెప్పి ప్రకటించినవి కూడా 1/4 భాగమే ఇచ్చారు. బ్యాంకువారు. ఇవి అన్నీ పెండింగులో పెట్టి డబ్బులు లేవు పొమ్మంటున్నారు. వీటి విషయంలోకూడా విచారించి అప్పు దొరికేటట్టు చేస్తారా ?

శ్రీ ఎం. బాగా రెడ్డి:—ఇప్పుడు 1961 వరకు ఇచ్చిన దాంట్లోనే సబ్సిడీ ఉన్నది. తరువాత ఇచ్చిన దాంట్లో సబ్సిడీ లేదు. మొక్కపాటి వెంకటేశ్వర రావుగారు అడిగినట్లు 1961 లోగ ఇచ్చిన బావులు కొన్ని ఈ శాంక్షను లేదుగాని అవి కండిషన్సు అన్ని ఫుల్‌ఫిల్ చేసి ఉంటే, కండిషన్సు ఫుల్‌ఫిల్ చేసినా కూడా ఆ సబ్సిడీ ఫ్రోమ్ దాంట్లోనుంచి డిడక్టు చేయనటువంటి కేసులు ఉంటే దాని కొరకు పరిశీలన చేస్తామని చెప్పాను రెండవ విషయం. 61 తరువాత ఏవైతే లోన్సుగాని ఆయిల్ ఇంజనులుగాని ఇవ్వబడ్డాయో దానిలో సబ్సిడీ పోర్షన్సు ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఇది పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ఒకటే డిపార్టుమెంటు చేయవలసిన పని కాదు. సెవరల్ డిపార్టుమెంట్సుని కన్సల్టు

చేయవలసిన సమాచారం ఉన్నది. మన రిసోర్సెస్ ను బట్టి కూడా నిర్ణయం తీసుకోవలసివస్తుంది. ఈ మధ్యన అటువంటి లోన్సు పంచాయతీ సమితి ద్వారా ఇవ్వడం కూడా లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూరు) :— ఈ పంచాయతీ సమితి ఈ విధంగా 1959 లో ఇచ్చినది వెంటనే బి. డి. ఓ. పోయి చూడక ఆ బావులు కూలి పోవడం జరిగిన తరువాత ఎప్పుడో నాలుగు ఏళ్ల తరువాత వారు పరిశీలనకు పోయినప్పుడు ఈబావుల స్వరూపమే దెబ్బ తిన్నందువల్ల వాటిని రికమెండు చేయకుండా పోయిన కేసులు కూడా ఉన్నాయి. రెవిన్యూ వారు బావుల క్రింద సాగు అయినట్లు రికార్డు చేసినప్పుడే అంటే సెలసరి లెక్కలలోనే వ్రాస్తారు. సాగుబడి లెక్కలతో ఉంటుంది. అట్లా రెండు సంవత్సరాలు పంట పెట్టినట్లుగా రికార్డు అయి ఉన్నట్లయితే ఆ సబ్సిడీ పోర్షన్ [illegible] చేసే దానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అది ఎంతవరకు సాధ్యం అవుతుందో పరిశీలిస్తాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడె) :- ఈ పంచాయతీ రాజ్ తరఫునుంచి భూ తనఖా బ్యాంకు నుంచి కూడా బావులకు కొన్ని లోన్సు ఇప్పించినారు. సబ్సిడీ ఇప్పిస్తామని చెప్పి అవి అన్ని త్రవ్వించారు. కాని బి. డి. ఓలు ఏదో ఒక కారణం వల్ల దానిని ఇన్స్పెక్టుచేయడం కూడా చేయలేదు. దానివల్ల సబ్సిడీ మాఫు కాలేదు. ఇప్పుడు భూ తనఖా బ్యాంకు వారు మిత్తికి మిత్తి కట్టి వాళ్ళ దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఉన్నారు. ఆ విధంగా మంత్రిగారు దయచేసి ఇది ఆలోచన చేసి దీనిని మాఫీ చేయడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి : అటువంటి కమిట్‌మెంట్ ఉంటే ఆలోచిస్తాను.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి (శ్యాంపేట) : — 1.61 వరకు తీసుకొని రిపోర్టు ఇవ్వనందువల్ల ఏవైతే పెండింగు ఉన్నవో దాని గురించి ప్రత్యేకమైన ఆర్డర్సు ఇస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అదే విషయం ఇప్పుడే చెప్పినాను.

## Starting of a Unit of Nizam Sugar Factory in Medak District.

76—

*4457 Q.-Sri Ch. Vittal Reddy (Narasapur);—Will the Minister for Mines and Sugar Industries be pleased to state;

(a) whether it is a fact that the local legislators of Medak and Ranga Reddy District had addressed letters to hon. Chief Minister and the Minister for Sugar Industries on 27-3-1979 to locate a unit of Nizam Sugar Factory in Medak district so that it is within the reach of Narsapur. Medak, Gazvelli, Sanga Reddy, Siddipet Taluks of Medak district and Rangareddy district, if so, the steps taken; and

(b) the steps taken to locate and start a unit of Nizam Sugar (Bodhan) Factory in Narsapur taluk which is centrally situated within the reach of all the taluqs?

శ్రీ నిజాంవలి:—

(అ) అవునండీ. వచ్చినమాట వాస్తవము. అయితే ఆర్థిక కొరత వల్ల అది సాధ్యం కాదు.

(ఆ) మెదక్ జిల్లా నర్సాపూర్ వద్ద నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారి క్రొత్త చక్కెర విభాగము నెలకొల్పే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ సి. పొచ్. విఠల్ రెడ్డి — మెదక్ జిల్లాలో చెరకు ఉత్పత్తి చాల ఎక్కువ ఉంది. దీని పర్యవసానంగా మెదక్ జిల్లానుంచి వచ్చిన శాసన సభ్యులు అన్ని వివరాలతో చీఫ్ మినిష్టరుగారికి, దీనికి సంబంధించిన మినిష్టరుగారికి లెటరు వ్రాశారు. ఎందుకంటే అక్కడ నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఒక భాగము పెట్టాలని లేకుంటే ఒక నూతన షుగర్ ఫ్యాక్టరీ పరిశీలన చేయాలని వ్రాశారు ఎందుకంటే 42 ఖండసారి షుగర్ ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. రైతులను విపరీతంగా దోపిడీ చేస్తున్నాయి కాబట్టి వెంటనే ప్రభుత్వం దీని గురించి పునరాలోచన చేసి షుగర్ ఫ్యాక్టరీ భాగము అయినా ఓపెన్ చేయండి. లేకుంటే వేరే షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ నిజాంవలి :— క్రొత్తగా లైసెన్సులు మంజూరు చేసే పద్ధతిని కూడా కేంద్ర ప్రభుత్వం దాదాపు మానుకొంది. కడెం, అలంపూరు, హుజూరునగరు ఈ ప్రాంతాలలో షుగర్ ఫ్యాక్టరీస్ నిర్మాణానికి లైసెన్సు పొంది వున్నాము. కాని ఆర్థిక ఇబ్బందులవల్ల దీనిని నడపలేదు. లైసెన్సులు కూడా కేన్సిల్ అయ్యాయి. మరొక ఫ్యాక్టరీ పెట్టాలి అంటే కనీసం 5, 6 కోట్లు ఖర్చుఅవుతుంది. అది సాధ్యంకాదు.

## Cars And Duxury Vehicles Purchased By A.P.S.R.T.C

77—

*2292 (L) Q.-Sarvasri M. Venkateswara Rao, (Nandigama), E. Subba Rao (Kuchinapudi) and V.Sobhanadreeswara Rao (Vuyyuru) Will the Minister for Transport and Minor Irr.gation b. pleased to state :

(a) the total number of cars and other' luxury vchicles owned by the A. P.R.T.C;

(b) the number of car put at the disposal of the Members of the Corporation;

(c) the number of cars used by the Chairman and Vice-Chairman:

(d) the average cost of maintenance of cars for one month; and

(e) the average cost of maintenance of cars used by the Members of the Corporation?

రవాణా, చిన్నతరహా నీటిపారుదల మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి):—

(ఎ) రోడ్డురవాణా సంస్థకు అధికారిక పనుల కై అధికారులు ఉపయోగించడానికి 54 కారులు ఉన్నాయి. వాటిలో ఒకటి పాలా.

(బి) పూర్తిగా సంస్థ సభ్యుల అధీనంలో ఎట్టి కార్లు ఉంచడం లేదు.

(సి) సంస్థ పనుల కోసం సంస్థ ఛైర్మన్, వైస్-ఛైర్మన్, జనరల్ మేనేజరు తలాఒక కారును వాడుతున్నారు.

(డి) ఈ కారలన్నిటి నిర్వహణకు నెలకు సగటున రూ. 85,000 లు ఖర్చు అవుతున్నది.

(ఇ) సభ్యులకు కారులు సమకూర్చేందుకు సంస్థ నెలకు సగటున రూ. 8,918 లు ఖర్చు చేస్తున్నది.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు :— ఆంధ్రప్రదేశ్‌లో ఏ నియోజక వర్గానికి వెళ్ళినప్పటికి ఏ బస్సు షెల్టర్స్ కట్టిన చోటికి వెళ్ళినప్పటికీ కొన్ని వేల మంది స్త్రీలు పురుషులు చిన్న పిల్లలతో మిడ్ సమ్మరులో కూడా నిలబడి ఉండే ఈ సమయములో ఒక ఎ.పి ఎస్.ఆర్.టి సి. ఛైర్మన్‌కి, వైస్ ఛైర్మన్‌కి లక్షా 50 వేలు ఖర్చు పెడుతున్నారు అంటే మరి ఇంతకంటే సోచనీయమైన విషయం మరొకటి లేదు ఇంతకంటే బాధపడవలసిన విషయం మరొకటి లేదు. ముఖ్యంగా ఇది మాత్రం మంత్రిగారు సద్భావముతో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఒక ఇద్దరు వ్యక్తుల కోసము లక్షా 50 వేల రూపాయలు లగ్జరీ కోసం ఖర్చు పెడుతున్నారు అంటే మరి వాళ్ళు చేసే పని ఏమిటో నాకు అర్థము కావడం లేదు. ఆర్ టిసి మెంబరు ఒక బస్సు ఎక్కితే రెండు సీట్లు ఆయనకు రిజర్వేషను. ఎం ఎల్.ఏలు ఎం.పి.లు వచ్చినప్పటికి ఆర్ టి. సి. మెంబరుకు మాత్రం రెండు సీట్లు ఇస్తారు. ఎ.పి.ఎస్ ఆర్.టి సి. బస్సు స్టాండులో ఆయన దిగినప్పుడు ఆయనను ఒక ఎల్.డి సి. కేడరు వారో యు డి సి. కేడరు వారో ఆయనను రిసీవ్ చేసుకొని ఒక చిన్న కారులో తీసుకొని వస్తారు. అనేక సందర్భాలలో ఈ హైదరాబాదు ఆర్.టి.సి బస్సు స్టాండులో నేను చూశాను. ఆర్.టి.సి. మెంబర్లు వచ్చినప్పుడు. లక్షా 50 వేలు ఈ విధంగా దుర్వినియోగం చేస్తూ ఉన్నారుఅంటే ప్రభుత్వాన్ని ఏమి అనాలో నాకు అర్థం కావడం లేదు. ఈ సాంప్రదాయం మారుస్తారా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— అధ్యక్షా, వారు సరిగా వినలేదు. ఆ ఖర్చు రెండు కార్లకు కాదు. 54 కార్లకు కలిసి ఖర్చు అవుతుంది.

8-50 a.m. శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఆర్. టి. సి. అధికారుల వుపయోగంలో 54 కార్లు వున్నాయన్నారు. ఏ ఏ కేడర్ అధికారుల వుపయోగంలో ఎన్నెన్ని కార్లు వున్నాయి. ఏ ఏ ప్రాంతాలలో పని చేస్తున్నాయి చెప్పగలరా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—హయ్యర్ కేడర్ ఆఫీసర్స్ నుండి డిప్యూటీ ఏరియా మేనేజర్ కేడర్ వరకూ గల అధికారులకు కార్లు వున్నాయి. మొత్తం 73 కేడర్స్ వున్నాయి. కార్ ఎంటయిటిల్ వున్న లాస్టు కేడర్ డిప్యూటీ ఏరియా మేనేజరు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—సంవత్సరానికి 54 కార్ల మెయింటెనెన్స్‌కు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు మనకు మొత్తం 20 జిల్లాలు వున్నాయి. జిల్లాకు ఒక కారు చొప్పున వుపయోగించినా కూడా 20 కార్లు సరిపోతాయి. చైర్మన్, వైస్ చైర్మెన్ వంటి వాళ్ళకు ఇచ్చినా మొత్తం 25 కార్లు సరిపోతాయి. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా, మొరార్జీ దేశాయ్‌గారు ఖర్చు తగ్గించుకోమని సెంట్రల్ డిపార్టుమెంట్స్‌కు వ్రాసారు. ఆ సలహాను పాటించి ఆర్. టి. సి వారు కూడా తమకున్న ఇప్పుడున్న 54 కార్ల సంఖ్యను బాగా తగ్గించుకొని, ఖర్చును తగ్గించుకోడానికి ఏదైనా వుద్దేశం వుందా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :— ఒక్క హెడ్ క్వార్టర్స్‌లోనే కాదు మొత్తం రాష్ట్రమంతటా కలిపి 54 కార్లువున్నాయి. మొత్తం రాష్ట్రంలో 6 ఏరియాస్ వున్నాయి. కొత్త కార్లు కొనివుండేవారే కాని ఖర్చు తగ్గించుకోవాలనే వుద్దేశంతోనే కొనడం మానివేశారు.

శ్రీ ఊపూరి సుబ్బారావు (కూచినపూడి):—ఆర్. టి.సి.కి కావలసిన బస్సులను ఇతర కంపెనీల వద్ద కొనేబదులు స్వయంగా ఒక కర్మాగారం పెట్టి బాడీ బిల్డింగు చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అది సాధ్యం కాదు.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట):—ఆర్.టి.సి. చైర్మన్‌కు, అఫీషియల్స్‌కు యిస్తున్నారు. మెంబర్స్‌కు ఏ విధంగా వుపయోగపడతాయి ? ఆ 2 వేల రూపాయలు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:—మీటింగ్‌కు వచ్చినప్పుడు మీటింగ్ రోజున, మీటింగుకు ఒక రోజు ముందు, ఒక రోజు తరువాత కూడా మెంబర్స్‌కు ఇవ్వబడుతుంది. వారు ప్రైవేటు పనికోసం కూడా వారు వాడుకోవచ్చు. 60 పైసలు కిలో మీటర్‌కు ఛార్జి చేస్తారు. 2500 కిలో మీటర్స్ ఫ్రీగా ఇవ్వాలని కూడా నిశ్చయించింది.

శ్రీ డి. మునుస్వామి (కోడుమూరు) :—చైర్మన్, వైస్ చైర్మెన్ ఏ టైప్ కార్లను వుపయోగిస్తారు, అవి పెట్రోలో లేక డీసిలా అన్న విషయము చెప్పాలి. ఇదివరలో కమాలొద్దీన్‌గారు చైర్మెన్‌గా వున్నప్పుడు చాలా డీసెంటు కారు వుండింది. ఆ కారు ఇప్పుడు వుందా ?

శ్రీ ఎ వెంగళరెడ్డి:—ఒక ఓల్డ్ ఇంపాలా కారు వుందండి. దానిని ఇప్పుడు వుపయోగించడం లేదు.

శ్రీ డి. మునుస్వామి —రిపేర్ చేయించలేదా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— లేదు.

శ్రీ డి. మునుస్వామి:— ఆక్షన్‌లో పెట్టి డిస్పోజ్ చేస్తారా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— వారికి ఆ ఉద్దేశం లేదనుకుంటాను.

## Withdrawal of all Super Deluxe Buses Plying in the State by A.P.S.R.T.C.

78—

*4545 Q:—Dr. V. Sivarama Krishna Rao (B. del):—Will the Minister for Transport and Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that the Andhra Pradesh State Road Transport Corporation is considering to withdraw all Super Deluxe Buses now plying all over the State; and

(b) if so, the reasons therefor?

రవాణా, చిన్న తరహా పారుదల శాఖామంత్రి (శ్రీ వెంగళరెడ్డి)—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:— సూపర్ డీలక్స్ బస్సులను ఉపసంహరించుకొనే వుద్దేశం లేదని మంత్రిగారు చెప్పారు. సంతోషమైన విషయమే ఐతే నడుస్తున్న బస్సులు కార్న్ చెడిపోతే వాటి స్థానంలో కొత్త బస్సులను వేయడం గాని, వాటిని రిపేర్ చేయడంగాని జరగడం లేదు. శాసన సభ్యునిగా నేను ఎన్నోసార్లు కడపకు ప్రయాణం చేయవలసివచ్చింది. ఐతే చాలా పర్యాయాలు ఆ బస్సులో నుంచి దిగి లారీలలో ప్రయాణము చేయవలసి వచ్చింది. ఈ పరిస్థితిలో పాతబస్సులను తీసివేసి వాటిస్థానే కొత్త బస్సులను కొనే ప్రతిపాదన ఏదైనా వుందా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— ప్రతి సంవత్సరం కొత్త బస్సులు వస్తున్నాయి. సూపర్ డీలక్స్ బస్సులు కూడా వస్తున్నాయి. ఫాస్టు రన్నింగ్ ఎక్స్‌ప్రెస్ సర్వీసెస్ మూలంగా సూపర్ డీలక్స్ బస్సులకు డిమాండ్ తగ్గింది. అందుకని స్లోడౌన్ చేసాము, మిగతా బస్సులను ఎక్కువ చేస్తున్నాం.

శ్రీ కె. లక్ష్మీనారాయణరెడ్డి (ప్రత్తిపాడు):— అధ్యక్షా, తెనాలి గుంటూరు సూపర్ డీలక్స్ బస్ చెడిపోయి ఆరు నెలలైంది. ఇంతవరకు కూడా బాగుచేయలేదు.

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— 10 రోజుల్లో రావచ్చు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— విజయవాడ నుండి హైదరాబాదుకు 11—30 తర్వాత 3, 4 బస్సులు రెగ్యులర్‌గా నడుస్తున్నాయి. సుమారు 12 గంటల ప్రాంతంలో బెజవాడనుండి హైద్రాబాద్‌కు ఒక సూపర్ డీలక్స్ బస్ నడుపుతారా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—ఆ విషయం చూస్తాం

శ్రీ కె.వి. పతి(పుంగనూరు) :—అధ్యక్షా, చిత్తూరునుండి ఒక డీలక్స్ బస్ వేయమని ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ గారికి ఒక సంవత్సరంనుంచి మనవి చేస్తున్నాను ఇతర ప్రాంతాలకు వేస్తున్నారు కాని చిత్తూరును మరచిపోతున్నారు. ఆ విషయమై హామీ యిస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—చిత్తూరువాళ్ళు, అనంతపుర వాళ్లు సూపర్ డీలక్స్ కావాలి అనంటే బాడీ వచ్చినప్పుడు యిస్తాను అని చెప్పాను, Yesterday they said that they were not even having a Fast Express. I said 'I will provide it.'

శ్రీ కె. వెంకటకృష్ణారెడ్డి (నర్సరావుపేట) :—ప్రతి జిల్లా కేంద్రంనుండి ఒక సూపర్ డీలక్స్ బస్సు వుందా లేదా అనే విషయం మంత్రిగారు చెబుతారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :— ప్రతి జిల్లానుంచి వున్నాయి. కాని గుంటూరు నుంచి మాత్రం...

గౌరవ సభ్యుడు :—ఇప్పుడే చిత్తూరునుండి లేవన్నారు.

శ్రీ జి వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి) :—అధ్యక్షా, అసెంబ్లీ ప్రారంభమైనప్పటినుండీ ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారిని కోరుతున్నాము. 650 మైళ్ల దూరం పోవాలంటే, ఆ బస్సుల్లో పోవడంకన్నా సింపిల్ ఇంప్రిజన్ మెంట్ సులభంగా వుంటుంది. ఒక బస్సులో 150-200 మందిని తీసుకువెళతారు. స్త్రీలు, పిల్లలు చాలా ఇబ్బంది పడతారు కాబట్టి ఓవర్ లోడ్ లేకుండా ఎన్ని సీట్స్ వుంటాయో అంతమందినే అలా చేసేవిధంగా చూడండి. ఓవర్ లోడ్ తగ్గించండి.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—తగ్గిస్తాం.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :—తిరుపతి మద్రాసు మధ్యలో బస్సులు పరుగెత్తుతున్నాయి మద్రాసు స్టేట్ వారివి పరుగెత్తుతున్నాయి. వాటితో కంపేర్ చేస్తే మన బస్సులు చాల అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. దానిని ప్రభుత్వం మెరుగుపరచే పరిస్థితులు ఉన్నాయా ? యాత్రికులు ఎక్కువగా వస్తూ వుంటారు. మద్రాసునుంచి, కంచినుంచి మిగతాచోట్లనుంచి తిరుపతికి బస్సులు ఎక్కువ చేసి మంచి కండిషన్‌లో పెట్టే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ? 9-00 a.m.

Sri A. Vengal Reddy :—I will take all possible steps.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—సూపర్ బస్సులు, సూపర్ డీలక్స్ బస్సులు ఎట్లా వున్నాయో చెప్పండి. ఇంత డిస్టెన్స్‌కు అని పెట్టండి. చాలా దూరం పోయే ప్రయాణీకులకు సూపర్ డీలక్స్ బస్సులు చాల అవసరం మంత్రుల సిఫార్సుల మీద 100 మైళ్ళు 50 మైళ్లకు సూపర్ డీలక్స్ పెట్టి 600 మైళ్లు, 700 మైళ్లు దూరం వున్నచోట సూపర్ డీలక్స్ బస్సులు లేకుండా ఆర్డినరీ బస్సులో పోవాలంటే పెద్ద బండిమీద పోయినట్లు వుంటుంది. అందుకని దానిని మెయిన్‌టెయిన్ చేస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—లాంగ్ డిస్టెన్ పోయేవి అన్నీ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, సూపర్ డీలక్స్ ఉన్నాయి. షార్టు డిస్టెన్స్‌లో సూపర్ డీలక్స్ లేదు.

గౌరవ సభ్యుడు ;—శ్రీకాకుళం జిల్లానుంచి రాజధానికి ఇంతకు పూర్వం డీలక్స్ బస్ వుండేది. ఇప్పుడు ఆ బస్ తీసివేశారు. శ్రీకాకుళం జిల్లానుంచి డైరక్ట్‌గా రాజధానికి వచ్చే బస్ లేదు. శ్రీకాకుళం సిటీకి సమయానికి ట్రెయిన్ కనెక్షన్‌కూడ లేదు. ఏదైనా పనిమీద రావాలంటే ట్రెయిన్‌కు రిజర్వేషను వుండదు. అక్కడనుంచి బస్ లేదు. కాబట్టి సూపర్ డీలక్స్ బస్ రెస్టోర్ చేస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి : —శ్రీకాకుళంనుంచి విత్‌డ్రా చేయడం జరిగింది. అంత లాంగ్ డిస్టెన్స్ బస్‌లో రావడం కష్టం డిఫికల్టీ ఫీల్ అవుతారు.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—వికారాబాద్ తాలూకాలో తాండూరులో ఒక డిపో, పర్గిలో ఒక డిపో వున్నవి. అక్కడ నైట్ హాల్ట్ బస్ లేదు. తాండూరుకు వెళ్ళి ఆరు గంటలకు అక్కడినుంచి బండి వస్తుంది. ఒక నైట్ హాల్ట్ బస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్ వేస్తారా ? అక్కడ షెడ్‌కూడ కట్టలేదు. మూడు ఎకరాలు భూమి ఎక్వయిర్ చేశాము. దానిని గురించి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎ. వెంగళరెడ్డి : —చూస్తాను.

## Nationalisation of Lorry Transport

79—

*3090 Q.—Sarvasri E. Subba Rao and P. Sreerama Murthy (Amadalavalasa):—Will the Minister for Transport and Minor Irrigation be pleased to state:

(a) Whether there is any proposal of Nationalisation of the Lorry transport pending with the Government; and

(b) if so, when it will be materialised?

Minister for Transport and Minor Irrigation(Sri A. Vengal Reddy) :—(a) No, Sir.

(b) In view of answer to (a) above, this does not arise.

శ్రీ ఇ. సుబ్బారావు :—దేశంలో యిల్లిసిట్ ట్రాన్స్‌పోర్టు ఎక్కువగా లారీలు మూలంగా జరుగుతున్నది. ఈ యిల్లిసిట్ బంద్ చేయాలంటే ఆర్.టి.సి. వారు 6 జోన్స్ చేస్తామని పేపరులో వచ్చినది. ఇలాంటప్పుడు దీనిని నేషనలైజ్ చేసి ఒప్పచెప్పితే బాగా ఉంటుందేమో ఆలోచిస్తారా ?

Sri A. Vengal Reddy .—At present. there is no such proposal. The aim of R T C. is first to nationalise the passenger transport. తరువాత దానికి కూడ పోవాలని వున్నది. పోకూడదనికాదు. For the present there is no such scheme.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్ సర్వీసెస్ విషయంలో చాలావరకు నష్టపడుతున్నది. ఇతరరాష్ట్రాలలో చూస్తే లారీ ట్రాన్స్‌పోర్టుతో They are minting the money. అటువంటి ప్రాఫిటబుల్ బిజినెస్ మనం ప్రైవేట్ పీపుల్ ఆర్గనైజేషన్‌లో విడిచిపెట్టి లాసెస్ అన్ని భరించే దానికంటె యిది కూడ టేకన్ చేసి భర్తీ చేసే పరిస్థితి చూస్తారా ?

Sri A. Vengal Reddy :—I will examine it Sir.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :— ఈ ప్రశ్న రెండు విధాలుగా వున్నది. రేట్స్ వారి యిష్టం వచ్చినట్లుగా వేస్తూ మన రేట్స్ పైన పెంచడం జరుతున్నది ఆ డ్రైవర్స్ పైన మనకు కంట్రోల్ లేకుండా పోతున్నది. వారు విపరీతమైన స్పీడ్‌తో పాసెంజర్ బస్‌పైన కొట్టడం రావడం అనేది జరుగుతున్నది. వారిపైన కంట్రోల్ ఉండాలి దానిని నేషనలైజ్ చేయకుండా ఎలా సాధ్యపరచగలరో ఆలోచన చేసి చెప్పగలరా ? నేషనలైజేషన్ లేకపోతే కంట్రోల్ అయినా ప్రభుత్వం తీసుకోవాలి స్పీడ్ కంట్రోల్ చేయడం, రేట్స్ కంట్రోల్ చేయడం. ఇది చేయడం చాల అవసరం అంతవరకైనా ప్రభుత్వం ఆలోచన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ? చాల మంది చచ్చిపోతున్నారు. అసెంబ్లీలో చాల సార్లు ఈ ప్రశ్న ఉదయించింది. మంత్రిగారు ఇటువంటిది దృష్టిలో పెట్టుకుంటారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :— చాల సార్లు ఆన్సర్ చేయడం జరిగింది. స్పీడ్ కంట్రోల్స్‌కు, యాక్సిడెంట్స్ కాకుండా ఉండడానికి చాల విధాల స్టెప్స్ తీసుకోవడం జరిగింది. There are provisions in the Act itself.

Sri P. Subbaiah :—But, they are not implemented.

Sri A. Vengal Reddy :—They are being implemented

శ్రీ పూల సుబ్బయ్య :— ఇటీవల నాగార్జునసాగర్ దగ్గర లారీ స్పీడ్‌లో పోయి పాసింజర్స్ బస్‌కు కొట్టడంవల్ల 13 మంది చచ్చిపోయారు. ఇటువంటిది చాల చోట్ల జరుగుతున్నాయి. వాటికి టైమ్ పెట్టి ఫలానా పర్టిక్యులర్ టైమ్ లోనే లారీలు రన్ కావాలి, ఈ స్పీడ్‌తో పోవాలి. అని అది అసెంబ్లీలోనే చర్చించాము. అది అమలు కాకపోతే అమలు జరిగేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిగదా ? వయిలేషన్ చేయడమే ప్రభుత్వ లక్ష్యమా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :— అమలు జరుగుతున్నది. ఎక్కడైనా ఉండవచ్చు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— మినిష్టర్ ఫర్ యాక్సిడెంట్స్ ఒకరిని పెట్టేస్తే బాగా ఉంటుంది. వీరివల్ల కాదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— రోడ్ ట్రాన్స్‌పోర్టు మీద జరిగిన పరిశోధనలో రాత్రి 12 నుంచి 4 వరకు ప్రయాణం చేయడం వల్ల లారీస్ డ్రైవ్ చేయడం వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. 12 నుంచి 4 వరకు లారీల మూవ్‌మెంట్‌ను ఆపుతూ 70 మైళ్లకు, 100 మైళ్లకు రెస్టు హౌసెస్‌లాగా కేంద్ర

ప్రభుత్వం యొక్క సహకారం తీసుకొని నేషనల్ హైవేస్ ప్రక్క వెంబడి కొన్ని సదుపాయాలు కల్పించే ఆలోచన మీ పరిశీలనలో వున్నదా ?

Sri A. Vengal Reddy :— That is under consideration.

Re-appointment of Retired Employees

80–

3944-K.–Sri G. Venkateswara Rao (Chinthalapudi) :—Will the Chief Minister be pleased to state:

(a) The number of retired employees who have been re-appointed af er the present Government have come into office, and the reasons therefor;

(b) the criteria being adopted by the Government in giving re-appointments to the retired employees, and

(c) Whether the same period is given to all such retired employees, if not, the reasons the.efor ?

శ్రీ జి, రాజారాం: —ఔనండి.........

శ్రీ పూల సుబ్బయ్య :— ముఖ్యమంత్రిగారు యిక్కడే ఉన్నారు. The Chief Minister should answer this question, because it was put to him.

Mr. Speaker;—He has taken my consent,

శ్రీ పూల సుబ్బయ్య:–ఈ శాసనసభలోనే గతంలో తమరు రూలింగ్ యివ్వడం జరిగింది. కన్‌సరన్డ్ మినిష్టర్ లేకపోతే it is a different matter. The concerned Minister, Hon'ble Chief Minister is here.

Mr. Speaker:—Any Minister can answer on behalf of the Government.

Sri M. Venkaiah Naidu:—No. It is not the procedure. If that is the case, everybody will speak on behalf of the Government.

శ్రీ ఎమ్. ఓంకార్ :—సత్‌సాంప్రదాయాన్ని నిలబెట్టుకోవడం అవసరం. మీ అనుమతితో జరిగిపోవాలి, వారు యిక్కడ హౌస్‌లో....

డాక్టరు ఎం.చెన్నారెడ్డి:–ఈ అన్సర్ ను నేను ఫైనాన్స్ మినిష్టర్ యిద్దరము కన్‌ఫరమ్ చేశాము. సౌకర్యం కొరకు వారు చెప్పాలి అని. అసెంబ్లి కి తెలిపి మీఅనుమతి తీసుకోవడం జరిగింది,

శ్రీ ఎమ్. ఓంకార్ :–ఓ.కె. చేస్తారనే ఉద్దేశ్యముతో వారు చెప్పుతున్నారు.

Mr. Speaker:—The answer was approved by the Chief Minister and the Minister for Finance. There is no doubt that the Chief Minister would answer if you need some more information or if you want to seek some clarifications.

శ్రీ డి. మునుస్వామి:—సర్వీస్ మాటర్స్ వారికి ట్రాన్స్‌ఫర్ చేశారా?

These are purely service matters, which are dealt with by the Chief Minister. He should answer the question.

Mr. Speaker:—The Chief Minister is here. He will also answer the questions. Let the Finance Minister reply.

Sri P. Janardhan Reddy:—If the Finance Minister wants to answer for all the Departments, we have no objection. Let him answer What is this, Sir. The Chief Minister is here.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—కొత్త సాంప్రదాయం యిది. తమరు యితకుముందు సెలవిచ్చారు. మంత్రి ఉన్నప్పుడు ఆ మంత్రి ఆన్సర్ చేయాలని.

Mr. Speaker:—When the answer is approved by the Chief Minister also and the permission is sought, the Finance Minister can reply. The consent of the Speaker was taken in this matter. 9.10 a.m.

శ్రీ ఎమ్, వెంకయ్యనాయుడు:—ఇది చాల అన్యాయం,

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఇప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు అవకాశం లేదు కాబట్టి తమ అనుమతితో ఒక విషయం తమ దృష్టికి తీసుకు రాదలుచుకున్నాను. ముఖ్య మంత్రిగారు ఇక్కడ వుండగా, వారి తరపున ఆర్థిక శాఖ మంత్రిగారు యీ ప్రశ్నకు సమాధానం చదువుతున్నారు. మేము వింటున్నాము. కాని, యీ పద్ధతి ఎ తవరకు మన సాంప్రదాయానికి, రూల్సుకు అనుకూలమైనది? ఇదే గనుక ఎలవ్ చేస్తే, రేపు దీనిని ఆసరాగా తీసుకుని మిగతా ఏ మంత్రి అయినా సరే ఎవరితో నయినా సరే సమాధానాలు యిప్పించుకోవచ్చునుగదా.

మిస్టర్ స్పీకర్ :—సాధారణంగా స్పీకర్ కన్‌సెంట్ తీసుకునే మినిస్టర్సు లేనప్పుడు ఆ సమాధానాలు యిస్తున్నారు. ప్రశ్న వేసిన మెంబర్సు లేనప్పుడు ఆ ప్రశ్నలను నేను ఎలవ్ చేస్తున్నట్లుగానే, వారు కూడ ఆ మినిస్టర్సు లేనప్పుడు పర్మిషను తీసుకుని ఆన్సర్ చేస్తున్నారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, అంతేగాక అనేక డిపార్టుమెంట్సు క్వశ్చన్స్ నా వద్దకు కన్‌ఫర్‌మేషన్ నిమిత్తం వస్తూ వుంటాయి. నేను కన్‌ఫర్మ్ చేసినంత మాత్రం చేత నేనే సమాధానాలు ఇవ్వాలని కాదు. సౌకర్యం కొరకు ఆ విధంగా యివ్వడం జరుగుతూ వుంటుంది ఇది మొదటే అచ్చు వేయడంవలన యిట్లా వచ్చింది

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—ఇది ఎవరి సబ్జెక్టు ?

మిస్టర్ స్పీకర్ :—సమాధానం యాంబిగ్యుయస్‌గావున్నా, మీకు ఏమైనా అనుమానం వస్తే ముఖ్యమంత్రిగారు ఆన్సర్ చేస్తారు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఏ రూలు క్రింద ?

Mr. Speaker :—It is not a rule. There no definite rule like that. Point out any rule like that ?

Sri P. Janardhana Reddy :—The person holding the portfolio should answer. That is the procedure.

Mr. Speaker :—If he obtains the permission of the Speaker the other Minister also can answer. I didn't agree with you.

Sri Ch. Rajeswara Rao :—It is matter of principle.

(Interruptions)

Sri M. Venkaiah Naidu:—We very much protest for it.

Mr. Speaker:—The Chief Minister is here. If there is any difficulty he will answer you.

(Interruptions)

Mr. Speaker:—I have given my consent to the Finance Minister to answer the question.

Sri Ch. Rajeswara Rao :—With your permission that can be done when the Chief Minister is absent. He is present here. It should not become a precedent here after.

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) :—

(ఎ) అవునండీ. 21 మందిని తిరిగి పనిలోకి తీసుకున్నారు. అర్హత, అనుభవం ఈ రెండూ గల వారు బయట దొరకని సందర్భాలలో రిటైరు అయిన ఉద్యోగులను తిరిగి తీసుకోడానికి అనుమతించబడింది.

(బి) ప్రమాణాలంటూ ఏవీ నిర్ణయించలేదు. ఫలానా పదవులకు అర్హత, అనుభవం గల వాళ్ళు బయట దొరకనప్పుడు. రిటైరు అయిన వాళ్ళను తిరిగి నియమించుకోవడం నియామకపు అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుంది. అలాంటి నియామకాలకి అనుమతి ఇవ్వడం జరిగింది.

(సి) ఏ పనులకుగాను తిరిగి నియమించుకోవడం జరుగుతుందో, వాటి స్వభావాన్ని బట్టి, అర్హతగల ఉద్యోగుల అందుబాటును బట్టి, పదవీ కాలాన్ని నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ ఎం ఓంకార్ :—ఇదివరకు ప్రభుత్వం హౌస్‌లో కేటగారికల్‌గా ఒక ఎస్యూరెన్స్ యివ్వడం జరిగింది. ఒకసారి కాదు, అనేక సార్లు వారు చెప్పడం జరిగింది. అదేమంటే పదవీ విరమణ చేసిన వారిని తిరిగి మేము ఉద్యోగాలలోకి

తీసుకునే సమస్య లేదు అన్నారు ఇప్పుడు 21 మందిని తీసుకున్నారు. ఇదివరకు యిచ్చిన హామీకి యిది భిన్నంగా పోవడం కాదా ? ఏ ఏ డిపార్టుమెంట్సులో వీరిని తీసుకున్నారు ? ఇందులో 'బి' కి సమాధానంగా - ఏ రకమైన క్రైటీరియా లేదు అన్నారు. అంటే ఇందులో రాజకీయ ప్రయోజనాలే ప్రధానంగా ఉన్నాయా ?

శ్రీ జి. రాజారాం :- నేను మనవిజేశాను అనుభవం, అర్హత యీ రెండూ కలిగిన వారు బయట లేనప్పుడు, అవి ఉన్నవారికి రిఎప్పాయింట్ మెంట్ ఇవ్వడం జరిగింది కాని, క్రైటీరియా లేదని నేనన లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఒకసారి 'బి' కి యిచ్చిన సమాధానం చదవండి.

శ్రీ జి రాజారాం :—ప్రిమాణాలంటూ దేన్నీ నిర్ణయించలేదు. ఫలానా పదవులకు అర్హత, అనుభవం గల వాళ్లు బయట దొరకనప్పుడు, రిటైర్ అయిన వాళ్లను తిరిగి నియమించుకోవడం నియామకపు అధికారులకు ప్రయోజన కరంగా ఉంటుంది అలాంటి నియామకాలకి అనుమతి ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అది రీజన్ మాత్రమే....

మిస్టర్ స్పీకర్ :—ఇంగ్లీషులో సమాధానంగా ఏవిధంగా వుందో చూడండి. No criteria have been prescribed. However, where there is dearth of qualified and experienced hands for the particular posts in the open market and the re-appointment is advantageous to the re-employing authority/Department, permission for such re-employment is accorded.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : — పొలిటికల్ గాని యింకొకటిగాని, కారణం ఏదయినప్పటికి, ఇదివరకు యిచ్చిన ఎస్యూరెన్స్ కు యిది విరుద్ధం కాదా ? ఈ 21 మందిని, ఏ డిపార్టుమెంటు వారిని, ఎంతమందిని తీసుకున్నారో చెబుతారా ?

శ్రీ జి. రాజారాం :—నాకు తెలిసినంతవరకు యీ ప్రభుత్వం వచ్చిన తరువాత అలాంటి ఎస్యూరెన్స్ ఏమీ ఇవ్వలేదు. అయితే గత ప్రభుత్వం వెంగళరావుగారి ప్రభుత్వంలో 18-1-76 న ఒక జి ఒ రిఅపాయింట్ మెంట్ కు, ఎక్స్టెన్షన్ కు వీలు వుండదని వారు తీశారు. ఆ తరువాత 1-3-76 న యింకా కొన్ని డిపార్టుమెంట్సుకు దానిని వర్తింపజేశారు. ఆ తరువాత 28-9-76 లో కార్పొరేషన్స్ కు వీటన్నింటికీ వర్తింపజేశారు. కాని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అలాంటి ఎస్యూరెన్స్ యిచ్చినట్లుగా నాకు జ్ఞాపకం లేదు. అయితే, గత ప్రభుత్వం అలాంటి ఎస్యూరెన్స్, జి. ఒ స్. యిచ్చినప్పటికి, అనేక సందర్భాలలో యిలాంటి అర్హత, అనుభవం గల వారు వున్నప్పుడు రిఎప్పాంట్ మెంట్ అప్పుడు కూడ చేయడం జరిగింది. నాకు జ్ఞాపకం వుంది. ఇప్పుడు, ఉదాహరణకు—

Sri S. Akbar Alam, He is Asst. Director in the Insurance Department.

Sri Sharif, Superintendent, Insurance Department

Sri Sirarmulu, Insurancs Department

Sri G. Ramachandran, Previously A.G., Hyderabad. Now he is in inance Department.

Sri Mare Goud, Dy. Secretary, Law Department (one year)

Sri V.V. Satyanarayana, Secretary, Law Department (one year)

Sri B.L. Narasimhulu, Director, Indian Medicine (one year)

Sri K.B. Subba Rao, Professor, Homeopathy

Sri S.N. Mathur, Previously Director of Medical Services

Sri P.V. Prabrahma, Dy. Director Epigraphy

Dr. Akbal Ali, Director, Engineering Research Laboratory (2 years)

Sri K. Thimma, Asst. Secretary Home Department (one year)

Sri G.V. Ramana Reddy, Asst. Secretary, Transport Dept. (one year)

Sri A.R. Baji, Selection Grade Officer in Press Information Bureau

Sri R. Constantaine, News Agent, All India Radio (3 years)

Dr. Bhagawandas, Previously Chief Secretary. He has been appointed as Vigilance Commissioner

Sri K.B. Lal (Two years)

Sri Md. Abdul Razak, Government House Department (one year)

Sri M. Ramaiah, Pay and Accounts Officer. Projects (upto 31-3-80)

Sri P. Kameswar Rao Director of Accounts, Projects (upto 1980)

9-20 a. m. శ్రీ ఎం. ఓంకార్ —ఈ పోస్టులకు వేరే ఎవరూ దొరకలేని మమ్మల్ని నమ్మమంటారా? సమగటి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరవులను ఖాతరు చేసే బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందా లేదా ?

శ్రీ జి. రాజారాం :—దానిని దృష్టిలో ఉంచుకున్నాము. బైట అటువంటి అర్హులు ఇమిడియట్‌గా దొరకనప్పుడే వారికి ఎక్స్‌టెన్షను ఇవ్వడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (వెంకటగిరి) :— వెంగళరావుగారి కాలంలో ఇష్యూ చేసిన జివో మ రద్దు చేయలేదు. రద్దు చేయకుండా వయలేట్ చేసామని స్పష్టంగా ఆర్థిక మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. ఎక్స్‌టెన్షన్ కాని రి ఎంప్లాయిమెంట్ కాని చేయడం వల్ల ఉన్న వారికి ప్రమోషన్లు లేకపోవడం, క్రొత్త వారికి ఉద్యోగాలు దొరక్కపోవడం జరుగుతుంది కనుక అది చేయకూడదనేది పాలసీ. లా సెక్రటరీ సాంకేతిక నిపుణుడు కాదు. డిప్యూటీ సెక్రటరీ, లా సంకేతిక నిపుణుడు కాదు. ఆయనకు ఒకసారి రి ఎంప్లాయిమెంట్ ఇచ్చారు, రెండవ సారి రి ఎంప్లాయిమెంటు ఇచ్చారు. వారు కాక ఎక్స్‌పర్ట్స్ లేరా ? ఇంతకంటె తెలిసినవారు లేరా ? ప్రతి ఒక్కరికి రిఎ ప్లాయిమెంటు ఇచ్చుకుంటూ పోతే, క్రైటీరియా అంటూ ఏమీ లేకుండా ఇచ్చుకుంటూ పోతే, ఎక్కడికు పోతున్నట్లు ? అందు వల్ల వెంటనే పదవీ విరమణ వయస్సు దాటిన వారిని ఇంటికి పంపుతారా లేదా ?

శ్రీ జి. రాజారాం:— గత ప్రభుత్వం నిర్ణయాలను ఈ ప్రభుత్వం అమలు చేయడం అనేది స్వాభావికం. నేను కాదనడం లేదు. We cannot violate unless we revoke them సాధ్యమైనంతవరకు పాటిస్తూనే ఉన్నాం. ఎక్కడ అవసరం అనుకుంటామో, వేరే మార్గం లేదనుకుంటామో, ఆరు నెలలో ఒక సంవత్సరమో రి ఎంప్లాయిమెంటో ఎక్స్‌టెన్షనో ఇవ్వవలసి వస్తుంది ఎవరికి ఫేవరిటిజం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. సాధ్యమైన తవరకు ఎవరికి ఇవ్వకూడదనేది ప్రభుత్వ పాలసీ.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఆర్థిక మంత్రిగారు చెబుతూ అప్పటి ప్రభుత్వం కూడా ఆర్డర్లు ఇచ్చినప్పటికి కొన్ని రిఎంప్లాయిమెంట్సు చేసినట్లు చెప్పిఉన్నారు. దానివి గౌరవ సభ్యులు గుర్తించాలని మనవి. ఉదాహరణకు భగవాన్ దాసు గారు ఛీఫ్ సెక్రటరీగా రిటైరైనా తరువాత వెనుకటి ప్రభుత్వం కాలంలోనే విజిలెన్స్ కమిషనరుగా నియమించారు, it is not violation. It is exception.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—వారి అడుగుజాడలలోనే పోతున్నారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—పోవడం లేదని బాధ పడుతున్నారు కనుక చెప్పాను.

శ్రీ బి. జ్ఞాన ప్రకాశం (దర్శి) :— 21 మందిని రిఎప్పాయింట్ చేస్తామని చెప్పారు. రియిన్‌స్టేటు చేసినట్లయితే సర్వీస్ బ్రేక్ లేకపోవడం, లీవ్ ఫెసిలిటీ మొదలైన బెనిఫిట్స్ వారికి ఉంటాయి. క్రొత్తగా రిఎప్పాయింట్ ఐనట్లయితే క్రొత్తగా తీసుకున్నట్లు అవుతుంది. గ్రాట్యుయిటీ బెనిఫిట్‌లో కూడా తేడా వస్తుంది. వీరి విషయంలో స్పెషల్ పద్ధతి ఏదైనా ఉందా?

శ్రీ జి. రాజారాం:— రీయిన్‌స్టేటుమెంటు కాదు. డిస్మిస్ చేస్తే రియిన్‌స్టేటుమెంటు వస్తుంది. ఇది రిటైరైన తరువాత రిఎంప్లాయిమెంటు, ఎక్స్‌టెన్షను విషయం. ఎక్స్‌టెన్షను ఇస్తే ఎక్కువ లాభాలుంటాయి. అవి లేకుండా రిఎంప్లాయిమెంటు చేస్తున్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— కంపల్సరీగా రిటైరైన వారిని రిఎంప్లాయిమెంటుకు అర్హులైనప్పటికి ఇంకా రిఎంప్లాయి చేయని కేసులున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ జి. రాజారాం :— కంపల్సరీ రిటైర్ చేసిన వారిని సాధ్యమైనంత వరకు అందరిని తీసుకున్నారు నా దృష్టికి రెండు కేసులు మాత్రం ఇంకా తీసుకోలేదని వచ్చాయి. ఆ సందర్భంలో కూడా ఎసోసియేషను వారితో మాట్లాడాను. వారిని కూడా రియిన్‌స్టేటు చేయడానికి ఒప్పుకున్నాం

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఒక హిందీ లెక్చరరును ఒక ఇంగ్లీషు రీడరును 1975 లో కంపల్సరీగా రిటైర్ చేసినారు. ఒకరికి కొద్దిగా కోపం ఎక్కువ అని మరొకరికి సామర్థ్యం తక్కువని చెప్పారు. ఇప్పటికి వారిని రియిన్‌స్టేట్ చేయలేదు. ప్రభుత్వం తన గుడ్ ఆఫీసులను ఉపయోగించి వారిని తిరిగి రియిన్‌స్టేట్ చేసేట్లు చూస్తారా ?

శ్రీ జి. రాజారాం :—ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆటోనమస్ బాడీ. మేము ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, సాధ్యమైనంతవరకు కంపల్సరీగా రిటైరైన వారిని తిరిగి తీసుకోవాలని తెలియచేసాము. Osmania University is an autonomous body and it takes its own decisions.

శ్రీ ఎం.వెంకయ్యనాయుడు :— వారు చదివిన లిస్టు బట్టి ఎటువంటి సామర్థ్యం ఉన్న వారికి ఈ అవకాశం ఇస్తున్నారో అర్థమైనది. ఇప్పటికైనా వెనుకచేసిన జి. వో. ఎ పెట్టులోనే ఉంది కనుక ఇకముందైనా పదవి విరమణ వయస్సు దాటిన వారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వకుండా హామీ ఇస్తారా ? ఎక్కడైనా ఎక్స్‌ట్రార్డినరీ కండిషన్సులో హామీ ఇవ్వలేకపోతే ఆ విధంగా తీసుకోడానికి ప్రమాణాలు ముందు నిర్దేశించే ఆలోచన ఉందా ?

శ్రీ జి. రాజారాం :—ఒక రూలు ప్రకారం అందరికి ఇవ్వాలని లేదు. ఓపెన్ మార్కెటులో దొరకనప్పుడు అవసరమైనప్పుడు చేయవలసివస్తుంది. ఒకల మందిలో 21 మందికే ఇవ్వడం జరిగింది. లా సెక్రటరీ విషయంలో ఇమీడియట్ సక్సీడింగ్ లా సెక్రటరీ లేనందున కొంతకాలం ఇవ్వాలి అనుకున్నాం. ఎవరికి ఫేవరిజం చేయాలని కాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఓపెన్ మార్కెటులో లేకపోతే ఇది బ్లాక్ మార్కెటు--

శ్రీ పి.సుబ్బయ్య :—బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఇటువంటి ప్రశ్న వచ్చింది. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఎవరైన ఒకరిద్దరు అవసరమైతే వారిని రిఎప్పాయింట్ చేయాలని తక్కిన మామూలు ఉద్యోగులను ఎవరికి రిఎప్పాయింట్ చేయడానికి వీలులేదని ఆలోచన వచ్చింది. దానిని ఉల్లంఘన చేస్తూ జి. ఓ. వచ్చింది అంటున్నారు. దానిని రద్దు చేసి అటువంటిది రిపీట్ కాకుండా ప్రభుత్వం పకడ్‌బందీగా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ జి.రాజారాం :—అవసరం అనుకున్నప్పుడు తప్ప ఎక్స్‌టెన్షన్ కాని రిఅపాయింట్‌మెంటు కాని ఉండదు,

## Suggestions made by the World Bank Team to Prevent Seepage under Left and Right Canals of Nagarjunasagar.

81—

* 4508 Q--Sri G. Mallikarjuna Rao (Gurajala) ;—Will the Chief Minister be pleased to state:

(a) whethter it is a fact that the World Bank team which toured the area to be irrigated under Nagarjunasagar Project had expressed the opinion that water would not flow beyond 100 miles through the right and left canals as there is 50% seepage;

(b) if so, the suggestions made by them to prevent the same;

(c) the estimated cost for the implementation of the said suggestions; and

(d) the time by which they wlll be implemented?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—

(ఎ) లేదండీ. డిపార్టుమెంటల్ సిబ్బంది ఎంపికచేసిన రీతులలో జరిపిన అధ్యయనంలో తేలిన దానిని బట్టి సీపేజ్‌వల్ల, డామ్ స్థలం, పంటపొలాల నడుమ సుమారు 50 శాతం నీరు దండుగ అవుతున్నట్లుగా ప్రపంచబ్యాంకు అధికారులు నిర్ణయించారు.

(బి) కెనాల్‌కు లైనింగు ఏ మేర చేయవలసి వుంటుందో స్పష్టమైన నిర్ణయం గైకొనేందుకు వీలుగా 1979 ఖరీఫ్ పంటకాలంలో ఇంక ఎక్కువ సమాచారాన్ని సేకరించవలసిందిగా, ప్రపంచ బ్యాంకు అధికారులు సూచించారు.

(సి), (డి) సవివరమైన తదుపరి అధ్యయనంపై ఆధారపడి వాటికి ఎంత ఖర్చు అయ్యేది, అవి ఎప్పుడు అమలు జరిగేది తెలియదు.

శ్రీ జి. మల్లిఖార్జున రావు :—నాగార్జునసాగరు రిజర్వాయరులో దాదాపు 20 లక్షల ఎకరాల సాగుకు సరిపోయే నీరు నిలువ ఉంది. ప్రస్తుతం 10 లక్షల ఎకరాలు మాత్రమే దానిక్రింద సాగవుతున్నది. దానికి నీరు మొత్తం వాడుకోవడం జరుగుతోంది. నాగార్జునసాగరు పూర్తి అయిన తరువాత 20 లక్షల ఎకరాలకు నీరు ఉండే పరిస్థితి లేదు, దీనిని దృష్టిలో పెట్టుకుని ఏ మార్గాలు అనుసరిస్తే మొత్తం భూమి సాగులోనికి తీసుకురావడానికి వీలుంటుంది అనేది చూడాలి. ఆ ఏరియాలో వాగులు కెనాల్సు ప్రవహించే ఫ్లడ్ వాగులుగా ప్రవహిస్తూంటాయి. 50 శాతం సీపేజి ఉండడం వల్ల ఈ విధంగా జరుగుతోంది. టేయిల్ ఎండ్ సమస్య కూడా ఉంది. అందువల్ల ఈ వాగులను డైవర్టు చేసి టెయిల్ ఎండ్ సమస్య లేకుండా చేయడానికి ఆలోచిస్తారా?

డా. యం. చెన్నారెడ్డి :—50 శాతము నీరు వృధా అవుతున్నదనేమాట విన్పించినది. పాత పద్ధతిన కట్టుకుందామని లెక్క పెట్టారు కాని నష్టము, నీటిని ఉపయోగించుకొనే దానిపైన శ్రద్ధ తీసుకొనడానికి చర్యలు తీసుకొనలేదు.
) a.m. ఇప్పుడు ప్రపంచ బ్యాంక్ వారి సహాయముతో స్కీములు ఏర్పాటుచేసి ఏవిధంగా నీటిని అదనముగా ఉపయోగించుకొనడమనే దానిని స్టడీ చేస్తున్నాము. ప్రత్యేకముగా సెక్రటరీని ఏర్పాటు చేసి వివరాలు పరిశీలన జరుగుతున్నది. 79 ఖరీఫ్ క్రాప్ వివరాలు అందిన తరువాత చేయడానికి వీలువుంటుంది. మెయిన్ కెనాల్, మిగతా బ్రాంచి కేనాల్స్‌లో కూడ వుంటుందా అని చూడవలసివుంది. వాటర్ వృధా కాకుండ కంట్రోల్ చేయడమే కాకుండ రొటేషన్‌గా చేస్తే దెబ్బ తగలదు అనేది కన్పిస్తున్నది. వరసగా నీరు యివ్వడం, ఎక్కువ యివ్వడం అలవాటుగా వుంది. దానిని తగ్గించడానికి పరిశీలన జరుగుతున్నది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—వరల్డ్ బ్యాంక్ యిచ్చిన ఎప్రైజల్ రిపోర్టు టేబుల్ పైన పెడతారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : —ఫైనల్ రిపోర్టు రాలేదు. ఖరీప్ క్రాప్ స్టడీస్ అయిన తరువాత రిపోర్టు వస్తే, సాధ్యమైతే అపుడు టేబిల్ మీద పెడతాము.

శ్రీ కె. గోవిందరావు :—అప్రైజల్ రిపోర్టు వచ్చింది.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—ప్రిలిమినరీ రిపోర్టు వచ్చింది. ఆడిషనల్ డేటా తీసుకుని స్టడీ చేయాలనేది వుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ) :—డిఫెక్ట్సు ఐడెంటిఫై చేశారు. రెక్టిఫై చేయడానికి అనేక సూచనలు చేశారు. మెయిన్ కెనాల్ 72 వ మైలు వరకు ఒరిజినల్‌గా లైనింగ్ డిజైన్ చేయబడింది. లైనింగ్ చేయలేదు. 72వ మైలు వరకు లైనింగ్‌కి అలాట్‌మెంట్ కావలసిన ఏర్పాటు చేయాలి. బ్రాంచి కెనాల్స్ లైనింగ్ చేయాలనే మాట చెప్పారు మల్లికార్జునరావుగారు చెప్పినట్లు వాగులలో వృధాగా నీరు పోవడానికి కారణము సీపేజి వాటరు. ఈ ఇస్యూని ఇంజనీరింగ్ డిపార్టుమెంటు టేక్ అప్ చేసి సప్లిమెంటేషన్ స్కీములు 72 సర్వే చేశారు. వాగులలో పోయే నీరు బ్రాంచి కెనాల్సులోకి డైవర్ట్ చేసి పొలాలకు నీరు అందించే ఏర్పాటుచేస్తే బాగుంటుందని సర్వే చేశారు. దానికి చీఫ్ ఇంజనీరు నుంచి ప్రపోజల్స్ వచ్చాయి. గవర్నమెంటు ఫైనల్ శాంక్షన్ యివ్వలేదు. పని నిలబడివుంది. ఎక్కువ ఖర్చు చేసి లైనింగ్ చేసే బదులు సప్లిమెంటేషన్ స్కీములు టేకప్ చేసి టెయిల్ లాండ్స్ 40 వేల ఎకరాలకు నీరు అందడానికి ఫైనాన్షియల్ శాంక్షన్ యిచ్చి పని ప్రారంభిస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—గౌరవ సభ్యులు చాల వివరాలతో సమాచారం సభకు అందచేశారు. జరుగుతున్న మాట నిజమే. ఏ విధంగా కంట్రోల్ చెయడమనే దానికి స్కీములు వేశారు. ఫైనల్ స్వరూపం రాలేదు. వీటికి కూడ కొంత డబ్బు యిచ్చాం. అదనముగా స్కీములు వున్నాయి.

బడ్జెట్‌లో వున్న లిమిటేషన్స్‌వల్ల ఫైనాన్స్ చేయదలచుకొనలేదు. ఖరీఫ్ క్రాప్ రిపోర్టు వచ్చిన తరువాత పెద్ద ఎత్తున తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ ఎ. వాసుదేవరావు:— సప్లిమెంటేషన్ స్కీములు సర్వే చేసి ప్రాపోజల్స్ పంపించారు. కోటి రూపాయలు వుంటే సరిపోతుంది అన్నారు. దానిని శాంక్షన్ చేస్తే 40 వేల ఎకరాల టెయిలెండ్ భూముల సమస్య పరిష్కరింపబడుతుంది. వెంటనే శాంక్షన్ చేస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—ఒక హద్దు వరకు డబ్బు యిచ్చాము. కొన్ని రీజన్స్‌లో కొన్ని స్కీములు ఉపయోగకరంగా జరుగుతున్నవనే ప్రభుత్వం కన్విన్స్ అయింది. దానిలో బేధాభిప్రాయం లేదు. కోటి రూపాయలు చాలవు. ఎక్కువ కావాలి. ఖరీఫ్ క్రాప్ తరవాత సమగ్రముగా తీసుకొనే దానిమీద ఒక నిర్ణయం తీసుకొనడానికి ఆలోచిస్తాము.

శ్రీ బి. జ్ఞానప్రకాశం:— నాగార్జునసాగర్ ఎడమ కాలువలో దాదాపు 50 శాతము నీరు సీపేజి వల్ల నీరు వృధా అవుతున్నదన్నారు. ప్రాజెక్టు కట్టేటపుడు సిడబ్ల్యు సిపి అడ్వైజరీ కమిటీలో సీపేజీ అవుతుందా లేదా అనేది చూసి శాంక్షన్ యిస్తారు. అది సిడబ్ల్యుపిసి వారిది తప్పా లేక మన ఇంజనీర్స్ కన్‌స్ట్రక్షన్‌లో వచ్చిన దానివల్ల సీపేజి వస్తున్నదా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి: — ఎవరి తప్పు అనేది కాదు. ఆనాడున్న పరిస్థితులలో పూర్తి వివరాలు లేకపోవడంవల్ల జరిగివుంటుంది. కావాలని ఎవరూ చేయలేదు. సి.డబ్లు.పి.సి. ఎండార్స్ చేసిన తరువాతనే ఈ స్కీము చేశారు.

శ్రీ కె. వి. కృష్ణారెడ్డి (నర్సారావుపేట):- మల్లికార్జునరావుగారు చెప్పినట్లు ఇంతకుముందు వున్న ప్రభుత్వాలు అక్కడున్న రైతులకు యిచ్చిన రాయితీల వల్ల చాల భాగము పెట్ చేసుకొనడం జరిగింది. లిఫ్టు యిర్రిగేషన్ మీద బ్యాన్ వుంది. 10 లక్షల ఎకరాలకు నీరు వస్తున్నప్పటికి అనేక యిబ్బందులున్నాయి. టెయిల్ ఎండ్ సమస్యవుంది. దగ్గరలో వున్నవారికి నీరు లేదు. దూరంగా వున్నవారికి నీరు వస్తుంది. అందువల్ల రీలోకలైజేషన్ కమిటీని వేసేది ఏమైనా పరిశీలనలో వుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— కమిటీని వేయడం టూ ఎర్లీ అవుతుంది. పూర్తి పిక్చర్ వచ్చిన తరువాత ఏ విధంగా రీ ఎలకేట్ చేయడానికి సాధ్యమవుతుందో ఆలోచిస్తాం.

## Construction of Polavaram Project

82—

*4537 Q-Sri B- Rama Subba Reddy (Kanigiri) —Will the Chief Minister be pleased to state;

(a) whether it is a fact that the State Government have addressed the Central Government not to permit the neighbouring States to have irrigation projects on Godavari River until permission is given for construction of Polavaram Project; and

(b) if so, the reply received from the Government of India?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

Adoption of A village in each Assembly Constituency by Khadi and Village Industries

83—

*4427 Q—Sri K.B. Siddaiah (Puttur) Will the Minister for Election and Taxtiles be pleased to state:

(a) whether it is a fact that the Khadi and Village Industries Board adopted a village in each Assembly Constituency;

(b) if so the number of villages so adopted with consent of the Legislators ; and

(c) the activities and help rendered in those adopted villages?

గ్రామాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పరకాల శేషావతారం):—

(ఎ) అవునండి.

(బి) 300 ఊళ్ళు.

(సి) బోర్డు పరిధిలో ఉన్న గ్రామ పరిశ్రమలను అభివృద్ధి పరచటానికి గ్రామీణ చేతి పనివారల ఆర్థిక స్థితులను మెరుగుపరచటానికి ఈ కార్యక్రమాలు ఉద్దేశించబడ్డాయి.

Introduction of Jeep-Hauled Mini Fire-Fighting Units in Rural Areas

84—

*3517Q-Sri Nallapareddi Srinivasul Reddi:—Will the Minister for Home be pleased to state :

(a) whether the State Government have decided to introduce jeep-hauled mini fire fighting units in rural areas;

(b) whether old fire service vehicles are being replaced by new diesel vehicles as part of modernisation of Fire Services?

(c) whether the State Government have decided to construct residential quarters to Fireman;

(d) whether 'Complete Fire Service Complex' will be established in important towns of Andhra Pradesh?

Minister for Home (Sri M.M. Hashim) :—(a) Not so far, Sir.

(b) Old Fire Service Vehicles are replaced by diesel as well as petrol vehicles.

(c) No Sir.

(d) There is no such proposal, Sir.

(L.A.Qs Postponed from 19-3-1979)

Payment of Transport Subsidy to the Ryots by Amadalavalasa Co-operative Sugar Factory.

320—

*2560—Sri Pydi Sreerama Murthy :—Will the Minister for Mines and Sugar Industries be pleased to state:

(a) whether it is a fact that the Cooperative Sugar Factory, Amadavalasa has not paid Rs. 120 per tonne of sugarcane and Rs. 10 per tonne towads transport subsidy supplied to the factory in pursuance of the statement by the Hon'ble Minister on the Floor of the Assembly on 31-3-1978;

(b) whether it is also a fact the Amadalavalasa Cooperative Sugar factory owe an amount of Rs. 50 lakhs at the rate of Rs. 10 per tonne of cane supplied (balance due) and Rs. 10 towards transport subsidy to the ryots; and

(c) if so, the action taken by the Government to pay the amounts to the grower members?

చక్కెర శాఖమంత్రి (శ్రీ నిజాంవలి) :- (ఎ) ఆముదాలవలస సహకార చక్కెర ఫ్యాక్టరీ మండలంలో చెరకు అధికోత్పత్తి జరిగి, నిల్వలు బాగా పేరుకొని పోయినాయి. కాబట్టి చెరకు పండించిన రైతులు తమ నిల్వలను అమ్ముకోవడంలో వారికి తోడ్పడం కోసం ఆ ఫ్యాక్టరీని తన అవసరాల కంటె ఎక్కువ చెరుకు కొనుగోలు చేయవలసిందని. తన గానుగాడే కాలాన్ని పొడగించవలసిందిని కూడా కోరడం జరిగింది. ఆ ఫ్యాక్టరీ టన్నుకు రూ. 110 లు చొప్పున చెల్లించింది. సహకార సంఘం ఎట్టి రవాణా సబ్సిడీని చెల్లించలేదు.

(బి) ఆ సంఘం టన్నుకు రూ, 110ల చొప్పునకాక, రూ. 120ల చొప్పున చెల్లించవలసినచో, ఆ తేడా బాపతు రూ. 22.63 లక్షలు ఇంకా చెల్లించవలసి ఉంటుంది ఆ సంఘం విషయంలో చెక్కెర శాఖ డైరక్టరు ఏ విధమైన రవాణా చార్జీలను నిర్ణయించలేదు.

(సి) చెరుకు పెంపకందార్లకు బాకీవున్న మొత్తాన్ని చెల్లించి వేయవలసిందిగా ప్రభుత్వం సహకార చక్కెర ఫ్యాక్టరీని కోరింది.

9 40 a.m. శ్రీ పి. శ్రీరామమూర్తి:— 31-3-78లో ఇదే హౌస్‌లో అప్పుడున్న మంత్రిగారు ట్రాన్స్‌పోర్టు సబ్సిడి రేటు 120 రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు అందచేస్తామని చెప్పారు. అది ఇస్తే 22 లక్షలు ఇవ్వవలసివస్తుంది కనుక, యింకా నష్టం వస్తుంది కనుక ఇవ్వటానికి వీలులేదని ఇప్పుడు అంటున్నారు. ఇదివరకు షుగర్ ఫ్యాక్టరీకి లాభాలు వచ్చినా డివిడెండ్ ఇవ్వలేదు కాబట్టి లాభ నష్టములతో సంబంధం లేకుండా ట్రాన్స్‌పోర్టు సబ్సిడి ఇవ్వాలి. భీమ్‌సింగ్ ఫ్యాక్టరీ క్రింద వున్న గ్రోయర్స్‌కు ఇస్తారా?

శ్రీ నిజాంవలి:— ట్రాన్సుపోర్టు సబ్సిడి గురించి డైరెక్టర్ ఆఫ్ షుగర్ నుండి ప్రపోజల్ రాలేదు. ప్రపోజల్స్ రాగానే తప్పనిసరిగా చెల్లించటానికి ఆలోచిస్తాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:— 31-3-78న హామీ ఇస్తే ఇప్పటివరకు అమలు చేయకపోతే ఎలా? ఎంతకాలంలో చెల్లిస్తారో చెప్పండి.

శ్రీ పి. శ్రీరామమూర్తి:— మిగిలిన ఫ్యాక్టరీలకు ఇచ్చారు. ఈ ఒక్క ఫ్యాక్టరీకే ఇవ్వలేదు.

శ్రీ నిజాం వలి:— చెల్లించమని ఫ్యాక్టరీకి ప్రభుత్వం తెలిపింది. కాని ఆ ఫ్యాక్టరీ క్రైసిస్‌లో వుంది. ఎక్కువ వత్తిడి తెస్తే ప్రభుత్వాన్నే ఆ డబ్బు ఇవ్వమని కోరింది. ప్రభుత్వం ఇచ్చే స్థితిలో లేదు. త్వరగా డబ్బు చెల్లించమని మరొకసారి కోరతాము. త్వరలో దీనిని పరిష్కరిస్తాము.

## Shortage of Sugarcane in Hindpur Sugar Factory

321—

*3862 Q.— Sarvasri A. Laxminarayana, M. Omkar, K. Satyanarayana and Smt. M, Swarajam:— Will the Minister for Small Industreis be pleased to state:

(a) whether it is a fact that the ryots in the vicinity of Hindpur Sugar factory in Anantapuram Dist. are switching over to Mulberry cultivation by giving up sugarcane growing as it is not fetching remunarative price;

(b) whether it is also a fact that the Hindupur Sugar Factory constructed by the state owned Nizam Sugar Factory with cost of Rs, 7 crores will face acute shortage of sugarcane; and

(c) if so, the steps taken in this regard?

లఘు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ నిజాంవలి):—(ఎ) హిందూపురం చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతంలో మల్బరీ సాగు 1000 ఎకరాలు పెరిగింది. అయితే

చెరకు పెంపకం మాత్రం సుమారు 6,000 ఎకరాలు తగ్గిపోయింది. అనావృష్టి పరిస్థితుల మూలంగా ఆ ప్రాంతంలో చెరకు పంట తగ్గిపోయింది.

(బి) లేదండీ.

(సి) నిజాం చక్కెర ఫ్యాక్టరీ, ఆ మండలంలో చెరకు పెంపకాన్ని సేకరించి, పెంపొందింప చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నది.

శ్రీ ఎం ఓంకార్ :—చెఱకు ఉత్పత్తిదారులకు సరైన ధర గిట్టడంలేదు. మల్బరీ సాగే మంచిగా వుంటున్నదని అనుకొంటున్నారు. అంతేకాని అనావృష్టి కారణంకాదు. మూల విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసికొంటారా?

శ్రీ నిజాం వలి: —ఆ షుగర్ ఫ్యాక్టరీ నడపటానికి 10 వేలు మాత్రమే అవసరం. 10 వేల ఎకరాలలో చెఱకు పంట వచ్చింది, ఇప్పుడు ప్రమాదస్థితి లేదని మనవి చేస్తున్నాను. అటువంటి ప్రమాదపరిస్థితి వస్తే దానిని నివారించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS
### LATHI CHARGE IN VENKATAGIRI ON 4 6-1979.

84—A

SNQ.-No. 4871-(W)—Sarvasri Nallapareddi Srinivasul Reddi, P. Janardhan Reddy and Ch. Kasaiah .-Will the hon. Chief Minister be pleased to state .

(a) whether it is a fact that dacoits and thieves have entered into Venkatagiri Town in Nellore District with deadly weapons, soda bottles etc., on 3-6-1979 and 4-6-1979 and tried to kill the people ,

(b) if so, the action taken by the Police,

(c) whether the police have lathi-charged the people of Venkatagiri town on 4-6-1979;

(d) whether it is a fact that Sri Ramakrishnaiah, Village Munsiff, Venkatagiri and Sri Mohandas, Enadu Correspondent were beaten by the Police and taken into police custody,

(e) whether Sri Mohandas, Enadu Correspondent and fourteen others were severely beaten in police custody on 4th night, and

(f) whether the District Collector Nellore has ordered for a Magisterial enquiry by the Joint Collector, Nellore on the representation of Mr N. Srinivasul Reddy M. L. A ?

ముఖ్యమంత్రి (డాక్టర్ ఎం. చెన్నారెడ్డి) :—(ఎ) (బి) లేదండి.

(సి) లేదండి.

(డి) లేదండి.

(ఇ) పోలీసు స్టేషనుపై జరిగిన దాడిలో నేరస్థుడైన శ్రీ లింపల్లి మోహనదాసును 4-6-79 రాత్రి అరెస్టు చేశారు. ఆయన ఎదురు తిరిగినందువల్ల కనీస బలప్రయోగం ఉపయోగించారు.

(ఎఫ్) నెల్లూరులో 9వ తేదీన రాష్ట్రపతి వెంట వెళ్లినప్పుడు జర్నలిస్ట్స్ ఎసోసియేషన్ వారిచ్చిన మెమొరాండంపై మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ చేయవలసిందిగా నేను కలెక్టరుకు ఆదేశం ఇచ్చాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మూడవ తేది సోడాబుడ్లతో కొడుతూ వీరవిహారం చేశారు, కప్పరాళ్లతిప్ప నుండి వెంకటగిరిలో సెటిల్ అయిన దొంగలు. ముఖ్యమంత్రిగారు లేదని అంటున్నారు. మూడవతేది పోలీసులు కస్టడిలోకి తీసుకున్నారు. రాత్రి దొంగలతో లాలూచి పడి వదిలేశారు. 4 వ తేదీ ఉదయం సోడాబుడ్లతో, మారణాయుధాలతో టౌన్‌పై దాడిచేసి బహిరంగంగా ప్రదర్శన జరిపారు. పోలీసు వారు లాఠిచార్జిచేసి 'ఈనాడు' కరేస్పాన్డెంటు అనపల్లి మోహనుదాసును కొట్టి లోపల వేశారు. లోపల వేసి లోపల వున్న పిచ్చివాడి చేత కూడా కొట్టించారు. పది పదిహేను మంది పోలీసులు తీవ్రంగా కొట్టారు. హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేశారు. మునసబు రామకృష్ణయ్యను కూడా కొట్టి లోపల వేశారు. అక్కడి ఎస్.ఐ. కొట్టి లోపలకు తీసుకువెడుతూవుంటే అక్కడే వున్న డి.ఎస్.పి.ఆయనను కొట్టలేదు. అయన గ్రామాధికారి, తరువాత ఇబ్బంది వస్తుంది అని చెప్పాడు. రామకృష్ణయ్యగారి ఎదురుగానే అనపల్లి మోహనదాసును కొట్టటం జరిగింది. అనవసరంగా వారి మీద ఎటెమ్ట్ ఆఫ్ మర్డరు క్రింద 307 సెక్షన్ క్రింద కేసు పెట్టడం, దొంగలమీద 151 వ సెక్షను క్రింద కేసు పెట్టటం. బెయిల్ మీద విడుదల చేయడం జరిగింది. అన్యాయంగా ప్రవర్తించిన పోలీసుల మీద చర్య తీసుకోలేదు, ట్రాన్స్‌ఫర్ చేయలేదు. పోలీసు ఉద్యోగులు అక్కడే వుంటే, మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరి అంటే ఎంతవరకూ న్యాయం జరుగుతుంది ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—నేను లేదండీ అని చెప్పటానికి ప్రశ్నలో 3-8-79 న. 4-6-79 తేదీలలో బందిపోట్లు, దొంగలు మారణాయుధాలు, సోడాసీసాలు మున్నగు వాటితో ప్రవేశించి ప్రజలను చంపటానికి ప్రయత్నించిన మాట నిజమేనా అని అడిగితే లేదని సమాధానం చెప్పాను. బయట నుండి బందిపోట్లు రాలేదు. గాంధినగర్ నుండి నలుగురు సెట్లర్సు ఒక రిక్షాపుల్లర్‌ను తమను కూర్చొపెట్టుకోవలసిందని బలవంతం చేశారు. రిక్షాపుల్లర్ తీసుకుపోవడానికి నిరాకరించాడు. దానిమీద తగాదా పడ్డారు. కొట్టుకున్నారు. ప్రజలు కలగచేసుకొని సోడాబుడ్లతో కొట్టుకోవడం జరిగింది. ఇది రియల్ బ్యాక్ గ్రౌండు, పోలీసులు కలుగచేసుకొన్నారు. టూ ట్రైబ్స్ ఫర్ అండర్ కస్టడి, అదర్ టు ఎబ్‌స్కాండెడ్. ఆనాడు చర్య తీసుకోబడింది. ఏమీ తీసుకోలేదనడం నిజం కాదు. వారిపై వెంటనే కేసు పెట్టారు.

Under section 151, Criminal Procedure Code they were sent to judicial custody also. So, these actions were taken. Sri Burra Rama natham, follower of naxalite N.V. Krishnaiah, Sri Anapalli Mohandass Correspondent, Eenadu and some others exhorted one Sri Pattam Shariff, Announcer of local cinema advertisement, to announce through loud-speaker that Gandhinagaram Tribals were coming to attack Venkatagiri and as such the residents of Venkatagiri should go and attack the tribals..... ..

ఈవిధంగా చెప్పడం వల్ల 2 వేల మంది తయారయి అక్కడకు వెళ్లారు. రాత్రి అరెస్టు అయిన వారిద్దరిని బయటకు పంపాలని క్రౌడ్ ఎస్. పి. ని రిసిస్టు చేయడంవల్ల ఎస్.ఐ.చేసింది మంచిదనే ప్రభుత్వం భావిస్తున్నది. దానిమీద 12మందిని including Ramanadhan and Mohandass were taken under Crime No. 53/79, under section 147, 148, 323 and 324 and were registered to the tribals on their way to Police Station assalut. యీ తహసిల్దారు వచ్చి ప్రమల్గేట్ చేశాడు. సబిన్స్పెక్టరు ఆఫ్ పోలీసు ఎడిషనల్ గా కావాలని రేడియో మెసేజ్ యిస్తే, Deputy Superintendent of Police, Circle Inspector of Police with two platoons of Armed Services proceeded to Venkatagiri and took charge of the situation. దాని తరువాత రాజా ఆఫ్ వెంకటగిరి గారి ఆధ్వర్యంలో ఒక అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసుకొని నిరసన తెలుపుకున్నారు. కాని యీలోగా 9వ తేదీనాడు రాష్ట్రపతిగారితో నేను వెళ్ళినపుడు జర్నలిస్టుల ఎసోసియేషనువారు వచ్చి మాట్లాడి నాతో చెప్పారు. నేను వారి ముందే వెంటనే మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేయమని కలక్టరు గారిని ఆదేశించాను. నేను ఇచ్చిన ఆదేశాన్ని బట్టి జర్నలిస్టులు తృప్తిని వెలిబుచ్చారు విచారణ అయి వచ్చిన రిపోర్టునుబట్టి తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, మూడవ తేదీనాడు ఆ 9 50 p.m. దొంగలను అరెస్టు చేశారు. వారు తప్పించుకొని పోయినారని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. తప్పించుకొని ఎక్కడపోతారు? పోలీసులు దొంగలతో కొల్లయిడ్ అయ్యారు. వారికి భాగాలు వున్నవి-వారుదొంగిలించి తెస్తూ వుంటే. వారిది అదే వృత్తి.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—నేను అన్నది వారు తప్పించుకున్నారని కాదు. నలుగురిలో యిద్దరు దొరికారు. వారిని అరెస్టు చేశారు, యింకో యిద్దరు అరెస్టు కాకముందే తప్పించుకొని పోయినారు, జైలునుండి పోవడం కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—వీరి యిద్దరిని కూడ పోలీసు 3వ తేదీ రాత్రి వదిలివేసింది. 4వ తేదీ ఉదయం మళ్లీ మారణాయుధాలతో ఠాను మీదకు వచ్చి దాడి చేసింది యధార్థము. ఠానువారు సోడా బుడ్లు విసిరారు అనేది సత్యదూరమైనటువంటి విషయం. వారు మారణాయుధాలతో సోడా బుడ్లతో వస్తే ఠాను మీద దాడి చేస్తే వారి మీద 151 సెక్షను పెట్టి ఠానువారి మీద 307 సెక్షను పెట్టి పాతకక్షలతో పోలీసువారు అక్కడ వున్నటువంటి రామ కృష్ణయ్య అనే విలేజ్ మున్సిఫ్‌ను, ఈనాడు కరస్పాండెంటును అనవసరంగా యిరికించి గందరగోళం చేసి చావబాదినా కూడ యింత అన్యాయం చేసిన తరువాత కూడ ఆ పోలీసు వుద్యోగులను అక్కడే పెట్టి మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరిపితే ఎంతవరకు న్యాయంగా వుంటుంది? దాని మీద ఏమి చర్యతీసుకుంటారో చెప్పాలి.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—మళ్ళీ మనవి చేస్తాను. ఆ సందడిలో యిద్దరు పారిపోయారు. పారిపోయి పగ, సాధించుకోడానికి మరునాడు వారు

రావచ్చు, ప్రజలతో తగాదా జరగవచ్చు. ఏమైనా మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీకి ఆర్డరు వేశాము. నాకు తెలిసినంతవరకు జర్నలిస్టులు సంతృప్తిని ప్రకటించారు. మెజిస్ట్రీరియల్ రిపోర్టు వచ్చిన తరువాత ఏమి చర్య తీసుకోవాలో ప్రభుత్వము ఆలోచన చేస్తుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—ట్రైబల్స్ అనేవారు ఊను మీద పడినారు, మారణాయుధాలతో వచ్చారు, ఢిఫెన్సు కొరకు వీరు ఏదైనా చేయవచ్చు. 307 ఊనువారి మీద పెట్టడం, 151 వారి మీద పెట్టడం మీకు సమంజసంగా వుందంటే మాకు అభ్యంతరం లేదు. ఊనులో పీస్‌ఫుల్‌గా వుండే జనం మీద 307, దొంగల మీద 151 పెట్టడం మీకు పక్షపాతంగా వుందని తోస్తుందా లేదా, మీరే విచారణ చేసుకోండి. మేము చెప్పేది ఏమీలేదు.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—గౌరవనీయ జనార్ధనరెడ్డి గారు చాలా సౌమ్యంగా సౌజన్యంగా మమ్ములనే విచారించుకోమని సలహా ఇచ్చారు. కాని ఒక విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ హౌస్‌లో కూర్చుని సెక్షను నిర్ణయం చేయడం కష్టం. నేనుకూడ కాంపిటెంటు అనుకోను. అయితే ఆనాడు మొదటి రోజు రాత్రి ఆ నలుగురు రిక్షా అతనిని బాధపెట్టారు. దానిమీద అల్లరి చేశారని చెప్పి 151 పెట్టినారని అనిపిస్తున్నది. మరునాడు వీరు రెండువేల మంది పోవడం వారు రావడం అప్పుడు ఎటాక్ చేసుకొని to all possible extent and limits, వల్ల ప్రమాదం జరుగుతుందనే భయముతో ఆ ప్రమాదాన్ని తప్పించడానికి పోలీసులు అరెస్టు చేయడం, కేసు పెట్టడం జరిగింది. ఆ సెక్షన్సు సరైనవా కావా అని నేను అథారిటేటివ్‌గా చెప్పదలచుకోలేదు. అది తప్పు అయితే కోర్టులో పోతుంది. లేకపోతే మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ అయిన తరువాత రిపోర్టు వస్తుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీలో యీ సెక్షన్సు కరక్టా కాదా అనేది నిర్ణయం చేయలేరు.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—కోర్టు తేలుస్తుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అనవసరమైన వారిని తీసుకువచ్చి కోర్టుకు ఎక్కించి కోర్టు ద్వారా ఫైట్ చేసుకొని తరువాత బయటకు రమ్మనడం న్యాయంకాదు. నేను ముఖ్యమంత్రి గారికి మనవిచేసేది, వచ్చినవారు రిక్షా వాడితో తగవు పెట్టుకోవడం తన్నడం తరువాత జనం రావడం తన్నడానికి ప్రయత్నం చేయడం వాస్తవం, ఎవరు కాదనలేరు. కాని ఊను వారందరు సోడా బాటిల్స్‌తో వారిని ఎటాక్ చేశారు, 307 కేసుపెట్టే విధంగా ప్రవర్తించారనే మాట వాస్తవం కాదు. ఒక పక్షంకాదు, అన్ని రాజకీయ పక్షాలవారు వారు చాలా హేస్టీగా ప్రవర్తించారనే విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చారు. ఈ సెటిలర్స్‌కు పోలీసులు సహాయం చేస్తున్నారనే అనుమానం ఊనులో విపరీతంగా ప్రబలిపోయింది. ఈ ప్రమాదం యింతటితో సమసిపోయింది, కేసులు పెట్టాము అనుకుంటే పొరపాటు. వారు ప్రక్కప్రక్కనే వుంటున్నారు. గాంధీనగరు—సెటిలర్స్ కాలనీ, వూరు

ప్రక్క ప్రక్కనే వున్నవి. ఈ సెటిలర్స్ చాల తక్కువ సంఖ్యలో వున్నారు. ఉత్తరోత్తర ప్రమాదం జరిగే వీలుంది. వారి ప్రాణానికి గాని వీరి ప్రాణానికి గాని హాని జరిగే ప్రమాదం వుంది. ట్రైబల్స్‌ను కించపరచడం కాదు. They are all professional thieves. స్టూవర్టుపురములో వారు ఏ విధంగా అయితే గందరగోళపరిస్థితి కల్పిస్తున్నారో అదే విధంగా చుట్టుప్రక్కల పూర్లకు వారి వునికి ప్రమాదాన్ని కల్పిస్తున్నది. ఇది ముఖ్యమంత్రి గారు పరిశీలించాలి. రెండవది, తాడూరులోలాగా వెంకటగిరిలో కూడ ఊరేగింపు వెడుతూ ఉంటే ఆన్ ది స్పాట్ వుండి నోట్ చేసుకోడానికి పోతే కరస్పాండెంటు మీద కేసు పెట్టడం జరిగింది. వార్తలు స్పష్టంగా బయటకు రానివ్వం, జర్నలిజం న్యాయంగా కొనసాగించడానికి లేకుండా చేస్తున్నారనే భయం కలుగుతున్నది. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీలో వారు కొట్టారా వీరు కొట్టారా అనేది తరువాత నిర్ణయం అవుతుంది. కాని కేసుల విషయం వరకు ఒక సీనియర్ పోలీసు అధికారిని పంపించండి. ఈ కేసుల ఫైలు విషయములో లోకల్ పోలీసు ప్రిజ్యుడీస్ అయి చేశారని తెలుస్తున్నది. నేను ఎస్.పి తో మాట్లాడాను, డిటేల్సు కనుగొన్నాను. ఇందులో పార్టీ యింటరెస్టు లేదు. కేసుల వరకు ఒక సీనియరు పోలీసు అధికారిని పంపించి పునఃపరిశీలన చేసేదానికి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తారా?

డాక్టరు యం. చెన్నారెడ్డి:—క్రిమినల్స్ నిజమే, ట్రైబల్స్‌ను రిఫార్మ్ చేసే ప్రయత్నం జరుగుతోంది. ఆనాడు నలుగురు వచ్చి రిజావాడి మీద దౌర్జన్యం చేయడం మంచిదని నేను చెప్పడం లేదు. స్థానిక పోలీసులు మంచిదనడం లేదు. వారిని అరెస్టు చేయడానికి ఆనాడు పోలీసు ముందుకు పోయింది. మరునాడు లౌడుస్పీకరులో ఎనౌన్సు చేయించి అందరిని ప్రోగుచేసే దానిలో మోహన్ దాస్ వున్నాడు అని చెప్పే మాట వారు అన్నారు. నిజం కాకపోతే కాకపోవచ్చు. ఆయన వున్నాడు. Whether he is a correspondent or otherwise కరస్పాండెంటు గాబట్టి పెట్టారనేది కాదు. ఆ రెండు వేల క్రౌడ్ పోలీసు స్టేషనుకు పోయినదానిలో ఆయన వున్నాడని చేశారు గాని కరస్పాండెంటు అని చేశారని అనుకోడానికి ఆస్కారం లేదు. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ అయిన తరువాత దాని పైన చర్య తీసుకుంటాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఒక విషయం స్పష్టంగా కనబడుతున్నది. సీన్ ఆఫ్ అఫెన్సు వెంకటగిరి టౌను. గాంధీనగరం కాలనీ కాదు. వెంకటగిరికి గాంధీనగరానికి మైలు దూరం ఉంది. మూడవ తేదీ సాయంత్రం వెంకటగిరి టౌను మీద దాడి చేశారు. ఆరోజు రాత్రి కస్టడిలోకి తీసుకొని వదిలి పెట్టారు. నాలుగవ తేదీ ఉదయం మళ్ళీ గాంధీనగరం కాలనీ నుండి ఆ దొంగలు వెంకటగిరి టౌను మీద దాడి చేశారు. సీన్ ఆఫ్ అఫెన్సు వెంకటగిరి టౌను అనేది స్పష్టంగా కనబడుతున్నది. వెంకటగిరి టౌను పీపుల్ మీద ఈనాడు కరస్పాండెంటు వగైరాల మీద 307 ఎటెంప్టు టు మర్డరు అని పెట్టడం, దొంగల మీద 157 పెట్టి వదిలి వేశారు. ముఖ్యమైన విషయం చెబుతున్నాను. ఈనాడు కరస్పాండెంటు వగైరాలను లాకప్‌లో పెట్టి కొడుతూ, దొంగలను ఆరుబయట పెట్టి కానిస్టేబుల్సు డబ్బు తీసుకొని లిక్కర్ సర్వ్ చేశారు. అది ప్రత్యక్షంగా వీరు చూశారు. వారితో లాలూచీ పడ్డారు. బయట ఆర్మ్‌డ్ పోలీసును పెట్టారు.

సీన్ ఆఫ్ అఫెన్సు వెంకటగిరి అని స్పష్టంగా అర్థం అవుతూ వుంటే యింత నిర్లక్ష భావంతో వారిని వదిలివేసి కక్షసాధింపు చర్యగా వీరి మీద చర్య తీసుకున్నందుకు ఏమి యాక్షను తీసుకుంటారు?

డాక్టరు యం. చెన్నారెడ్డి:— ఔను వెలుపల ఏమి అయింది వివరాలు చెప్పడం లేదు. వీరు చెప్పింది అంతా కూడ కరక్టు అని నేను కూడ సిద్ధంగా లేను. మెజిస్ట్రీయల్ ఎంక్వయిరి రిపోర్టు గురించి నిరీక్షిస్తున్నాను. అనాడు రాత్రి యిద్దరు పారిపోయారు, యిద్దరు అరెస్టు అయినారు. ఆ సందర్భంలో వస్తే రావచ్చు. కాని రెండు వేల మందిని లౌడుస్పీకరు ద్వారా ఏదైతే యిన్‌సైట్ చేశారో, అది నిజం అయితే—అది కూడ నిజం అని నేను అనడం లేదు—ఈ విధంగా చేయడం వల్ల కూడ ప్రమాదం వుంటుందని వూహించి చేసిందని, నావద్ద వుండే సమాచారమును బట్టి, నేను భావిస్తున్నాను. unless it is proved. otherwise, శాంతిభద్రతలకు లోపం రాకూడదని చేశారు, పోలీసు వారికి కక్షపెట్టుకొని ట్రైబల్స్‌ను వెనుకాల వేసుకొని మిగతావారిని కించపరచవలసిన వుద్దేశం వుండవలసిన అవసరం లేదు. రిపోర్టు రానివ్వండి, చూద్దాం.

## Strike By Beedi Factory Workers in Nizamabad

84—B

S.N.Q.No.4872— Q.— Smt. G.Dhana Suryavathi, Sarvasri Yerraiah Reddy and M. Omkar : —Will the Minister for Labour and Employment be placed to state :

(a) Whether it is a fact that more than 3000 workers in the Beedy factories in Nizamabad District including Dichipalli and Arumur Centres and in the factory of Sha Almatlal, Manilal are on strike from 28-5-1979 for realisation of their demands! and

(b) if so, the action taken thereon?

కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి):—

(ఎ) అవునండి.

(బి) బీడి పరిశ్రమలోని కనీస వేతన రేట్లను ప్రభుత్వం ఇదివరకే సవరించింది. పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకొంటున్నది.

శ్రీ యం. ఓంకార్ :—స్ట్రయిక్ 28–5–79 నుండి జరుగుతూ వుంది. ఎప్పటివరకు దానిని పరిష్కారం చేస్తారు?

శ్రీ జి. వెంకటస్వామి :—ఈ స్ట్రయిక్ అవసరం లేకుండెను. ఎందుకంటే పోయిన నెలలో మేము మినిమం వేజెస్ గురించి డిక్లేరు చేశాము; యిప్పుడు జవాబు చెప్పిన ప్రకారం. మొత్తం బీడి కార్మికుల యొక్క మినిమం వేజెస్ డిక్లేరు అయిన తరువాత వారు వేరే డిమాండ్సు పెట్టి మొత్తం సంఘాలన్నింటిని కో ఆపరేట్ చేస్తున్నారు. చాలా సంతోషంగా వుంది. నేను ప్రెసిడెంటు అయిన పోశెట్టిని పిలిపించి ఎందుకు స్ట్రయిక్ చేస్తున్నారని అడిగితే కొన్ని విషయాలు అమలు జరుగలేదు. అందుకని చేస్తున్నాం అన్నాడు.

దానికి మా లేబరు కమీషనరుగారు, డిప్యూటీ కమీషనరుగారు పిలిపించి మీటింగు పెట్టడం జరిగింది. ఆ కన్‌సీలియేషన్ మీటింగు కూడా చేయడం జరిగింది. 10-00 a.m. అది ఫెయిల్ అయిన తరువాత మాకు రిపోర్టు పంపించడం జరిగింది. అది ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పంపిస్తే చాలా కాలం అవుతుందేమో, ఇక్కడ కూర్చొని ఏమైనా చేస్తే బాగుంటుందనే ఉద్దేశం నాకు ఉంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :-మీరు రేట్లు ప్రకటించారు. మీరు ప్రకటించిన రేట్లు వారు ఇస్తున్నారా లేదా? అసలు డిమాండ్సు ఏమిటి? ఏ డిమాండ్సు మీద నెగోషియేషన్సు జరిపారు? దీనికి ఎవరు బాధ్యులు?

శ్రీ జి. వెంకటస్వామి:- యూనియన్ ప్రెసిడెంటు చెప్పిన ప్రకారంచూస్తే కొన్ని ఇస్యూలు సెటిల్ కాలేదు. వేజ్ రేట్లను అన్ని మేనేజిమెంట్లు ఇంప్లిమెంటు చేసారు, ఈ మేనేజిమెంటు ఇంప్లిమెంటు చేయడం లేదని వారు చెప్పడం జరిగింది. దానిమీద పిలిపించి లేబరు కమిషనరుగారు మీటింగు చేసారు. మేనేజిమెంటు ఒకసారి మా యజమాని జబ్బుగా ఉన్నాడు, తరువాత చేస్తామని అన్నారట. తరువాత చనిపోయాడు కొద్ది రోజులు అయిన తరువాత చూస్తామని అన్నారట ఈ విషయాలన్నీ వచ్చాయి దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. మేజర్ డిమాండ్స్ సాధించిన తరువాత ఈ బీడీ కార్మికులు ఆ సమ్మె అవసరం లేదని నేను భావిస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి):— ఇదే పరిస్థితి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఉంది. వారు స్ట్రయికు కూడా చేసారు. వేజ్ రేట్లను ప్రకటించిన తరువాత ఇంప్లిమెంటు చేయడంలేదు. ఇంతవరకు లేబరు డిపార్టుమెంటు ఇంటర్‌ఫియర్ కాలేదు. లోకల్‌గా ఆర్.డి.ఓ, డి.ఎస్.పి. తప్ప లేబరు డిపార్టుమెంటు ఇంటర్‌ఫియర్ కాలేదు. కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లాలోని బీడీ కార్మికుల విషయం మినిష్టరుగారు పరిష్కరిస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి:— మహబూబ్‌నగర్‌లో ఉన్నంత అన్యాయం ఎక్కడా లేదు. మేము ప్రభుత్వం తరవునుంచి 1976లో ఎనౌన్సు చేసిన మినిమం వేజెస్ ఇప్పటికీ ఇంప్లిమెంటు కావడం లేదు. మళ్ళీ మేము 6-80 పైసలు చేసిన తరువాత కూడా ఇది గతిలేదు. ఒక సెల్ పెట్టి ప్రతి ఇండస్ట్రీకి పోయి చూసి అమలు చేయకపోతే ప్రాసిక్యూట్ చేసే ప్రయత్నాలు గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— మహబూబ్‌నగర్‌లో వున్న పరిస్థితుల గురించి వారికి పరిచయం ఉన్నందుకు వారికి నా అభివందనములు. కాని ఇటీవల అక్కడ స్ట్రయికు జరిగింది, ఇపుడు స్ట్రయికు అయిపోయిందనుకోండి. ఆర్.డి.ఒ., డి.ఎస్.పి. ఇంటర్ ఫియర్ అయిన తరువాత సెటిల్‌మెంటు అయింది. కాని సెటిల్‌మెంటు అయిన తరువాత ఇప్పుడు వారు ఇంప్లిమెంటు చేయడం లేదు.

మిస్టరు స్పీకరు :— ఇప్పుడు అదే వారు చెప్పారు... He is taking strong steps to implement it.

Sri S. Jaipal Reddy :—What are the strong steps, sir?

శ్రీ జి. వెంకటస్వామి:— అక్కడున్నటువంటి మేనేజిమెంట్సుకు అలవాటు అయిపోయింది. నిజామాబాద్‌లో ఆర్గనైజ్డు యూనియన్సు ఉన్నాయి. అక్కడ ఇంప్లిమెంటు అవుతున్నాయి. ఓంకార్ గారు అడిగినచోట ఇంప్లిమెంటు చేయడం జరిగింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌లలో ఇంప్లిమెంటు అవుతున్నాయి. మహబూబ్‌నగర్‌లో కావడం లేదు. నేను జైపాల్ రెడ్డిగారిని రిక్వెస్టు చేస్తున్నాను మహబూబ్‌నగర్‌లో యూనియన్‌ను ఆర్గనైజు చేసి గట్టిగా ఇంప్లిమెంటు చేసే పరిస్థితి జైపాల్ రెడ్డి గారు చేస్తే లేబరు డిపార్టుమెంటు తప్పకుండా మీకు సహాయం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:— డిచ్‌పల్లి, ఆర్మూరు సెంటర్సులో, హిమ్మత్‌లాల్ కంపెనీలలో జరుగుతున్నాయి. మంత్రిగారు చెప్పినట్లు ఏదో ఒక సాకుతో దాటవేస్తున్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని దానిని వెంటనే పరిష్కరించడానికి— కనీసం 5, 6 రోజులలో పరిష్కారం అయ్యేటట్లు తగు చర్యలు తీసుకుంటారా ? దానికి మంత్రిగారు హామీ ఇస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— తప్పకుండా.

## Matters Under Rule 329.

### re: Delay in conducting Special Quaifying Test for Temporay Employees Viz L.D.Cs and Typists.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :—అధ్యక్షా, అనేక సంవత్సరాలనుంచి అనేకమంది టెంపరరీగా ఎల్.డి.సిలుగా, టైపిస్టులుగా, స్టెనో టైపిస్టులుగా సెక్రెటేరియట్‌లో కాని ఇతర డిపారుమెంట్సులో కాని పనిచేస్తున్నారు. వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజు చేయమని ఎప్పటినుంచో ఆందోళనచేస్తూ ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ వచ్చారు. 2-6-1978వ తేదీన జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటువారు వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజు చేయుటకు 380వ నెంబరుగల జి.ఒను ఇష్యూ చేసారు, ఆ జి.ఒ ఇష్యూ చేసిన తరువాత డిశంబరులో ఈ ఎల్.డి.సి, టైపిస్టులు, స్టెనోటైపిస్టులనుంచి అప్లికేషన్సు కాల్‌ఫర్ చేసారు. జనవరిలో ఒక్క జూనియర్ అసిస్టెంట్సుకు మాత్రమే పబ్లిక్ సర్వీసు కమీషనువారు క్వాలిఫైయింగు టెస్టు పెట్టి చాలామందిని తీసుకున్నారు. వారి ప్రోబ్లం సాల్వు అయింది. కాని ఇప్పటికీ ఎల్ డి.సి లు, టైపిస్టు, స్టెనోటైపిస్టు ప్రోబ్లం అలాగే ఉంది. వారు చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి వారికి వెంటనే క్వాలిఫైయింగు టెస్టు పెట్టి వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజు చేయాలని వారందరూ కోరుతున్నారు. కాబట్టి ఈ క్వాలిఫైయింగు టెస్టు ఎంత త్వరగా కండక్టు చేస్తారో తెలియపరచాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మత్స్యేంద్ర రావు:—అధ్యక్షా, ఎల్.డి.సి, టైపిస్టు స్టెనోటైపిస్టులకు ఒక స్పెషల్ క్వాలిఫైయింగు టెస్టు కండక్టు చేయాలని ఒక జి.ఒ జారీ అయింది.

re: Delay in conducting Special Qualifying test for temporary employees working inthe offices of the Heads of the Departments and in Secretariat Departments.

కాని పబ్లిక్ సర్వీసు కమీషనువారు ఒక్క జూనియర్ అసిస్టెంటుకే క్వాలిఫైయింగు టెస్టు కండక్టు చేసారు. వారి ప్రాబ్లం సాల్వు అయింది. కాని వీరి ప్రాబ్లం ఆలాగ ఉండి పోయింది. కాబట్టి వీరికి ఎప్పుడు క్వాలిఫైయింగు టెస్టు పెట్టి వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజు చేస్తారో ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటు చేయాలని కోరుతున్నాను.

Chief Minister (Dr. M. Channa Reddy):—Sir, orders were issued in G.O.Ms. No: 380, G.A. (Services-A), Department dated: 2-6-1978 for holding a Special qualifying Test to regularise the services of temporary employees working as Junior Assistants in the Department of Secretariat, Lower Division Clerks/Lower Division Accountants, Typists and Steno-typists in the offices of the Heads of Departments and typists and Steno-typists in the Departments of Secretariat as the Andhra Pradesh Public Employment (Organisation of Local Cadres and Regularisation of Direct Recruitment) Order, 1975 is not applicable to any of the posts in the Secretariat and the Offices of the Heads of Departments. The posts of Lower Division Clerks, Typists and Steno-typists in the Sub-ordinate Offices including Judicial offices have been organised into local cadres for each local area i,e., districts. Under the Presidential Order, 1975, the appointments to the posts of Lower Division Clerks, etc., in Sub-orninate Offices have to be made in accordance with the provisions of the said Order. The standard of examination for recruitment to the posts of Junior Assistants in the departments of Secretariat is of B.A., standard, i.e., Group II sevices, while the standard of examination for recruitment to the posts of Lower Division Clerks, Typists and stenotypists in the heads of departments and typists including stenotypists in the Secretariat is of S. S. L. C. standard i.e., Group IV services. The Commission therefore issued two separate notifications, one for the holding of S.Q.T., for Junior Assistants under Group II services and the other for categories of posts in Group IV services. The S.Q.T., for the Junior Assistants was conducted in January, 1979 and selections were made. A notification holding a S.Q.T., for temporary employees in the categories of L.D. Clerks, typists and stenotypists in the offices of the heads of departments and typists and stenotypists in the departments of secretariat was also issued in November 1978. In this notification it was made clear that the temporary employees belonging to the A.P. Judicial Ministerial services were not eligible to sit for the S.Q.T., as the employees working in the judicial offices are covered by the Presidential Order. The applicability of this notification only to employees working in the

Heads of departments and departments of secretariat and not to the tmporary employees working in the judicial department has been challenged in the Andhra Pradesh High Court by certain temporary employees, working in the judicial department. The High Court issued interim direction to the Andhra Pradesh Public Services Commission to issue application forms to the Writ-Petitioners and to allow them to sit for S.Q.T.,for Group IV-services pending final orders on the Writ Petition. The High Court by another order suspendedthe operation of the restriction imposed on the temporary employees of the judicial department working in office from appearing for S.Q.T.The legality of the interim order of the High Court has been examined with special reference to the provisions contained in the Presidential Order. The leval opinion is that the High Court has no jurisdiction to entertain the writ-petition in matters like this, after the A.P. Administrative Tribunal coming into existance. While it is under consideration of the Government to file a counter in this case, the N.G.Os. Associations have repersented that the services of temporary empolyees working in the Sub-ordinate offices may also be regularised through a S.Q.T., as was done in the case of secretariat and heads of departments. The conduct of S.Q.T., for the employees working in the sub-ordinate offices with reference to the provisions contained in the presidential order has been examined in consultation with the Advocate-General and the question of conducting S.Q.T.' to cover all these categories is now under active consideration. As soon as a decision in this regard is taken i.e., to hold S.Q.T., for the temporary employees working in the subordinate offices the temporary employees
10-10 a.m. yees working in the judicial offices, can also appear for the test.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—చీఫ్ మినిష్టరుగారు, ఈ ఎల్.డి క్లార్కు లకు టైపిస్టుఃకు, స్టెనో టైపిస్టులకు ఎస్.క్యూ.టి. పెట్టకపోవడానికి కారణం లీగల్ ప్రోబ్లెమ్ అని వారు శలవిచ్చినారు. ఇప్పుడు జుడీషియల్ సర్వీస్‌లో ఉండే యల్.డి సి.లకు పెట్టకూడదు అని పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించిన మీదట హైకోర్టుకి వెళ్ళినారు. మిగతావారికి పెట్టవచ్చు కదా. ఎట్లాగైతే మీరు జూనియర్ అసిస్టెంటులకు ఎస్.క్యూ.టి పెట్టి, స్టెనోసుకు టైపిస్టుఃకు పెట్టలేదో అదే విధంగా ఈ సెక్రటేరియట్, హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సులో ఉన్నవారికి అయినా ఎస్.క్యూటి పెట్టి మిగతాది కోర్టు అర్డరు ఇచ్చిన తరువాత నిర్వహించండి.

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి :—పార్టు ఆఫ్ ది గ్రూఫ్‌లో ఒక తగాదావచ్చినప్పుడు అది పరిష్కారం కావడానికి, అందులో జూరిస్‌డిక్షన్ ఆఫ్ ది హైకోర్టు జూరిసిడిక్షన్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో ఈ విషయం వచ్చినప్పుడు

కలిపి తీసుకోవడం అవసరం లేదని ఒకటి, రెండవది అసలు ఇది కాకపోతే వారిని ఎవరిని ఉద్యోగాలనుంచి తీసివేయలేదు. దీనివల్ల ఫిజికల్‌గా గాని మరొక రకంగా గాని ఇబ్బంది కలిగే పరిస్థితి లేనే లేదు. అది లేదు కాబట్టి వారిని మేము తీసివేస్తే తీసి బయట ఉంచి వారికి పరీక్ష పెట్టడంలో ఆలస్యం చేయవడంవల్ల, అప్పుడు బాధ పడాలి గాని ఇది స్టేటస్ కో మెయిన్‌టెయిన్ అయింది. తరువాత ఎప్పుడు అయినా కూడా ఒకటే. అందుకని ఆ రెండే కేటగిరీస్. అన్నిటి గురించి ఒక నిర్ణయం స్పష్టంగా తేలిన తరువాత చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది.

Sri B. Machinder Rao (Secunderabad Contonment) :—When will they conduct examination for the other employees excluding the judicial employees ?

Dr. M. Channa Reddy :—As soon as a decision is taken in this regard.

Sri B. Machinder Rao :—It will take two years or three years.

Dr. M. Channa Reddy :—You connot say soon' means two years o three years. The whole procedure is before you as to how things have been followed; al happened within a period ranging from November 1978 till now. Even this delay has not taken six or eight months. Therefore, we connot say two years but, I connot say the exact date.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—మీరు రెగ్యులరైజు చేస్తేనేగాని వారి సర్వీస్ కౌంటు కాదు కదా. టెంపరరీగా 10 ఏళ్ళు చేసినా తరువాత అది సర్వీస్‌లోకి రాదు. కాబట్టి మా నాయకుడు జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఆ జుడీషియల్‌లో పనిచేస్తున్న వారిని దీనిలో పెట్టడానికి ఇబ్బంది ఉంటే వారిని ఎక్స్‌క్లూడు చేసి సెక్రటేరియట్‌లోను, డిపార్టుమెంట్సులోనూ పనిచేసేవారికి వీలైనంత తొందరలో పెట్టి, మీరు ఇష్యూ చేసిన జి.ఓ. ఆబ్జక్టు నెరవేరేటట్లుగా దయచేసి ముఖ్యమంత్రిగారిని చర్య తీసుకోమని కోరుతున్నాను.

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి:—న్యాయంగా చెప్పాలి అంటే టెంపరరీగా వచ్చిన వారిని వారి ఉద్యోగానికి ఉద్వాసన చేయవలసి ఉండె. కాని గౌరవనీయ సభ్యులకే అభిమానం ఉంది మాకు లేదు అని కాదు. మేము ఏమైనా సరే పాపము వీరిని తీసుకోవాలి అని ప్రయత్నము చేస్తూ ఉంటే, దీనిని రెగ్యులరైజు చేయడానికి ఈ పీరియడ్ ఏమీ అవుతుంది అని ఆవేదన పడుతూ ఉంటే, మేము అన్నిటిని, వారికి న్యాయం కలిగేటట్లు వారికి సహాయం చేయడానికే మేము ఈ ప్రయత్నము చేస్తున్నాము.

re : Delay in Payment of Money to the Growers of Natu Tobacco of Prakasam, Kurnool and Cuddapah Districts for the Tobacco purchased in October, 1978.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ సంబంధంగా నేను అసెంబ్లీలో ఎన్నో రూపాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. కాల్ ఎటెన్షన్, 329, బడ్జెట్ లో, ఎన్నో సార్లు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చినా ప్రభుత్వానికి చెవిటి వాడిముందర శంఖు ఊదినట్లుగా ఉందిగాని వేలమంది పుగాకు ఉత్పత్తిదార్లకు వారి దగ్గర కొన్నటువంటి పుగాకుకు డబ్బు ఇవ్వకపోవడం అనేది చాల శోచనీయంగా ఉన్నది. అంతేకాదు అధ్యక్షా, నేను ఇందుకు సంబంధించినటువంటి అందరి మంత్రులకు చెప్పాను. చీఫ్ మినిష్టరుగారికి కూడా చెప్పాను. ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఇంత జరిగినా రైతులయెడల ప్రభుత్వానికి ఏమి కక్షో నాకు అర్థం కావడం లేదు. వారికి ఇంతవరకు ఇవ్వలేదు. అక్టోబరు 3 వ తారీకున ఓబులరెడ్డిగారు, ప్రకాశం జిల్లా కలెక్టరుగారి ఎదుట చెప్పటం జరిగింది. అప్పటినుంచి ఇప్పటికీ వారికి డబ్బు ఇవ్వడంలేదు. ఆఖరికి ఇప్పుడు అడిగితే ఏమి అంటున్నారు అంటే అక్టోబరు 3వ తేదీని కొన్న పుగాకును పరీక్ష చేసి ఎవరో పొగాకు బోర్డు ఆఫీసరు పరీక్ష చేసి డబ్బు ఇస్తాడట. ఇది ఏమిటో అర్దము కావడం లేదు. ఇది చాలా ఘోర అన్యాయం, పొగాకు రైతాంగానికి అందులో నాటు పొగాకు రైతాంగానికి అని మనవి చేస్తున్నాను. తమకు తెలియనిది కాదు. అక్టోబరులో కొన్న పొగాకు ఇప్పుడు పరీక్షచేస్తే అది ఏవిధంగా ఉంటుందో నాకు అర్థం కావడంలేదు. మరొక విషయం. కర్నూలులో కోటి రూపాయలు విలువ కలిగే పొగాకు కొన్నారు. 35 లక్షలు మాత్రమే చెల్లించారు. 65 లక్షలు చెల్లించవలసి ఉంది. అట్లనే అనంతపురం వారిది ప్రత్తికొండలో కొన్నారు. వారికి ఇంత వరకు చెల్లించలేదు. ఆట్లనే ప్రకాశం జిల్లాలోని రెండు చోట్ల గిద్దలూరులో పోతవరంలో కొన్నారు. ఇంతవరకు దమ్మిడీ చెల్లించలేదు. అందువల్ల మీరు రైతులయెడల సానుభూతితో చూడాలి. కక్ష సాధించాలి అనే దృష్టి ఉండ కూడదు అని నా భావన. అయినా ఇంత దీర్ఘకాలంగా జరిగేసరికి ఇన్ని రిప్రజెంటేషనులు చేసినా, ఎసంబ్లీలో ఇన్నిసార్లు దీనిని ప్రస్తావన చేసినా డబ్బు ఇవ్వలేదు కాబట్టి ఆ విధంగా భావించక తప్పడంలేదు. అందువల్ల వెనువెంటనే మంత్రిగారు ఇప్పటికిప్పుడే, మేము ఉత్తర్వులు ఇచ్చాము, రెండు మూడు రోజులలో వారికి మేము చెల్లిస్తున్నాము అని చెప్పి ప్రకటన చేస్తే తప్ప న్యాయం జరగదు. లేక పోతే మీరు కక్ష సాధించినారు అనే నేను భావించవలసి వస్తుంది, రైతాంగం డైరెక్టు ఏక్షనుకి కూడా సిద్ధ పడుతున్నారు అని మరొక సారి ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసినటువంటి పరిస్థితి ఏర్పడిందని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:— అధ్యక్షా, రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో పొగాకు నిలువలు పెరిగిపోయినాయి. నాటు పొగాకు పండించేందుకు అనేకమంది

చిన్న రైతులు సన్నకారు రైతులు చాల పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టి ఉన్నారు. అయినా వారు తమ పొగాకును అయినకాడికి అమ్ముకోవలసిన దుస్థితి ఏర్పడింది. కనుక ఈ పరిస్థితి జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఉత్పత్తిదారులనుండి ఈ మార్కుఫెడ్ ద్వారాను, జిల్లా సహకార మార్కెటింగు సంఘాల ద్వారాను సరసమైన ధరకు పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం 78 ఆగస్టు 5వ తేదీన నిర్ణయించింది ఆ సంవత్సరంలో అనుకున్నది ఏమిటంటె భారత ప్రభుత్వం 250 లక్షల మేరకు అవసరమైన నిధులను సమకూరుస్తుంది అని, కాని భారత ప్రభుత్వం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ మొత్తాలను విడుదల చేయలేదు, అందువల్ల కొనుగోలు జరిపేందుకు మార్కుఫెడ్ మరియు జిల్లా మార్కెటింగు సంఘాల వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారబ్యాంకు ఇచ్చే నూరు లక్షల నగదు పరిమితికి రాష్ట్ర ప్రభుత్వ హామీకి అంగీకరించింది. ప్రభుత్వం తీసుకున్న పై నిర్ణయాన్ని పురస్కరించుకొని మార్కుఫెడ్ కర్నూలు జిల్లాలో 90.40, విలువచేసే 50 60 లక్షల కిలోలు పొగాకును కొనుగోలు చేసింది. అందులో 56 లక్షల నాలుగువేల మొత్తం రైతులకు ఇదివరకే చెల్లించినది. 34 లక్షల 36 వేలు ఇంకా చెల్లించవలసి ఉంది. మార్కుఫెడ్ వారికి ప్రభుత్వము 13-6-79 వ తేదీన ఆహార వ్యవసాయ సహకార శాఖ ఎం ఎస్. నం. 360 జి ఓ. లో మరో 73 లక్షలు నగదు పరిమితికి హామీ నిలిచింది. రీఫైనాన్సు నిమిత్తం 20 పర్సంటు మార్జినల్ పైకము కూడా పై మొత్తంలో చేరి వుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు పై మొత్తాన్ని మార్కుఫెడ్ కి సమకూరుస్తుంది. దీనికి పూచీ దస్తావేజు కూడా 20-6-1979 న వ్రాసి సమర్పించబడింది. మిగిలి ఉన్న 34 లక్షల రూపాయలు ఈ మొత్తం నుంచి రైతులకు చెల్లించబడతాయి సత్వరంగా రైతులకు చెల్లింపులు జరపేలా చూసేందుకు తగు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఈ విషయం ప్రతి 15 రోజులలో ప్రగతి నివేదికలు పంపవలసిందిగా కూడా కోరడం జరిగింది. కడపజిల్లా సహకార మార్కెటింగు శాఖ 93 లక్షలు విలువచేసే 51 వేల కిలోల పొగాకు కొనుగోలు చేసి మొత్తం డబ్బు రైతులకు చెల్లించివేసింది. ఒంగోలు జిల్లా సహకార మార్కెటింగు శాఖ 5 లక్షల 6 వేల విలువ చేసే 3.76 లక్షల కిలోలు పొగాకు కొనుగోలు చేసింది. ఇందులో రైతులకు 21 వేలు మాత్రమే చెల్లించబడింది. వారికి ఇంకా 4.85 లక్షలు చెల్లించవలసి వుంది. చెల్లింపులు సత్వరమే జరిపేందుకు చర్యలు గైకొనబడుతున్నాయి. అధ్యక్షా, క్యాబినెట్ డెసిషన్ తీసుకున్న తరువాత వారికి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా రీఫైనాన్స్ రావాలి. ఇంతలోపల ప్రభుత్వం నుంచి ఉత్తర్వు 13/6 లో జారీ చేయడం జరిగింది. వారు ఈ ప్రొద్దో రేపో డ్రా చేస్తున్నారు. ఒక వారములో డబ్బు పంచబడుతుంది. ఈ ప్రొద్దు సుబ్బయ్యగారు అడిగినారని కాదు. అది ప్రభుత్వమే గుర్తించింది. మాకు రైతుల సంగతి బాగా తెలుసు.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రీ ఫైనాన్స్ వల్ల లోపాలున్నందుకే సరిచేయడానికి ప్రభుత్వం నుండి 13 జూన్‌లో ఉత్తర్వు జారీ చేయడం జరిగింది. వాళ్ళు బాండ్ ఎంటరయ్యి ఈ రోజో రేపో డ్రా చేస్తారు. Money will be distributed within a week for all the people in the districts. ఈ విషయాన్ని ఇంతకు ముందే ప్రభుత్వం గుర్తించింది.

శ్రీ పూల సుబ్బయ్య :— ప్రభుత్వమే ముందు ఈ విషయం గుర్తిస్తే అసెంబ్లీలో ఇంతకు ముందు అన్నిసార్లు ఎందుకు వచ్చింది ?

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి :— నాటు పొగాకు తీసుకోవాలనే నిర్ణయం ఒకరు చెబితే తీసుకున్నది కాదు.

శ్రీ పూల సుబ్బయ్య :— అది రైతు సంఘాల వత్తిడి వల్ల వచ్చింది. పోయినసారి, అంతకు ముందుకూడా యిట్లాంటి జవాబే యిచ్చారు. మొన్న కలుసుకున్నప్పుడు టొబాకో బోర్డునుండి ఒక ఆఫీసరును పంపించి ఆ పొగాకును పరీక్షచేసిన దరిమిలా డబ్బు చెల్లిస్తామని చెప్పారు.

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి :— నాటు పొగాకు గురించి యిబ్బంది లేదు. ఒక వారం రోజుల్లో ఆంధ్ర దేశంలో కొనుగోలు చేసిన ప్రాంతాలలో డబ్బు చెల్లించబడును.

re: Strike of Workers in the Unorganised Sector for Implementation of Minimum Wages.

శ్రీ యం. ఓంకార్ :— ఈ సమస్యమీద నేను 14-6-79 నాడు నోటీసు యిచ్చాను. Regarding Strike of workers in unorganised sector from 22—6—1979 for implemetation of minimum wages. అని యిస్తే మీరు రిజెక్టు చేసారు. ఈ విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను 60 లక్షల మంది అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌కు చెందిన వాళ్ళు స్టేట్ వైడ్‌గా స్ట్రైక్ చేస్తున్నారని అందులో స్పష్టంగా చెప్పాను. అది రిజెక్టు చేయబడిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ హెచ్. విఠల్‌రెడ్డి:— రాష్ట్ర వ్యాప్తంగా హోటలు కార్మికులు, సినిమా కార్మికులు, షాప్ వర్కర్లు, కల్లుగీత పనివారు, చేనేత కార్మికులు, బియ్యం, పిండి, పప్పు, నూనె మొదలగు మిల్లులకు చెందిన కార్మికులు సుమారు 60 లక్షల మంది వరకూ ఈనాడు సమ్మె ప్రారంభించారు. వాళ్లు కనీసవేతనం కావాలని కోరుతున్నారు, ఆ కోరిక సమంజసమైనదే. 60 లక్షల మంది కార్మికులు తమకు కనీస వేతనం 300 రూపాయలు కావాలని ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెప్రారంభించారు. వాళ్ళ జీవన పరిస్థితి ఈనాడు చూసినట్లయితే కనీసం 500 లేక 600 రూపాయల వేతనం యివ్వనిదే ఒక కుటుంబాన్ని పోషించ గలిగిన స్థితి ఈనాడు లేదు, వాళ్ల జీవితాలు చాలా నికృష్టంగా

గడుస్తున్నాయి. కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, హార్యానా, గుజరాత్ రాష్ట్రాలలో కనీస వేతనం 250 నుంచి 300 రూ.ల వరకు వుండాలని అనుకున్నారు. కాని మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ విషయమై పరిశీలన చేయలేదు. ఎన్నోసార్లు ఈ విషయం అసెంబ్లీ దృష్టికి, మీ దృష్టికి, మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఇది నిర్లక్ష్యం చేయవలసిన విషయం కాదు. న్యాయసమ్మతమైన విషయం, చాలా ముఖ్యమైన విషయం కాబట్టి ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు, కార్మికమంత్రిగారు ఆలోచించి 300 రూపాయలు కనీస వేతనంగా వెంటనే ప్రకటించాలని కోరుతున్నాను. ఇది న్యాయసమ్మతమైన కోర్కె కాబట్టి అన్ని పార్టీలవారు, శాసన సభ్యులు కూడా పార్టీ విభేదాలు లేకుండా వారి కోర్కెను బలపర్చి న్యాయం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— ఈ రోజు ప్రారంభమైన 60 లక్షలమంది కార్మికుల సమ్మె చాలా అపూర్వమైనది. ఆ సమ్మె వల్ల ఏ విధమైన యిబ్బంది కలుగుతుందో శాసన సభ్యులమైన మనం కూడా కొంతవరకు రుచి చూసాం. వాళ్ళ కోర్కె న్యాయమైనదా, కాదా, సమర్థనీయమైనదేనా, కాదా అనే విషయం గురించి ఒకమాట చెబుతాను. మన ప్రభుత్వం వారికి నిర్ణయించిన వేతనం నెలకు రూ. 75 నుండి 163 రూ.ల వరకు వుంది ప్రస్తుతం రోజురోజుకూ పెరుగుతున్న కాస్ట్ ఆఫ్ ఇండెక్స్ ప్రకారంగా చూస్తే ఇది ఎంత తక్కువో నేను చెప్పనక్కరలేదు. కేరళ, వెస్ట్ బెంగాల్, పంజాబు హార్యానా మొదలగు రాష్ట్రాలలో వాళ్ళకు 250 రూపాయలు మినిమం వేజెస్ యివ్వడం జరిగింది అంతేకాకుండా పెరుగుతున్న కాస్టు ఆఫ్ ఇండెక్స్‌కు దానిని కాంపిన్‌సేట్ చేయడానికి కూడా ప్రొవిజన్ ఉన్న పరిస్థితి వుంది. కాబట్టి వాళ్లు కోరినటువంటి మినిమం వేజెస్ మనం యివ్వకపోతే, వాళ్ళకు నెలకు 300 రూపాయలు యివ్వలేకపోతే ప్రజలకు యిబ్బంది కలగడమే కాకుండా కార్మికుల జీవితం గడవడం కూడా దుర్భరమైపోతుంది. కాబట్టి ఇది న్యాయమైన, సబబైన కోరిక, సమర్థనీయమైన కోర్కె. కాబట్టి వాళ్ళకు 300 రూపాయల మినిమమ్ వేజెస్ యివ్వాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :— అధ్యక్షా నేను మెరిట్స్‌లోకి పోవడంలేదు. నేను ఉదయం 9-30 గంటలకు కాఫీకోసం హాస్టల్ కేంటీన్‌కు వెళ్ళాను. అక్కడ వర్కర్సు అద్దాలు పగులగొట్టారు. లా అండ్ ఆర్డర్ ఏమైందో తెలియదు. వాళ్ళు సమ్మె చేస్తున్నారని తెలిసి కూడా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదు. అక్కడ ఒక్క పోలీసుకూడా లేడు. అలాగే బస్ స్టేషన్లలో కూడా పోలీసులు ఉండడంలేదు. కాబట్టి ఈ విషయం ముఖ్యమంత్రిగారు చూడాలి.

శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, లక్షలాది మంది అన్-ఆర్గనైజ్‌డ్ లేబర్. ఆర్గనైజ్‌డ్ లేబర్ అయితే ఫరవాలేదు. వాళ్ల కోర్కెలను సాధించు

కోగలరు. అన్-ఆర్గనైజెడ్ లేబర్ అనే దృష్టితో కాకుండా వాళ్ళకు మినిమమ్ వేజెస్ ఫిక్స్ చేయాలి. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వుదయించిందని కొందరన్నారు. అది సాధ్యమే. ఎందుకంటే కడుపు కాలే వాళ్ళు కొన్నిచర్యలకు పాల్పడతారనే విషయం వాస్తవం. కాబట్టి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉదయించకుండా వాళ్ళకు త్వరలో మినిమమ్ వేజెస్ ప్రకటించి ప్రభుత్వం 60 లక్షల మంది కార్మికులను ఆదుకుంటుందని ఆశిస్తున్నాను.

10-30 a.m. శ్రీ వి. శివరామకృష్ణారావు:— వారు సమంజసమైన కోరికలు కోరినారు. ప్రభుత్వం వారు తేల్చాలి. ముఖ్యమంత్రిగారు పోతున్నట్లు వున్నది చాలా ముఖ్యమైన విషయం. శాసనసభ్యులము 200 మందిమి హాస్టలులో ఉన్నాము. కనీసం మాకు కాఫీ సప్లయి చేసే అవసరం ప్రభుత్వానికి వున్నది అనుకొండి. మాకు దొంగతనంగానో, దొరతనంగానో కాఫీ సప్లయి చేస్తుంటే తలకాయలు పగలగొట్టడానికి పోయినారు. అక్కడ పోలీసులను పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది అనుకుంటాను. పోలీసులను పెట్టలేదు. హాస్టల్ లో ఉండే అద్దాలు పగలగొట్టినారు. పూలకుండీలు పగలకొట్టినారు. లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ కంప్లీట్ గా లేదు అనే దానికి తార్కాణం. ముఖ్యమంత్రిగాని, ఏ మంత్రులుగాని పోయి హాస్టల్ లో చూస్తే తెలుస్తుంది. 22వ తేదీన హోటలియర్స్, ఎంప్లాయీస్ స్ట్రైక్ జరుగుతుందని తెలిసినప్పటికి మాకు ఏదో కాఫీ యివ్వడానికి వారు దయాదాక్షిణ్యంతో వారు ఒప్పుకుంటే ఆ కప్పు కాఫీ కూడ నోచుకోని పరిస్థితిలో ప్రభుత్వం మాకు చేసినది, దానిని గురించి విచారిస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని భోజనానికి అయినా వసతి కల్పిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:-వారి డిమాండ్స్ కోసం వారు స్ట్రైక్ చేస్తుంటే ఎమ్.ఎల్.ఏ. కు కాఫీ యివ్వాలా? వారి న్యాయమైన కోర్కెల కొరకు వారు సమ్మె చేస్తున్నారు, వారి సమస్యలు పరిష్కారం చేసే బదులు లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ లేదు అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:— అద్దాలు పగలగొడితే వస్తుందా?

శ్రీ జి. వెంకటస్వామి:— అధ్యక్షా, మినిమమ్ వేజ్ 300 రూపాయలు కావాలి అన్నారు. మొత్తం రాష్ట్రంలో యిన్క్లూడింగ్ అగ్రికల్చర్ లేబర్ ఒక కోటి 40 లక్షల మంది కార్మికులు ఉన్నారు. అగ్రికల్చర్ గాక 60 లక్షల మంది వేరువేరు యిండస్ట్రీస్ లో చేస్తున్నారు. ఇప్పటికి 34 షెడ్యూల్స్ లో ప్రభుత్వం నిర్ణయించినది మినిమమ్ వేజ్. ఆ రోజులలో, 1976లో 150 రూపాయలు మినిమమ్ వేజ్ అయితే సరిపోతుందనే విషయం అన్ని పార్టీల వారు చెపితే ప్రభుత్వం ఒప్పుకున్నది. 150 రూపాయలు చేయడం జరిగింది. 150 నుంచి 300 ఒక్కసారి చేయమంటే ఎన్నో యిండస్ట్రీస్ మూత వేస్తాము అని మేనేజ్ మెంట్స్ చెప్పడం జరిగింది.

ఆ మేనేజిమెంట్స్‌ను నేను పిలిపించి మాట్లాడాను. కాస్టు ఆఫ్ లివింగ్ ఇండెక్స్‌కు ఎన్ని పాయింట్స్ యింక్రీజ్ అయినదో అన్ని పాయింట్స్ మేము చేయడానికి సిద్ధంగాఉన్నామని మేనేజిమెంట్ వారు అంటారు. మొన్నటి రోజు కౌన్సిల్‌లో అడిగినారు. మీరు ఏమి చేస్తున్నారు. అన్ని పార్టీల వారు కలుసుకొని సమ్మె నోటీసు యిచ్చినప్పుడు యిన్ని లక్షలమంది యిన్ వాల్వ్ అయినప్పుడు జాయింట్ కౌనిల్స్ ఆఫ్ యాక్షన్ కమిటి ఎందుకు పిలవరు అని అడిగారు. జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ లీడర్స్‌ను అందరిని పిలిపించి మీటింగ్ చేశాను. వారితో మనవి చేశాను. ఇప్పటివరకు 34 షెడ్యూల్స్ ఎనౌన్స్ చేశాము. ప్రభుత్వం తరపు నుంచి. కాస్టు ఆఫ్ లివింగ్ యిండెక్స్ యింత వున్నది. ఇంత పెంచాలనే విషయం చెప్పడం జరిగి ది వారు అన్నారు ఇంతకుముందు రెండు నెలల ముందు చెప్పి పోస్టుపోన్ చేయించారు. మేము యిప్పుడు మాత్రం చేయడానికి వీలు లేదని తెలిపారు. మేనేజిమెంట్ సైడ్ ఏమంటారంటే—ఎన్నో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇంతకన్న కాస్టు ఆఫ్ లివింగ్ యిండెక్స్ ఎన్ని పాయింట్స్ పెరిగినాయో దానిపైన పెంచడానికి సిద్ధంగా ఉన్నామని వారు అంటున్నారు. ఇవ్వాళ ఎవరైతే సమ్మె నోటీసు యిచ్చారో వారిలో మెజారిటి మెంబర్స్ మినిమమ్ వేజ్ బోర్డులో ఉన్నారు. అందులో 200 రూపాయలు మినిమమ్ కావాలని రికమెండేషన్ వచ్చినది. ఆ నాయకులు ఎవరైతే నోటీసు యిచ్చారో వారు అక్కడ ఒప్పుకుంటారు. యూనానిమస్‌గా సంతకం పెడతారు. ఇక్కడ వచ్చి నోటీసు యిస్తారు. ఇది నాకు అర్థం కాలేదు. వారు చెప్పినట్లు ఆర్గనైజ్‌డ్ లేబర్ కాదు. ఈ యిండస్ట్రీలలో ఆర్గనైజ్‌డ్‌గా లేనందువల్లవారు ఈ వేజెస్ సాధించడంలో కొంచెం కష్టం జరుగుతున్నది. దానిని ప్రభుత్వం చూస్తుందని మనవి చేస్తున్నాను. ఒక్కటి మాత్రం కండెమ్ చేయదలచుకొన్నాను. ఏది వచ్చినా గాని మెంబర్స్ ప్రభుత్వం మీద అంటారు. వారు సమ్మె చేస్తున్నారు. సమ్మె చేసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు. వారికి రైట్ వున్నది. ఇవ్వాళ ఇక్కడ కూర్చున్న ఎమ్.ఎల్.ఎస్.కు, ఫామిలీస్ లేనివారికి లంచ్ పోయినట్లే. అన్నం లేదు. అక్కడికి పోయి సమ్మెచేసి ధర్నా చేసి కూర్చోవచ్చు గాని అక్కడకు పోయి వర్కర్స్‌ల నెత్తి పగలగొట్టడం, అలమారులు పగలగొట్టడం దానిని నేను కండెమ్ చేస్తున్నాను. వాయిలెన్స్ యాక్టివిటీస్‌తో సమ్మె జరపడం న్యాయం కాదు అని మనవి చేస్తున్నాను. వారు పీస్‌ఫుల్‌గా స్ట్రయిక్ చేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. పోలీసు అక్కడ లేరు అని చెప్పారు సభ్యులు. మొత్తం రాష్ట్రంలో నోటీసు యిచ్చారు. ఎక్కడనో 100 మంది వచ్చి ఎటాక్ చేస్తే బాగా లేదు అని అది కూడ పోలీసు మీద వేయడం బాగా ఉండదు. వన్ డే స్ట్రయిక్. డెమొన్‌స్ట్రేషన్ చేసి చూపిస్తే ఎవరికి అభ్యంతరం లేదు. మేనేజిమెంట్‌ను పిలిపించి మాట్లాడడం జరిగింది. నాయకులను పిలిపించి మాట్లాడడం జరిగింది. ఆర్గనైజ్ చేయాలన్న ఉద్దేశ్యంతో, ఈ కార్మికులలో సంఘటితం తేవాలన్న ఉద్దేశ్యంతో చేస్తున్నారు. మాకు అభ్యంతరం లేదు. వాయిలెన్స్ యాక్టివిటీస్‌ను కండెమ్ చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—రెండు ముఖ్యమైన పాయింట్స్ యిందులో యిమిడి ఉన్నాయి. నోటీసు చాలముందుగా యిచ్చిన తరువాత కూడ ఆఖరి రోజుదాకా సమ్మె ప్రిసెప్టిపేట్ అయ్యేదాకా గవర్నమెంట్ కూర్చోవడం ఎందుకు? రూ. 300 అడిగారు. మినిమమ్ వేజెస్ గవర్నమెంట్ నిర్ణయించినది. ఇప్పుడున్నటువంటి 150, 170 నుంచి 300 కు ఎక్కాలి, ఎట్లా సాధ్యం అవుతుంది అనుకుంటే ఏదో ఒక రకంగా సంప్రదింపుల ద్వారా పరిష్కారమునకు రావడం అసాధ్యం కాదు. ఇంతకుముందు అనేక పరిశ్రమలలో వస్తున్నాయి ఇప్పుడు యిండెక్స్ ప్రకారం పోతే ఎంతవస్తుంది? వారు అడిగిన 300 కు దీనికి తేడా ఏమిటి? దీనిని ఏరకంగా పరిష్కారం చేయాలి? ఆల్ పార్టీ లీడర్స్‌ను, ఆల్ ట్రేడ్ యూనియన్ లీడర్స్‌ను సమావేశం పెట్టి ఒక రోజు రెండురోజులు టైమ్ యిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. వన్ డే స్ట్రయిక్ యివ్వాళ్లతో అయిపోతోంది అనుకోండి. ఇన్‌డెఫినిట్ స్ట్రయిక్ కోసం వారు ప్లాన్ వేస్తున్నారు. అందుకు ఆర్గనైజ్ అవుతున్నారు. ఆ దృష్ట్యా పరిష్కారం చేయడం కోసం సత్వర చర్యలు తీసుకొంటారా ?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—వీరు అన్‌ఆర్గనైజ్‌డ్ లేబర్ అని అనడం న్యాయం కాదు. వారంతా ఆర్గనైజ్ అవుతున్నారు. ఇండస్ట్రీలో ఉన్న వారంతా దగ్గరగా సన్నిహితంగా లేకపోవచ్చును గాని రాష్ట్ర వ్యాప్తంగా వారు సంఘాలు పెట్టుకొని ఆర్గనైజ్ అవుతున్నారు. వీరి గురించి వీరి వేతనాల గురించి మన ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అనుసరించడం వల్లనే వీరి పరిస్థితి దిగజారి పోతున్నది. కాస్ట్ ఆఫ్ లివింగ్ యిండెక్స్ పెరిగినప్పటికీ ఎన్ని పాయింట్స్ పెరిగినప్పటికి వెంటనే పెంచడానికి ప్రయత్నాలు జరగలేదు. ఒక కుటుంబం నడిపించుకోడానికి ఎంత డబ్బు అవసరం అవుతుందో అంత కనీస జీతం ఉండాలి. ఇదివరకు ఉన్న దానికన్న ఎన్ని పాయింట్స్ పెరిగినాయో ఆ లెక్క ప్రకారం అంత డబ్బు యివ్వడానికి యజమానులు సిద్ధంగా ఉన్నారు. దానిలో తేడా ఎంత వున్నది. ప్రభుత్వం ఏమి కోరుతున్నది ? ఈ విషయాలు మంత్రిగారు చెప్పి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించి, యజమానులపై ఒత్తిడి చేసి కనీస వేతనాలు అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారా ? వాయిలెన్స్‌ని ఖండిస్తాము. హోటల్ కార్మికులు సమ్మె చేసిన తరువాత కాఫీ దొరకదు. భోజనము దొరకదు. ప్రజల పట్ల ప్రజాస్వామ్యం పట్ల అభిమానంగల శాసన సభ్యులము కూడ విధిలేక కాఫీలేకుండా, భోజనము లేకుండా కష్టపడవలసిన పరిస్థితి వస్తే అనుభవిస్తాము గాని కార్మికుల డిమాండ్స్‌ను బలపరుస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :—ఇప్పుడే మన ఓంకార్‌గారు, రాజేశ్వరరావు గారు చెప్పినట్లుగా, నిజమే, ఈ మినిమమ్ వేజెస్ విషయంలో నేను ఇంతకుముందే మనవిజేశాను. మినిమమ్ వేజెస్ కమిటీ 200 రూపాయలు రికమెండ్ చేసింది. వారు యిచ్చి నెల రోజులవుతుంది. ప్రభుత్వానికి రికమెండ్ చేశారు. దానిని

ఎగ్జామిన్ చేస్తున్నాం. రాజేశ్వరరావుగారు కాస్టు ఆఫ్ లివింగ్ ఇండెక్స్ ప్రకారం ఎన్ని పాయింట్స్ పెరిగింది? అని అడిగారు. ఇప్పటి లెక్కల ప్రకారం 8 పాయింట్స్ పెరిగింది. మేనేజిమెంట్స్ 8 పాయింట్స్ కాదు. మేము అంతకంటే ఎక్కువ యిస్తామని అన్నారు. కాని 800 యివ్వలేమన్నారు. చర్చలో వచ్చిన విషయాలు మీకు మనవిజేస్తున్నాను. ఓంకారు గారు పెరిగిన పాయింట్స్ ప్రకారం ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటుందా? అన్నారు. తప్పకుండా ఆ రికమెండేషన్‌ను, మేనేజిమెంట్ వారి పాయింట్ ఆఫ్ వ్యూను, 10-40a.m. కాస్టు ఆఫ్ లివింగ్ ఇండెక్స్ ప్రకారం పెరిగిన పాయింట్స్‌ను ప్రభుత్వం యీ మినిమమ్ వేజెస్ విషయంలో తప్పకుండా దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటుందని మనవిజేస్తున్నాను.

Calling Attention to Matters of Urgent Public Importance

re: The imminent danger of Skylab fall out in A. P. especially in Nizamabad and Karimnagar Districts.

Dr. M. Channa Reddy:—

Skylab is the largest and the most sophisticated artificial earth satellite launched by the U.S.A. in the year, 1973. Since 1974 it is abandoned in space with its systems completely turned off. The space craft now sails on 203 nautical miles (perigee) and 208 nautical miles (cabogee,) in slightly elliptical orbit, parallel to ground flying nose forward.

Tenuous gases reaching skylab orbital altitude slowly reduced its flightenergy and caused it to desend. Now the space craft has started wobbling and has been losing altitude more rapidly than expected.

Normally small satellites when they enter earth's atmosphere, burn up completely due to friction. In the case of comparatively heavy ones like the Skylab, a part may plunge down to earth at a great impack velocity. This poses a danger because while the time of its fall can be calculated within a month or so, the place cannot be predicted, thus precluding the possibililty of forewarning the people to be affected by the fall.

The path of the Skylab cover large part on the earth from 50 degrees north to 50 degrees South. The fragments of the satellite may fall anywhere in this belt. It is fairly certain that the bulk of the space craft will burn up in the atmosphere. Neverthless, nearly one-third of the station may rain down in a shower of some 500 fragments along a

track upto 6440 Km. long and 160 K.M wide. Its location would be some where in a broad globe girdling belt as far north as New-found land and as far as South as the tip of South America.

It is not possible to indicate at this stage the areas which are likely to be affected by the fall-out of the debris from Skylab. It is not possible to estimate the extent of damage likely to be caused as this would depend on the size of the fragments that hit the earth and the area in which and the time when the impact takes place.

Since the point and time of impact cannot be accurhatelypre-determined, no specific precautions can be taken. However, without occasioning any alarm, the State Government will arrange to report any sightings of what is believed to be debris from Skylab and also immediately assess the quantum and extent of damage to life or property. The Department of Space is in continuous touch with the Government of India to ascertain and determine the latest status of Skylab and to take such precautions and render such assistance and guidance as may be necessary.

దీనితో బాటుగా, యీరోజు ఉదయం పత్రికలలో గౌ. సభ్యులు చూసి వుండవచ్చు. అమెరికాలో మన భారత దేశపు రాయబారి దీనికి సంబంధించిన వివరాలతో, యునైటెడ్ స్టేట్స్ ఎక్స్టర్నల్ ఎఫైయిర్స్ వారితో మాట్లాడారు. వారు హామీ యిచ్చారు నష్టం జరగకుండా చూస్తామని, అయిన నష్టానికి పరిహారం యిస్తామని. అయితే అది ఎక్కడ పడుతుంది చెప్పడం కష్టం, అది వచ్చేటప్పుడు వాచ్ చేస్తామని చెప్పాను. అంతకుమించి దీనికి సమాధానం చెప్పడం సాధ్యం కాదు.

Mr. Speaker —The qnestion is:

"That the following amendments be withdrawn by leave of the House —

"Delete the words ·or Committee "and" on the recommendation of the Commissioner· 'in sub-clause (1) Clause 15.'

·For sub-clause (1) of Clause 15 substlitute the following—

'15 (1) Wether at any time it appears to the Government that the Board has failed to perform its functions or has exceeded or abused any of the power conferred upon it by or under the Act, the Government may institute judicial enquiry into the allegations and on the adverse findings of such enquiry, by notification published in the A.P. Gazette, dissolve the Board from such date as may be specified therein and constitute another Board afresh in accordance with the provisions of Act.·

Delete the words "or Committee" in sub-clauses (2) to (5) of Clause 15. ·

The motion was adopted and the amendments were withdrawn,

Mr. Speaker:—The question is:

"That Clause 15 do stand part of the Bill".

The motion was adopted and Clause 15 was added to the Bill.

Clauses 16 and 17.

Mr. Speaker :—The question is :

That Clauses 16 and 17 do stand part of the Bill."

The motion was adopted and Clauses 16 and 17 were added to the Bill.

Clause 18

11-40 a. m.

Sri S. Jaipal Reddy:—We are not pressing the amendment.

Mr. Speaker:—The question is:

That the following amendment be withdrawn by leave of the House —

"For sub-clause (2) of Clause 18 substitute the following:

"(2) A person to be appointed as Joint Executive Officer shall be one who is holding or held a post of Joint Commissioner in the Endowments Department."

The motion was adopted and the amendment was withdrawn.

Mr. Speaker:—The question is that Clause 18 do stand part of the Bill.

The motion was adopted and clause 18 was added to the Bill

Clause 19.

Mr. Speaker:—The question is:

"That Clause 19 do stand part of the Bill."

The motion was adopted and Clause 19 was added to the Bill.

Clause 20.

Sri M. Omkar:—We are not pressing the amendments Nos. 34 and 36.

Sri B. Machinder Rao :—We are also not pressing amendment No. 35.

Mr. Speaker :—The question is:

That the following amendments be withdrawn by leave of the House —

In sub-clause (1) (a) of Clause 20 for the words "Committee" substitute the word "Board".

"Add the following at the end of sub-clause (2) of Clause 20 —

"and take the approval of the Board."

"For the word "He" occuring in sub-clauses (1) (b) and (1) (c) of Clause 20 substitute the words "The Board",

The motion was adopted and the amendments were withdrawn.

Mr. Speaker:—The question is:

"That Clause 20 do stand part of the Bill."

The motion was adopted and Clause 20 was added to the Bill

Clause 21

Sri K B. Siddiah:– We are not pressing our amendment.

Mr. Speaker:– The question is:

That the following amendment be withdrawn by leave of the House:

'In Clause 21 for the word "Commitiee" substitute the word "Board".'

The motion was adopted and the amendment was withdrawn.

Mr. Speaker:—The question is:

"That Clause 21 do stand part of the Bill."

The motion was adopted and Clause 21 was added to the Bill.

Clause. 22

Sri S. Jaipal Reddy:—We are not pressing the amendments.

Mr. Speaker:–The question is:

"That the following amendments be withdrawn by leave of the House:

'Delete proviso to sub-clause (1) of Clause 22.'

"In sub-Clause (1) of Clause 22 after the words subject to such rules" and the following:

'and rules of reservation for S.Cs and S.Ts.

"In Clause 22 for the word "Committee" wherever it occurs substitute the word "Board".

The motion was adopted and amendments were withdrawn.

Mr. Speaker; The question is;

"The Clause 22 do stand part of the Bill."

The motion was adopted and Clause 22 was added to the Bill

Clause 23

Sri S. Jaipal Reddy:-We are not pressing amendments.

Sri M. Omkar:-We are also not pressing amendment.

Mr. Speaker:-The question is:

"That the following amendments be withdrawn by leave of the House;

'For sub-clause (1) of Clause 23 substitute the following;

'23 (1) The funds of T.T.D. shall include all the amounts received by it by way of donations or gifts including offerings deposited in hundis and any income from any other source."

'In sub-clause (2) of Clause 23 for the word "Committee" substitute the word "Board" wherever it occurs."

'In sub-clause (3) of Clause 23 for the words "All money (belonging to the funds of the Tirumala Tirupathi Devasthanam" substitute the words "the funds of Tirumala Tirupathi Devasthanam.,'

The motion was adopted and the amendments were withdrawn.

Mr. Speaker :-Sri K.B. Siddiah will now speak on amendment No. 44.

శ్రీ కె. బి. సిద్దయ్య :— తిరుమల తిరుపతి దేవాస్థానంవారు ప్రచురించిన పుస్తకములను ఫ్రీగా ఇవ్వాలని కోరుతూ ఈ amendment ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, తమరు క్లాజ్ 5 తీసుకున్నారనుకోండి. క్లాజు 5 కు ఉన్న అమెండుమెంట్సును యాక్సెప్టు చేయడమో, రిజక్టు చేయడమో చేసిన తరువాత గవర్నమెంటు అమెండుమెంటు తీసుకోవాలి. దానిని కూడా యాక్సెప్టు చేయడమో లేక రిజెక్టు చేయడమో చేయాలి, అలాగ కాకుండా once the House accepts that the clause forms part of the Bill then how can the Government amendment be incorporated in the clause ?

మిస్టరు స్పీకర్ :—విత్ ది ఎమెండుమెంటు అని చెప్పాను. మీరు వినకుండా ఉంటే ఏలాగా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—దానికన్నా ముందే గవర్నమెంటు తీసుకొని విత్ ది అమెండుమెంటు అని చెప్పారు.

Mr. Speaker :—That is what I say. The clause with the amendment of the Government is put to vote and carried.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అట్లాగ చెప్పడానికి వీలులేదు. సయిమల్టేనియస్‌గా ఈ అమెండుమెంటు అయిన తరువాత ఆ అమెండుమెంటు చదవాలి ఇంతకుముందు ప్రొసీజరు అదే.

Mr. Speaker:—That is what is being done. The official amendment is carried and therefore the clause as amended is put to vote, carried and is added to the Bill. You are not following the proceedings closely and you are engaged in your own discussions. How can I help it?

శ్రీ కె. వి. సిద్ధయ్య :— క్లాజు 23, సబ్ సెక్షన్ 4 (3) కి ఒక ఎమెండు మెంటు నేను ప్రతిపాదించాను అర్థ్యజా, మతపరమైన సాహిత్యము ముద్రించి, ప్రచురించి వాటిని తక్కువ ధరకు విక్రయించడం ద్వారా తిరుమలా తిరుపతి దేవస్థానం యొక్క మత సిద్ధాంత ప్రచారము చేయుట అని ఇది ఉంది. ఇందులో తక్కువ ధరకు మరియు ఉచితముగా అని కల్పాలని చెప్పి నేను ఇక్కడ తెస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ :—సరే, ఒకే సారి ఎమెండుమెంటు నెం. 45, 46, 47 కూడా వ వుసుకి ఎక్స్ప్లెయిన్ చేయండి.

Sri E. Ayyapu Reddy (Panyam) :—Are we not taking up non official business at 11-30. It will not be possible for us to finish the Bill to-day. There are 53 clauses in the Bill.

Mr. Speaker :—In the Business advisory Committee it was agreed that we should pass this Bill to-day. In fact it had to be passed yesterday. But it did not happen. There is one more Bill also to be passed.

Sri E. Ayyagu Reddy :—I submit that we thought that this Bill may not reach to-day because at 11.30 we are taking non-official bills and therefore only preliminary reading will take place. Yesterday I was here.

Mr. Speaker :—The concensus in the Business Advisory Committee was that this Bill shall be finished yesterday itself.

Sri S. Jaipal Reddy :—The anxiety is about non-official resolutions. If we sit till a late hour. members will have to run hither and thither for food.

Mr. Speaker :—You must also understand others difficulties. Let us finish as far as possible.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—ఇంత సేపటిలో అయిపోయి ఉండేది.

Sri E. Ayyapu Reddy :—I want to speak on so many other clauses. That will go on record and it will help us in the interpretation of this Bill afterwards.

Mr. Speaker:—We shall see; let us finish as far as possible.

Sri E. Ayyapu Reddy :—Members must be made aware of any change in the agenda. Taking up of this Bill even after 11-30 is coming as a surprise.

Mr. Speaker :—When the sitting is continuing, the last two hours will be for non-official business. So there is no rigidity about 11-3 or 12-30. We will come to that stage. Or shall we adjourn till 3 p.m. or 4 p.m. If you are pressing for non-official business, we shall adjourn till a suitable hour in the evening.

Sri E. Ayyapu Reddy :—I have no objection.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—అవసరం అనుకుంటే కూర్చుందాము.

Mr. Speaker:—We will sit in the evening. We will take up non-official now. The House will sit again at 4-30 p.m.

## NON-OFFICIAL RESOLUTION

### re: Eradication of Rural Indebtedness.

శ్రీ శ్రీనివాసరావు (నాగర్ కర్నూల్) :—అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో రోజు రోజుకు ఋణభారం పెరుగుతున్నది. దాని విషయమై రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఎకనమిస్టు కూడా ఎన్నో రిపోర్టు మనకు అందించారు. అయితే బలహీన వర్గాలు అయినటువంటి కార్మికులను, వ్యవసాయ కూలీలను, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలను పెరుగుతున్న ఋణ భారం నుండి ఎలా కాపాడాలి? ఎట్లా ఋణ భారం తగ్గించాలి? రోజు రోజుకూ పెరుగుతున్న ఈ ఋణ భారం వల్ల ఆ వర్గాల వారు కృంగిపోతున్నారు. అయితే మొత్తం సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఈ రూరల్ ఇండెంట్ నుంచి అంటే ఋణ గ్రస్తులైన ప్రకాసీకాన్ని ఋణ విముక్తుల్నిచేసి, వాళ్ల కాళ్ళపై వాళ్లు నిలబడ గలిగి స్వేచ్ఛా పౌరులుగా జీవించడానికి తీసుకోవలసిన చర్యలను ఆలోచించవలసిన అవసరం వుంది. ఆ దృష్టితోనే ఇందులో వున్న కొన్ని సూచనలను ఆమోదిస్తూ, మరి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ రూరల్ ఇండెబెడ్ నెస్‌ను సంపూర్ణంగా నిర్మూలించాలన్నది అన్ని పార్టీలవారు అంగీకరించిన విషయమే, ఐతే దానిని ఎలా నిర్మూలించాలి, ఏ విధంగా దానికి ఆచరణరూపం యివ్వాలి అన్నది ఒక సమస్యగా వుంది. ఐతే మారుతున్న కాలంతోపాటు ఈ ఋణాలు యిచ్చేవాళ్లు చట్టాన్నించి తప్పించుకోవడానికి అనేకమైన నూతన మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ ఋణ భారాన్ని కంట్రోల్ చేయడానికి కొన్ని చట్టాలు వున్నాయి. రూరల్ మనీ లెండర్స్ యాక్ట్, రూరల్ ఇండెబ్టెడ్ నెస్ రిలీఫ్ యాక్ట్ అని వున్నవి. ఇవి లోప భూయిష్టంగా వున్నాయి. ఋణం యిచ్చేవాళ్ళు లైసెన్స్ కలిగివుండాలని వున్నాకూడా, లైసెన్స్ పొందకుండా ఋణాలు యిస్తున్నారని గ్రామీణ ప్రాంతాలలో ఈ రోజుకూడా చూడవచ్చు. 11-50 a.m.

అప్పు తీసుకున్నప్పుడు భూములను తాకట్టు పెట్టినట్టు కాకుండా అమ్మి వేసినట్టు సేల్ డీడ్స్ ఎగ్జిక్యూట్ చేయించుకుంటున్నారు. బేనామీ ట్రాంజాక్షన్స్‌గా నడుపుతున్నారు. ఈ విధంగా ఋణం యిస్తూ, ఆస్తులను, పనిముట్లను ఇళ్ళను అమ్మివేసినట్టు వ్రాయించుకొంటున్నారు. ఈ విధంగా ఋణం తీసుకొని బేనామీ ట్రాన్‌జాక్షన్స్‌గా చేయడం వల్ల ఆస్థులను పోగొట్టుకున్నవారు గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది కనపడుతారు. ఇక ఈ ఋణాలలో మరొక విధమైన విధానం అవలంభిస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వం ఆలోచించాలి. 100 రూపాయల అప్పు తీసుకొనివుంటె మొత్తం రెండువందల రూపాయలవరకు చెల్లించనట్లయితే ఆ ఋణం మాఫీ కావాలని వుంది కాని ఒక 100 రూపాయలు అప్పు తీసుకొని వడ్డీతో సహా 200 రూపాయలు, 300 రూ.లు చెల్లించినా నాకూ ఇంకా ఋణగ్రస్థులుగా వున్న పరిస్థితి వుంది. 100 రూపాయలు అప్పు తీసుకున్నట్లయితే దానిమీద ఇంట్రెస్టు, ఆ ఇంట్రెస్టుమీద మళ్ళీ పీనల్ ఇంట్రెస్టు అని ఈ విధంగా వసూలు చేస్తే 100 రూపాయలకు 200, 300 రూపాయలు చెల్లించినప్పటికి ఋణగ్రస్థులుగానే గ్రామీణులు మిగిలివుంటున్నారు. కాబట్టి 100 రూ.లు అప్పు తీసుకొని మొత్తం 200 రూ.ల వరకు చెల్లించినట్లయితే ఆ ఋణం రద్దు చేయబడాలి.

(శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మీదేవి గారు అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఉదాహరణకు ప్రభుత్వం వద్ద నుంచి ఆయిల్ ఇంజన్సుకోసం లోన్స్ తీసుకున్నారు; తక్కావి లోన్సు తీసుకున్నారు. రెండువేల రూపాయల లోన్ తీసుకుంటే ఐదువేల రూపాయలు ఋణంగా చూపించి వసూలు చేస్తున్నారు. వడ్డీని అసలులో కలిపి, మళ్ళీ దానిపై పీనల్ ఇంట్రస్టు అని చెప్పి—ఈ విధంగా వసూలు చేయడం వల్ల అసలు ఏ ఉద్దేశంతోనైతే వాళ్ళకు బ్యాంక్‌లోన్సు, తక్కావి లోన్సు అని యిప్పిస్తున్నారో ఆ పర్పస్ కొరకు వుపయోగపడని పరిస్థితి వుంది. కాబట్టి పీనల్ ఇంట్రస్ట్ అనే విధానం తప్పు. అసలు ఇంట్రెస్టు అన్నదే భారంగా వున్నప్పుడు ఈ పీనల్ ఇంట్రెస్టు అంటె ఫరవాలేదుకాని గ్రామీణ ప్రాంతాలలోని బలహీన వర్గాలకు చెందిన ప్రజలపై, వ్యవసాయ కూలీలపై, కార్మికులపై బ్యాంకువాళ్ళు కాని, ప్రభుత్వం వాళ్ళు కాని, ప్రైవేటు వ్యక్తులు కాని ఈ పీనల్ ఇంట్రెస్టును విధించడం చాలా అన్యాయంగా వుంటుంది. కాబట్టి ఈ పీనల్ ఇంట్రెస్టు సూత్రాన్ని తీసివేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అంతే కాక మనీలెండర్స్ యాక్టు, ఎగ్రికల్చరల్ డెబ్టు రిలీఫ్ యాక్టు మొదలగువాటికి ఎమెండ్‌మెంట్స్ తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలను ఋణగ్రస్థులను చేసే విధానాన్ని అరికట్టవలసిన అవసరం వుంది. పేద వర్గాలను ఋణగ్రస్థులను చేసే బాధ్యత ప్రభుత్వానికి వుంటుంది కాబట్టి ఈ సూత్రీకరణననుసరించి ఇందులో సూచించిన కొన్ని లోన్సును రైటాఫ్ చేసి వారికి సహాయం చేసేందుకు మంత్రివర్యులు ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :—మేడమ్ చైర్మన్:

"This House recommends to the Government to take the following steps to eradicate rural indebtedness" ఈ తీర్మానంపైన మనం చర్చిస్తున్నాం. ఇక్కడ ఒక విషయాన్ని మనం గమనించాలి. రిజర్వు బ్యాంకు వాళ్ళ బుల్టిన్ ప్రకారం మన రాష్ట్రంలో వున్నటువంటి ఋణభారం 484 కోట్ల రూపాయలు. దేశం మొత్తంగా ఈ ఋణభారాన్ని తీసుకొన్నట్లయితే అది ఐదు, ఆరు వేల కోట్ల మధ్యలో వుంటుంది. అయితే ఇక్కడ ఒక విషయం మనం గమనలోకి తీసుకోవాలి. అదేమిటంటే ఎందుకు గ్రామీణ పేద ప్రజానీకంపై ఈ ఋణభారం పెరుగుతుంది? దీనికి కారణం ఏమిటి? ఆ కారణాల్లోకి పోకుండా ఈ సమస్యను పరిష్కారం చేయలేమని నేను మనవిచేస్తున్నాను. ఋణభారం పెరగడానికి కారణం ఏమిటంటే రైతు ఎంత కష్టపడి పండించినా ఆ పంటకు గిట్టుబాటు ధర లేదు. గిట్టుబాటు ధర లేక అతను పండించిన ఖర్చులు వెళ్ళక, కుటుంబ భారం తీరక అప్పులు పెరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటుధర లభించేట్లు చూడాలి. ఎందుకంటే ఇది రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే చేయలేని పని. కేంద్రంకూడా దీనికి తోడు కావాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఏకమై రైతు తెచ్చిన అప్పులు తీరడానికి వీలుగా ధరలను నిర్ధారణచేసి అతనికి గిట్టుబాటు ధర లభించేట్లు చేయాలి. గిట్టుబాటు ధర అంటే ఏమిటో నేను ఇక్కడ మనవి చేస్తున్నాను. రైతు ఉత్పత్తి చేసే పంటకు అయ్యే ఖర్చులు ఒక భాగం, ఆ తర్వాత కుటుంబానికి అయ్యే ఖర్చులు రెండవ భాగం, అతను తెచ్చిన అప్పులు మూడవభాగం, అట్లానే మళ్ళీ కొత్త పంటకు పెట్టుబడి అవసరం కాబట్టి అతను తెచ్చిన అప్పులుకూడా ఈ విధంగా మూడు అంశాలతో కూడుకొన్నటువంటిదే గిట్టుబాటు ధర ఈ విధంగా గిట్టుబాటు ధరను ప్రభుత్వం నిర్ణయం చేయలేక రైతులయొక్క అప్పుల విషయం పరిష్కారం చేయడం దుస్సాధ్యమని నేను మనవి చేస్తున్నాను. గతంలో ఒకసారి రాజాజీ ప్రభుత్వం వున్నప్పుడు ఇలాగే గ్రామీణ ఋణభారం పెరిగిపోయింది. దానిని తొలగించడానికి గాను వారు 1937 లో రైతు ఋణ విమోచన చట్టం తీసుకువచ్చి ఋణాలను ఒక మేరకు తీసివేయడం, ఆ తర్వాత వున్నటువంటి అప్పులకు వరకు ఏడు అడాలచొప్పున ఇంట్రెస్టు నిర్ధారణ చేయడం జరిగింది. కాబట్టి ఆ విధంగానే ఇప్పుడు గ్రామ సీమలలో పెరిగిన ఋణ భారాన్ని తొలగించాలంటే మొట్టమొదటగా గిట్టుబాటు ధర యివ్వాలి. అది సాధ్యం కాదు. కాబట్టి అల్టర్నేటివ్‌గా యిత వరకు పేరుకొని పోయిన అప్పులు ఏవైతే ఉన్నాయో వాటిని స్లయిస్ డౌన్ చేయాలి. 50 వంతులు స్లయిస్ డౌన్ చేస్తారో ఎంతకు పైన చేస్తారో అది ఆలోచన చేసుకొని ఋణ భారాన్ని తగ్గించుకొనే కార్యక్రమం తీసుకోవాలి. అందరి మీద ఋణభారాన్ని తొలగించమంటారా అని అడగవచ్చు. అది నాభావన కాదు. అగ్రికల్చర్ లేబర్; మార్జినల్ పెజంట్, స్మాల్ పెజంట్ మిడిల్ పెజట్ 15 ఎకరాల వరకు ఉన్నవారు ఆర్టిజాన్స్ వీరిపైన తప్పనిసరిగా ఋణ భారాన్ని తొలగించి వేయాలి. అది తగ్గించకుండా ఈ ఋణం పోదు. ఈ ఋణం పోను పోను పాపం

పెరిగినట్లుగా చాల పెద్ద భారంగా తయారై ఉన్నది కాస్త అమ్ముకొని ఆఖరుకు పేదలుగా తయారయ్యే దానికి దారి తీస్తున్నది. ఋణ భారాన్ని తీర్చడానికి
12-00 noon 5 ఎకరాలు అమ్మేయాలి. అమ్మేస్తే వ్యవసాయ కూలి అవుతాడు. మార్జినల్ ఫార్మర్ రెండున్నర ఎకరాలు అమ్మితే వ్యవసాయ కూలి అవుతాడు. ఈ ఋణ భారం వివిధ తరగతి రైతాంగాన్ని ఏ వైపుకు తీసుకుపోతున్నది. అంటే వారికి ఉన్నటువంటి ఆస్తిని అంతా పోగొట్టుకొని వ్యవసాయ కార్మికులుగా మారి పట్టణాలలో పని చేసే చిన్న చిన్న కార్మికులుగాను, హోటళ్ళలో పని చేసే కార్మికులుగాను తయారయ్యేందుకు దారి తీసే పరిస్థితికి ఈ ఋణ భారం నెట్టుతుంది. దీనిని ప్రభుత్వం గమనించాలి. దీనిని గమనించకుండా ఏమి ఫరవాలేదు అని ఉదాసీన వైఖరితో ఉన్నట్లయితే రైతాంగాన్ని దెబ్బతీసేటటు వంటిదిగా వున్నది. మధ్య తరగతి రైతాంగం అప్పును పరిష్కారం చేసుకొని వ్యవసాయానికి పెట్టుబడి కావాలి పెట్టుబడి పెట్టుకోడానికి మరల అమ్మాలి. పెట్టుబడి తీరక కుటుంబ ఖర్చులు పెరిగిన సదర్భంలో మధ్య తరగతి రైతు చిన్న తరగతి రైతుగా మారి ఆ తరువాత వ్యవసాయ కూలిగా మారి పోయే పరిస్థితి వున్నది. ఈ క్రమం పెట్టుబడిదారీ వ్యవసాయ క్రమం. ఈ పెట్టుబడి దారీ వ్యవసాయ క్రమంలో చిన్న రైతు మధ్య తరగతి రైతు మిగిలే పరిస్థితిలో లేదు. అమెరికాలో 30 లక్షల రూపాయలు తక్కువగా విలువ చేసే ఆస్థి ఉన్న వాడు మిగలడు. వాడు అంతా తిరిగి పోతాడు, ఆ పై రైతు మిగులుతాడు. ఆ క్రమానికి మన దేశంలో దారి తీస్తుంది. ఇట్లాంటి పరిస్థితి వ్యవసాయ రంగంలో రానీయకూడదు అని మనవి చేస్తున్నాను. మన ప్రక్కన మద్రాసు రాష్ట్రం వున్నది. ఆ మద్రాసు రాష్ట్రంలో 40 కోట్ల రూపాయల ఋణాన్ని తొలగించి వేశారు. తీసి వేశారు, అయినా యింకా రైతులు పోరాడుతున్నారు. మన రాష్ట్రంలో వాస్తవంగా రైతులు చాల మంది వారు అని చెప్పుకోవాలి. మద్రాసులో జరుగుతున్న పోరాట వెల్లువలో వీరు ఒక భాగంగా తయారు కాలేదు. అయితే తయారు అవుతారు. ఈ విధంగా ఋణ భారం పెరిగితే ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక, వారు ఎంత కష్టించి పనిచేసినా కష్టం వారికి దక్కకుండా రైతుల ఋణ భారం పెరిగిపోయి తట్టుకోలేక మద్రాసు రైతాంగం మాదిరిగా మన రాష్ట్ర రైతాంగం తయారు అవుతారనే దానిలో సందేహం లేదు బ్యాంక్ నుంచి ఋణాలు రైతులకు యిస్తున్నాము. వాటిని తీర్చకుంటే ఎలాఅంటున్నారు? జాతీయ ఆదాయంలో నూటికి 48 వంతులు వ్యవసాయ రంగం నుంచి వస్తున్నది. ఈ ఆదాయాన్ని పోగొట్టుకుంటారా? ఋణ భారాన్ని పెంచి ఉత్పత్తులు తగ్గించి ఆ విధంగా దేశం మొత్తంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకొని పోయే పరిస్థితులకు దారి తీస్తారా? సూపర్ ఇన్‌కం టాక్స్ వున్నది పెద్ద పెద్ద వారు ఉన్నారు. వారి మీద సూపర్ ఇన్‌కం టాక్సు రద్దు చేశాము. రైతు పైన ఉత్పత్తి చేసే ఉత్పత్తి ప్రభావం పైన, నూటికి 48 వంతులు జాతీయాదాయం యిచ్చే రైతుకు ఉన్నటువంటి ఋణ భారాన్ని తొలగించి వేయాలి. అది తొలగించిన నాడే రైతు ఎక్కువగా ఉత్పత్తి చేస్తాడు. ఉత్పత్తి చేసిన తరువాత మార్కెట్‌లో కొనేదానికి వీలు ఉంటుంది. మన

రాష్ట్రంలో ఉండే వ్యవసాయం మూడు పువ్వులు, ఆరు కాయలుగా ముందుకు పోవాలంటే మార్జినల్ ఫార్మర్స్, స్మాల్ ఫార్మర్స్, అగ్రికల్చర్ లేబర్, ఆర్టిజాన్స్‌కు వీరికి ఋణ భారం తొలగించి, ఆ పై వారికి నూటికి 50 వంతులు తగ్గించి ఆ విధంగా ముందుకు తీసుకుపోవాలి. తాత్కాలికంగా బ్యాంకుల నుంచి తీసుకు వచ్చిన దానిని తీర్చ లేకపోయినా లాంగ్ రన్‌లో రైతుకు సహాయం చేసిన వాళ్ళం అవుతాము. రాష్ట్రంలో ఉత్పత్తి పెరుగుతుంది. ఏదైతే మినహాయి పు చేశారో అంతకంటె ఎక్కువగా ఉత్పత్తి పెరిగి అంతకంటె ఎక్కువగా సంపదను పెంచేదానికి వీలు ఉంటుంది. దానిని కూడ దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. రైతు ఏమి అపరాధం చేసినాడు అని అపరాధపు వడ్డీ తనకు, దేశానికి పండిస్తున్నాడు. దేశానికి తనకు పండించే రైతు తనకు గిట్టుబాటు కాని పరిస్థితిలో అప్పు తీసుకుంటే తీర్చకపోతే అపరాధపు వడ్డీ అపరాధం చేశాడా రైతు? అపరాధపు-వడ్డీవేసి వాస్తవంగా అపరాధం చేసినది ఈ ప్రభుత్వం. దానిని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. 1937 లో ఏ విధంగా ఋణవిమోచన చట్టం ద్వారా తీసివేసి వ్యవసాయానికి సహాయ పడ్డారో అదే రీతిలో ఋణ భారం తీసివేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. డిఫరెన్షియల్ రేట్ ఆఫ్ యింటరెస్టు 4 పర్సంట్ యివ్వవచ్చునని చెప్పారు. ఆరు శాతం అని చెప్పారు. ఆ పైన వారికి 9 శాతం అని చెప్పారు.

(కోరం బెల్)

అక్కడ మనం కూర్చుంటున్నాము. అందరము రైతు బిడ్డలమే అంటున్నాము. రైతు బిడ్డలుగా ఉపన్యాసాలు చేస్తున్నాము వాస్తవంగా వ్యవసాయం దెబ్బ తింటూ ఉంటే మనం వారి ప్రతినిధులుగా అధికారంలో ఉండి వారిని ఏ విధంగా ఆదుకుంటున్నాము? వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నాము, వ్యవసాయక రాష్ట్రానికి సంపదను పెంచే ఆలోచన ఉండాలి. అన్నప్పుడు పెట్టుబడిదారీ విధానంలో ఆలోచన చేసి రైతును ఆలోచన చేయకపోతే లాభం లేదని హెచ్చరికగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఋణం అనేది చాల ప్రమాదమైనది ఇప్పటికి సమాజంలో నూటికి 48 వంతులు దారిద్ర్య రేఖకు క్రిందుగా ఉన్నారు. ఈ ఋణం పెరగడంలో యింకా దారిద్ర్య రేఖకు క్రిందుగా ఉన్నటువంటి చేతి వృత్తుల వారు వ్యవసాయ కూలీలు పేదవర్గాన్ని యింకా దారిద్ర్య రేఖకు క్రిందకు తీసు వచ్చి దేశ మొత్తం దరిద్రం వైపుకు తీసుకుని వెళ్ళిన వారం అవుతాము. ఈ ప్రమాదాన్ని గుర్తు ఎరిగి 40 కోట్ల రూపాయలు మద్రాసు వారు ఋణ విమోచన చట్టం తీసుకువచ్చారు మనం అంతకంటే తగ్గకుండా వారి కంటె ఎక్కువగా ఋణ విమోచనం చేసి సర్దుబాటు కార్యక్రమాలు అఖిల పక్షంగా మనం కూర్చుని ఆలోచన చేద్దాము. గిట్టుబాటు కాని క్షమతాల పైన ఋణ భారం తొలగించి వ్యవసాయానికి తోడ్పడాలి అని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా, వ్యవసాయ దారుని రుణ విముక్తుణ్ణి చేయ్యాలనే విషయం అపోజిషన్ వారు చెప్పి

నప్పటికి, యిది అందరూ అంగీకరించవలసిన విషయమని, యిది చాలా ప్రధానమైన విషయమని నేను కూడ మనవిజేస్తున్నాను. ఈ వ్యావసాయిక ఋణం వ్యవసాయదారుని నెత్తిపై కూర్చుని ఎంతకాలం నుంచి వున్నదో చెప్పలేము.
12-10 p.m. వంశపారంపర్యంగా, అనంతంగా, తీర్చలేని బరువుగా, తెంపులేని బరువుగా వున్నది; ఎంత ప్రయత్నం చేసినా యీ బరువు దిగడం లేదు, పెరుగుతున్నది తప్పితే తగ్గడం లేదు. తరుగుతుందని ఆశ కూడా కనబడడం లేదు వ్యవసాయదారుడు ఇంత బరువుతో మూలుగుతూ కూడ మనకు తిండి పెడుతున్నాడు. ధర్మకర్తగా, దానకర్తగా, సహజంగా మంచివాడు కాబట్టి భూమిని పెకలించి రెక్కలు ముక్కలు చేసుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అటువంటి అన్నదాతకు ఎల్లకాలమూ ఋణము, కట్టుకోడానికి బట్టలేదు, తినడానికి తిండి లేదు. మజ్జిగ, పెరుగు కూడ త్రాగడానికి లేని యీ వ్యవసాయదారుడి పరిస్థితి ఏ విధంగా యింకా దిగజారిపోతున్నదో ఒకసారి గమనించండి. అగ్రికల్చరల్ కమిషన్స్ ఎన్నో వేశారు; ఇన్‌డెటెడ్‌నెస్ చూడడానికి, రిజర్వు బ్యాంకు కమిషన్ వేశారు. ప్రభుత్వం వారు ఎన్నో కమిషన్స్ వేశారు. వీటన్నింటి ఫలితమేమిటి? వ్యవసాయదారుడు భరించలేని ఋణగ్రస్థుడు అయివున్నారు అని వీటన్నింటివల్లా స్పష్టంగా తెలుస్తున్నది. ఎన్ని ఋణాలో, ఏ గ్రామానికి పోయి చూసినా, నేను రెవిన్యూ మినిస్టరు గారికి చెప్పవలసిన పనిలేదు. ఆయన కూడా వ్యవసాయదారుడే. ఆయనా కార్యకర్తే. ఆయనకు తెలియదనే సాహసం చెయ్యను, కాని పరిస్థితిని మాత్రం గమనించాలని మనవిజేస్తున్నాను కో-ఆపరేటివ్ లోన్స్; తక్కావి లోన్స్, డిస్ట్రెస్డు లోన్స్, ఎల్.ఎం.బి కమర్షియల్ బ్యాంక్ లోన్స్, లాండ్ రెవిన్యూ ఎరియర్స్, ఎలక్ట్రిసిటీ ఎరియర్స్ అన్నిరకాల పనులకు సంబంధించిన ఎరియర్సు వున్నాయి. వీటన్నింటినీ మూటగట్టి, మొయ్యలేని యీ బరువంతా వ్యవసాయదారుడిపై వేసి, వాడి నడుం విరగ్గొట్టి, వాడ కాళ్లూ చేతులూ మెలిబెట్టి నువ్వు పండించి మాకు అన్నం పెట్టు, మేము దేశాన్ని ఏలతాం అనడం అన్యాయం, సమాజంలో రావలసిన మార్పుల గురించి మిత్రులు, వీరులు అనేకమంది మాట్లాడి వున్నారు. ఇది రావలసిన విప్లవం, వ్యవసాయ విప్లవం, మన మిత్రులు చెబుతూ వుంటారు-బూర్జువా, భూస్వామి అని యిటువంటి బూజుపట్టిన పదాలు పాడుతూ వుంటారు. ఇంక ఎక్కడ వున్నాడు భూస్వామి? 1958 నుంచి ఎన్నెనో సీలింగు యాక్టుస్, అమెండుమెంట్సు తీసుకొచ్చి, చివరికి అయిదుగురితో గల కుటుంబంలో 10 స్టాండర్డు హెక్టర్స్ కంటె వుండకూడదనడం జరిగింది, ఇదంతా వారు మరచిపోతారు. వారు చెప్పేది అంతా బాగానే వుంటుందిగాని, పాత పదజాలం తిరిగి తీసుకువస్తూ వుంటారు. భూస్వామి, కాపిటలిస్టు, అగ్రికల్చర్ కాపిటలిస్టు యింతా ఎక్కడ వుంది? ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రాష్ట్రం అయినప్పటికి, యీ రాష్ట్రంలో కూడ యంత్రాలు వుపయోగించి వ్యవసాయం చేసే పరిస్థితి వుందా? అందుచేత, భూస్వాములు అనేవారు ఇప్పుడు లేరు. ఆ విషయం మరచిపోవాలి. జీవితం గడపలేని వ్యవసాయదారులతో నిండివుంది. అగ్రికల్చర్ సీలింగ్సు యాక్టు పాస్ చేసేటప్పుడు మేము ఇతర ఆదాయాలపై కూడ సీలింగ్సు పెట్టబోతున్నామని

చెప్పారు. కాని, వీడి నెత్తిపై వేసి, సంతోషంగా కూర్చున్నారు. ఇతర ఆదాయాల గురించి ఎందుకు చేయ్యలేదు? వ్యవసాయదారుడిపై భరించలేని భారం వుంది, ధైర్యంచేసి యీ భారాన్ని దించడానికి అవసరమైన చర్యలు తీసుకోలేమా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఎందుకు చెయ్యలేము? త్వరలోనే ఇందుకు అవసరమైన కార్యక్రమాన్ని చేపట్టాలని నేను నా మిత్రులయిన మంత్రివర్గాన్ని కోరుతున్నాను.

ఇంక, యీ రుణం సంగతి చూస్తే, అతను తీరుస్తాడనుకోవడం పొరబాటు, మరో వంద సంవత్సరాలలో కూడ తీర్చే అవకాశం లేదు. ఎక్కడయినా, ఏదైనా యిస్తున్నాడు అంటే, ఎవరో జప్తుకు వెళ్లాలి. మా తహసిల్దారు గారు చెప్పారు—బోయి వాడి ఇంట్లో ఏ వస్తూవూ కాదు, ఎడ్లను, పశువులను గనుక జప్తుచేస్తే అవి వాడికి ప్రాణప్రదం కాబట్టి, వాటిని తీసుకుపోయి నా ఆఫీసులో కడితే, వాడు పెళ్లాం మెళ్లో పుస్తె యినా తాకట్టుపెట్టి కడతాడు అని. కలెక్టరుగారు వారికి ఆ విధంగా యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారట. ఈవిధంగా యిటువంటి సందర్భాలలో తలవొగ్గి, భూమిని తణఖా పెట్టి, వంశపారంపర్యంగా వుండే ముక్కు, చెవి కమ్మలు తణఖా పెట్టి తీర్చడానికి ప్రయత్నిస్తున్నాడు; ఇక్కడ తీరిస్తే మరో దగ్గర రుణం చేస్తున్నాడు, వ్యవసాయదారుడి బరువు ఏమాత్రం తగ్గలేదు. ఆనాడు, 1937 లో ఫస్ట్ గవర్నమెంట్ ఆఫ్ ది కాంగ్రెస్‌లో సి. రాజగోపాలాచారి గారు అగ్రికల్చర్ ఇన్ డెటెడ్ నెస్ యాక్టు పాస్ చేశారు. అప్పుడు 6 పర్సెంట్ యింటరెస్టు అన్నారు. ఈనాడు బ్యాంకుల్ ఇంటరెస్టు 18 పర్సెంట్, కోఆపరేటివ్ బ్యాంకు ఇంటరెస్టు 15 పర్సెంట్, 15 పర్సెంట్ నేను కూడ చెల్లించాను. షార్ట్ టర్మ్ లోన్ అంటారు, మూడు నెలల టైము యిస్తారు; అప్పట్లోగా చెల్లించకపోతే అది పెరిగిపోతుంది. అది చెల్లించగల శక్తి ఎక్కడ వుంటుంది? అందువలన, అది పీనల్ ఇంటరెస్టు అయిపోతున్నది. ఈ విధంగా వెయ్యి రులు యిచ్చింది పదిహేను వేల వరకు అయిపోతూ వుంటుంది. రాజగోపాలాచారి గారు వెయ్యి రు. లు రుణం వుంటే రెండు వేలు చెల్లించివుంటే వడ్డీగానీ, పీనల్ యింటరెస్టుగాని ఆ రుణం పోతుంది అన్నారు. అది ప్రైవేట్ పర్సన్‌కు లిమిట్ చేశారు. ప్రైవేట్ పర్సన్‌కు లిమిట్ చేయడమెందుకు? అది ప్రభుత్వానికి కూడ ఎందుకు వర్తించకూడదు? ప్రభుత్వం యింకా ఉదారంగా, ధర్మకర్త, అన్నదాత అయిన వ్యవసాయదారుడి విషయంలో, మనకు అన్నంపెట్టి అన్ని సుఖాలూ యిస్తున్న వీరి విషయంలో ఎందుకు ఔదార్యం చూపించకూడదు? పాడు సమాజానికి యింతసేవ చేస్తున్నప్పుడు ప్రభుత్వం యీ మాత్రం చేయడం న్యాయమని చెబుతున్నాను. అందరూ ఏకీభవిస్తున్నప్పుడు, మనం కూడ ఈవితో అంగీకరించి యీ కార్యక్రమం చేయవలసినదిగా నేను మనవిజేస్తున్నాను.

వ్యవసాయదారుడి పరిస్థితి పావర్టి లైనుకు పోయినది. కనీసం బంట్రోతు జీవితమైనా యీనాడు వ్యవసాయదారుడికి వుందా? హోటల్ వర్కరుకు 150–250 వరకు యిస్తుంటే మన ఎం. ఎల్. ఎస్ క్వార్టర్సులో తెలుపులు కొట్టే కార్యక్రమం వారు చెయ్యడానికి దిగితే, అంతకంటే వ్యవసాయదారుడి జీవన

ప్రమాణం ఎక్కువ వుందా ? లేదు అగ్రికల్చరల్ లేబర్‌కు మినిమమ్ వేజ్ ఆరు రూ. లు అన్నాం వ్యవసాయదారుడి పరిస్థితి అంతకంటే
12-20 p.m. చాలా ఘోరంగా వున్నదని మనవి చేస్తున్నాను. రోజుకు రు. 6 ల కంటె ఎక్కువ వస్తుందే హోటలు వర్కర్లు కూడా డిమాండు చేయగలుగుతున్నారు. వ్యవసాయదారుని కోరిక ధర్మం అవునా కాదా? ఎంత కాలం అతనిని అణచివేస్తారు? ఎంత కాలం సమాజాన్ని ఇట్లా నడుపుతారు? ఇదే విధంగా మనం సమాజంలో ధర్మం నెరవేరుస్తున్నామని అనుకోగలమా? ఆత్మ సంతృప్తికైనా చేయాలి కదా ప్రభుత్వ నిధుల మూలంగా బలహీన వర్గాలకు సహాయం చేయాలని చెబుతున్నాం ఈ వర్గానికి ఎందుచేత చేయకూడదు? ఆంధ్ర ప్రదేశ్‌లో 400 కోట్లు ఉంది అన్నారు. దానిని పూర్తిగా ఎబాలిష్ చేయండి. మీ కొంప ఏమి మునిగిపోయింది? వారి ధనం తీసుకుని వారి శ్రమ తీసుకుని అందరం అనుభవిస్తున్న సమయంలో 400 కోట్లు అనగా ఎంత? నాగార్జునసాగరు డీప్ కట్ లోనో స్ట్రెయిట్ కట్ లోనో పోయింది ఎంతో ఉంది. ఆడ్వాన్సుగా ఇచ్చిన వస్సుంచేజీలు ఉన్నాయి ఈ పాటి వ్యవసాయదారులకు చేస్తే ఏమి పోయింది? గుండె మీద చేయి వేసుకుని చెప్పండి. వారి సానుభూతిని విశ్వాసాన్ని పొందండి. ఆ విధంగా చేసినప్పుడు అటు వైపున ఉన్న మిత్రులు తమకు అగ్రికల్చరిస్టుల సానుభూతి ఉందని అనుకోలేకుండా చేయగలమని చెబుతున్నారు. వ్యవసాయదారులకు రాబడి తక్కువ, ఖర్చు ఎక్కువ కనీసం గుమాస్తాకు వచ్చేపాటి ఐనా అతనికి వచ్చేట్లు చేయండి ఎల్ డిసి మాత్రం చేయడం వ్యవసాయదారుడు? వానికి రు. 600 లు ఇస్తున్నారు. వెయ్యి రూపాయల వరకు పోతుంది సెలవులు మొదలైనవి తీసివేస్తే రోజుకు రు. 50లు అవుతుంది. వ్యవసాయదారునికి రు. 6 లు గిడితే ఏమి ధర్మం? ఎందుకు ధైర్యం చాలదు, ఎందుకు పిరికితనం అతనికి సహాయం చేయడానికి? అమరనాథరెడ్డిగారు కాని చెన్నారెడ్డిగారు కాని అందరూ వ్యవసాయ సమాజానికి చెందిన వారే. రంగా గారు రైతులకు గిట్టుబాటు ధర అనేసరికి పట్టణాలలో పెద్ద గొడవ ప్రారంభమైనది. ఇప్పుడు ఆ రోజులు పోయాయి, వ్యవసాయ వర్గంలో చైతన్యం వచ్చింది. నేను నాలుగు సార్లు శాసన సభకు పోటీ చేసి ఓడిపోయాను నా అంతగా ఎన్నికలలో ఓడిపోయిన వారు భారతదేశంలో ఎవరూ ఉండరు అనుకుంటాను. ఐనప్పటికి రాజకీయ రంగంలో బ్రతికి ఉన్నానంటే ఆ వర్గం మీద ఉండే విశ్వాసంతో ఉన్నాను. వారి ధర్మం మీద విశ్వాసంతో ఉన్నాను. వారికి ధర్మం చేస్తే ఎదురు లేదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య (గూటి):— అధ్యక్షా, ఈనాడు సభ ముందున్న అనధికార తీర్మానంపై నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. వాటిని సభ ముందు పెడతాను. యాక్టు 7 ఆఫ్ 1977 అని ఒక చట్టం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా చేసారు. వ్యవసాయదారునికి ఉన్న అన్ని రకాల అప్పును రైట్ ఆఫ్ చేయడానికి తెచ్చిన చట్టం అది. ఐతే బాంకు నుంచి కాని సొసైటీ నుంచి కాని ప్రభుత్వం నుంచి కాని అప్పు తీసుకుని ఉన్నట్లయితే ఆ అప్పుకు ఈ చట్టం వర్తించదు. ఆ అప్పును చెల్లించవలసే ఉంటుంది. ప్రవేటు

ఇండివిడ్యుయల్ నుంచి అప్పు తీసుకుని ఉంటే అది కంప్లీట్‌గా ఆ చట్టం క్రింద మాఫీ ఐపోతుంది. ప్రస్తుతం సభ ముందున్న అనధికార తీర్మానంలో ఏమి ఉందంటే-

This House recommends to the Government to write off all loan arrears to be paid by agriculture labourers, rural poor, artisans and the marginal farmers,

అంటే ప్రభుత్వం కాని బాంకులు కాని సొసైటీలు కాని ఏమైనా రుణాలు ఇచ్చి ఉంటే అవి కూడా దీని క్రింద మాఫీ ఐపోతాయి. కొన్ని కలను లిమిట్ అంటూ ఉండాలని నా అభిప్రాయం. అప్పు తీసుకున్న వ్యక్తి అసలుతో సమానంగా వడ్డీ రూపంగా చెల్లించి-ఉంటే అసలు, దానితో సమానంగా వడ్డి చెల్లించి ఉంటే అటువంటి దానిని రైట్ ఆఫ్ చేయవచ్చును. అసలు ఏమీ చెల్లించకుండా వడ్డి క్రింద ఏమీ చెల్లించకుండా చట్టాని ఉపయోగించుకుని చిన్న ఫార్మర్సు డిఫినిషను క్రింద వచ్చేట్లు చేసుకుని రుణాలను కాన్సిలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. రెండెకరాల భూమి ఉంటే చిన్న ఫార్మరు క్రింద రుణ విముక్తుడు అవుతాడు కనుక ఆరెకరాలున్న వారు పార్టిషన్లు చేసుకుని రుణం నుంచి తప్పించుకుందుకు చూస్తున్నారు. ఇప్పుడు ఈ తీర్మానం క్రింద బాంకునుంచి తీసుకున్నప్పటికి సొసైటీలనుంచి తీసుకున్నప్పటికి ప్రభుత్వం నుంచి తీసుకున్నప్పటికి చిన్న ఫార్మరు కాని ఆర్టిజాన్ కాని ఐనట్లయితే అసలు వడ్డి ఏమీ చెల్లించకుండా పోయే పరిస్థితి వస్తుంది. ఇది చాలా చిత్రమైన పరిస్థితి. సమాజం నడవాలంటే అసలును ఏ పరిస్థితులలోను కాన్సిలు చేయకూడదు ఎవరో చిన్నవాడు బాంకు నుంచి అప్పు తెచ్చి ఏ రెండు వందల రూపాయిలో ఆర్టిజాన్‌కో ఫార్మరుకో ఇస్తే అసలు కూడా కోల్పోయే పరిస్థితి వచ్చి అతడు మాత్రం బాంకుకు కట్టవలసి ఉంటుంది. ఎట్టి పరిస్థితులలోనైనా అసలు ఇచ్చేట్లు ప్రయత్నం చేయాలి. లేకపోతే వ్యాపారం చేసుకునేవాడు బాధపడతాడు. ఈ నాడు గ్రామాలలో ఉన్న పరిస్థితి ఏమిటి? ఎవరికి అప్పు పుట్టడం లేదు. మనం చేస్తున్న చట్టాలు, ప్రకటనలు ఫలితం ఏ విధంగా ఉందంటే గ్రామాలలో ఏ శుభ కార్యానికి వంద రూపాయలు కావాలన్నా ఎవరూ ఇవ్వరు. ఏ కష్టం వచ్చినా రు. 50 లు అప్పు పుట్టదు. అప్పు యిస్తే వస్తుందనే నమ్మకం లేదు. ప్రభుత్వం కావలసినవారికి అందరికి అప్పులు ఇవ్వడంలేదు. సొసయిటీలు ఇవ్వడంలేదు. బాంకులు ఇవ్వడం లేదు ఎవరైనా ప్రయివేటు ఇండివిడ్యువల్ కాస్తో కూస్తో వున్నవాడు ఇదివరకు అప్పు పెట్టేవాడు. ఈ చట్టం వచ్చిన తరువాత అతడుకూడా ఇవ్వడు. అసలు ప్రిన్సిపల్ రాదని భయం. అందువల్ల నేను సూచించేది ఏమిటంటే—ప్రతి అప్పును కాన్సిలు చేయాలనే పద్ధతిలో కాకుండా ఒక కమిటీని తాలూకా లెవెలులో ఏర్పాటు చేసి ఏ సందర్భాలలో అసలు, అసలుతో సమానంగా వడ్డీ చెల్లించడం జరిగిందో అటువంటి అప్పులను రద్దు చేసేట్లు చేస్తే బాగుంటుంది. ఆ అప్పులు బాంకులు ఇచ్చినా, సొసయిటీలు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చినా, ప్రయివేటు ఇండివిడ్యుయల్ ఇచ్చినా ఈ పద్ధతి అనుసరిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

401, 500 కోట్లు రైట్ ఆఫ్ చేస్తే మరల ప్రభుత్వాలు నశవాలికదా, మరల ఋణాలు ఇవ్వాలికదా. ఋణాలు ఇవ్వక తప్పదు, వసూలు చేయక తప్పదు. ఇక ఋణాలిచ్చే కార్యక్రమం పూర్తిగా మానివేసే రద్దు చేసే విషయం ఆలోచించవచ్చు. ఏదయినా సమంజసంగా వుండాలంటే అసలు, అసలుకంటే వడ్డీ ఎక్కువగా వసూలు చేసిన ఋణాలన్నింటినీ పూర్తిగా రైట్ ఆఫ్ చేయడానికి సదుపాయం వుండాలి. యాక్ట్ 7 ఆఫ్ 1977 వచ్చిన తరువాత లక్షల రూపాయలతో ఆకుల వ్యాపారం చేసేవాడుకూడా ఆర్టిజాన్ అంటున్నాడు.

12-30 p.m. చు సేదానికి విస్తరాకుల వ్యాపారం చిన్న విషయమే కాని లక్షల రూపాయల వ్యాపారము చేసేవారు వున్నారు. వీరు స్మాల్ ఆర్టిజాన్ అని కోర్టుకు వెడితే వాడు స్మాల్ ఆర్టిజన్ అని కోర్టు చెప్పిన విషయం వుంది పెయింటర్స్ లక్షలకొలది వ్యాపారం చేసి ఈ చట్టంక్రింద అప్పులు ఎగురకొడుతున్నారు. ఎవరికయితే సహాయం చేయాలో వారికి లేకుండా పోతున్నది స్తోమతు వున్నవారు ఈ లెకూనా ఆధారంగా బాగుపడుతున్నారు. పేదవారు బాధపడకూడదు. అసలు ముట్టిన తరువాత అప్పు బాకీని ఎట్టి పరిస్థితులలోను వసూలు చేయకూడదు ఒక రెప్యూకమిటీని వేసి వారు రైట్ ఆఫ్ అంటే రైట్ ఆఫ్ చేసే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడుమోలు) :— అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాలవల్ల వచ్చిన నష్టముతో గ్రామీణ ప్రాంతాలోని పేద ప్రజలు ఋణ భారముతో ఎంతో బాధపడుతున్నారు తమ పిల్లలను చదివించుకొనలేక నికృష్ట మయిన జీవితాలను గడుపుతున్నారు. వ్యవసాయానికి కావలసిన పెట్టుబడి పెట్టు కొనలేక, కావలసిన పనిముట్లను కొనుక్కొనలేక బాధపడతున్నారు కనుక వారి పైన ఋణభారాన్ని పూర్తిగా తగ్గించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :— అధ్యక్షా, ప్రభుత్వాలు మారుతున్నాయి కాని ప్రజల ఇబ్బందులు మారడంలేదు. ఓంకార్ గారు తీర్మానంలో ప్రతిపాదించినదే కాకుండా మొత్తము రద్దు చేయవలసిన అవసరం వుంది. 1953-54 లో బూర్గుల రామకృష్ణా రావుగారి గవర్నమెంటు ఒక్కసారి ప్రభుత్వమిచ్చిన అన్ని ఋణాలను మాఫీ చేశారు. వెంగళరావుగారి ప్రభుత్వం వచ్చింది. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం వచ్చింది. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నప్పటికి ప్రజల ఋణభారము తగ్గడంలేదు. దాని పెర్సంటేజీ పెరిగింది. ప్రైవేటు వడ్డీవ్యాపారుల దగ్గర వున్న ఋణభారం తగ్గినది కాని ప్రభుత్వం దగ్గర వున్న ఋణభారం తగ్గలేదు. ఎమర్జెన్సీ టైములో మారిటోరియం డిక్లేర్ చేశారు. కేవలం వాయిదా వేశారు. ప్రభుత్వ అప్పులకు వాయిదా వేయలేదు. ప్రభుత్వం రకరకాల ఏజెన్సీలద్వారా రైతులకు అప్పులు ఇస్తున్నది. రైతుకు పంట చేతికి రాగానే అప్పులు తీర్చడానికి ప్రయత్నం చేస్తాడు. కాని 3, 5 ఎకరాల లోపు వున్న రైతులు డబ్బు కట్టలేకపోతున్నాడు. పేదవారు లక్షల రూపాయలు సహకార సంఘాలకు బాకీ వున్నారు. దాన్నిగురించి ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. అమరనాథరెడ్డిగారు వచ్చిన తరువాత 3 సార్లు పీనల్ ఇంట్రెస్ట్

రద్దు చేసినందుకు వారిని అభినందించక తప్పదు. కాని ఎల్.ఎం.బి.లు ఆటోనమస్ బాడీలు. వారు పీనల్ ఇంట్రెస్ట్ వసూలు చేశారు. వారి ఖాతా జమ అయినది. అసలు క్రింద, మామూలు వడ్డీక్రింద పరిగణించము అంటున్నారు. దానికి ప్రత్యేకముగా ఆదేశాలు యివ్వాలని మనవి చేస్తున్నాను. ఇక ఐ.ఏం.యస్. లోన్స్ యిస్తారు. భూమి అభివృద్ధి బ్యాంక్ యిస్తుంది కమర్షియల్ బ్యాంక్స్ ఇస్తాయి. ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతులు ఎన్ని అప్పులు తీసుకొన్నా పెట్టిన పెట్టుబడి రాక బాధపడుతున్నాడు. అప్పు తరువాత తీరుస్తాను అంటే సాహుకారు కొంత కాలం ఆగుతాడు కాని ప్రభుత్వం పీనల్ ఇంటెరెస్ట్సు విధిస్తారు రూ. 4000 లు అప్పు తీసుకొంటే వడ్డీ 6 వేలు అవుతుంది. పేద కోసము వున్నామనే ప్రభుత్వం పేదలపైన వున్న ఋణభారాన్ని మాఫీ చేయడానికి ప్రయత్నం చేయాలి. ఋణ భారముతో రైతు కృంగిపోతున్నాడు. పండించిన పంటకు ధర లేక ఇంకొక బ్యాంక్ నుంచి అప్పు తీసుకొంటున్నాడు. ఏ 2 వేలో లిమిట్ పెట్టి వాటిని రద్దు చేయాలి. సూపర్ బజారులు పెట్టారు. నష్టం వచ్చింది. ఎక్కడనుంచి వసూలు చేస్తున్నారు? సి. సి బ్యాంక్స్ ప్రెసిడెంట్లు డబ్బు తింటే ఏమి చేస్తున్నారు? రైతులనుంచి వసూలు చేయడానికి వాని ఎడ్లను జప్తు చేస్తున్నారు. తలుపులు జప్తు చేస్తున్నారు. గ్రామీణ ఋణ భారాన్ని తగ్గించకపోతే ప్రభుత్వం విషత్కర పరిస్థితిని ఎదుర్కొనవలసి వుంటుంది. గత సంవత్సరం 15000 వున్న భూమి ఈ ఏడు 6000 వుంది. రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిర్ణయించిన ధరకు తీసుకోమంటే తీసుకొనడం లేదు. రైతుకు అవసరమైన వస్తువులు మార్కెట్టులో దొరకడం లేదు 5, 10 ఎకరాల లోపు వున్న రైతులు చాల బాధపడుతున్నారు. అసలు మాఫీ చేస్తే కదా ప్రభుత్వానికి నష్టము? అందువల్ల ఓంకార్ గారు చెప్పినట్లు రూ. 500 ల లోపు ఋణభారము వున్నవారికి కోఆపరేటివ్ సంస్థల ఋణాలు గాని మరొకటి గాని రద్దు చేయాలని మనవి చేస్తున్నాను.

(Mr Speaker in the Chair)

*శ్రీ బి మచ్చీంద్రరావు :- అధ్యక్షా, శ్రీ సుందరయ్యగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. రిజర్వు బ్యాంకుకు. నేషనలైజ్డు బ్యాంక్సుకు, పెద్యూల్డు బ్యాంక్సుకు, డెట్ ఫుల్ డెట్స్ రైటాఫ్ చేయటానికి అధికారం వున్నట్లుగా 5 వేల లోపు ఋణం వున్న మార్జినల్ ఫార్మర్స్‌కు వున్న ఋణాలు మాఫీ చేసే అధికారం ఇవ్వాలని కోరుతున్నాను. రైతులు గత సంవత్సరం, ఈ సంవత్సరం నానా బాధలు పడుతున్నారు పాడి, పొగాకు డీకుర్ అయ్యాయి. రైతులలో ఎస్ సి లు, ఎస్.టి. లు, బలహీన వర్గాలు చాలామంది వున్నారు. వారికి రైటాఫ్ చేస్తే సహాయం చేసినట్లు అవుతుంది. నేషనలైజ్డు బ్యాంక్స్, కమ్మర్షియల్ బ్యాంక్స్, పెద్యూల్డు బ్యాంక్స్ వడ్డీ రేటును కూడా తగ్గించాయి. అదే ఇక్కడ కూడా అమలుచేస్తే మార్జినల్ ఫార్మర్సుకు ఇబ్బందులు తొలగుతాయి లోన్ తీసికొనే పద్ధతికి కూడా సింప్లిఫై చేయాలని కోరుతూ వున్నాను.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :—అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో
12-40 a.m. రైతులు ఋణాలతో పడుతున్న కష్టాలు అందరకూ తెలుసు. భారత దేశంలో కాని, ఆంధ్ర దేశంలో గాని గ్రామాలలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య అధికం. వ్యవసాయాన్ని ముఖ్య వృత్తిగా స్వీకరించి గడుపుతున్న వారు ఎక్కువ మంది వున్నారు వ్యవసాయాభివృద్ధికి ఎస్.బి.ఐ. కాని, ఇతర బ్యాంకులు కాని రైతులకు ఇస్తున్న అప్పులు సక్రమంగా అందటం లేదు. వ్యవసాయదారుడు చాలా కష్టనష్టములు అనుభవిస్తున్నాడు. ఇచ్చిన అప్పులను తిరిగి వసూలు చేయటం కూడా కష్టంగా వుంటున్నది. రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించి అపరాధ వడ్డీ లేకుండా వారికి సహాయపడాలి. 5 ఎకరాల పల్లం, 10 ఎకరాల మెట్ట వున్న రైతులకు ప్రభుత్వం శిస్తు మాఫీ చేసింది. రైతులకు అప్పులు అందించే సొసైటీలలో పెత్తందార్లు అన్యాయాలు చేస్తున్నారు వారు చేస్తున్న మిస్ ఎప్రొప్రియేషనుకు రైతులను బాధ్యులుగా చేయటం సరైనది కాదు. ఋణాలను వసూలు చేసేటప్పుడు ప్రభుత్వం తీసికొంటున్న శ్రద్ధ ఋణాలు ఇప్పించేటప్పుడు కూడా తీసికోవాలి ప్రభుత్వానికి వ్యవసాయదారునిపై విశ్వాసం వుంది, సానుభూతి వుంది, వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేస్తుందనే నమ్మకం నాకు వుంది ఈనాడు ఈ అనధికార తీర్మానం ప్రవేశపెట్టవలసిన అవసరం లేదు, ప్రభుత్వమే అన్ని చర్యలు తీసికొని రైతుకు మేలు చేస్తుందని ఆశిస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రావూరు) :—అధ్యక్షా, గ్రామ ప్రాంతాలలోని రైతులందరికీ ఈ సదుపాయం అందచేయాలని కోరుతున్నాను. ఈ నాటి రైతు చాలా అవస్థపడుతున్నాడు. అతని కుటుంబం నానా ఇబ్బందులు పడుతున్నది. ఒక బ్యాంకు వాచ్‌మన్ భార్యకంటే హీనంగా రైతు భార్య గడుపుతున్నది. రైతుల కష్టాలు తొలగించాలంటే పూర్తిగా మాఫీ చేయకపోయినా రెట్టింపు చెల్లించేది అయినా మాఫీ చేయాలని కోరుతున్నాను. అపరాధపు వడ్డీ లేకుండా చేయాలని కోరుతున్నాను. వడ్డీ రేటును కూడా తగ్గించాలి. వారిపై ఋణ భారాన్ని ఎంత తగ్గిస్తే అంత మంచిదని మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : అధ్యక్షా, పెద్దలు సుందరయ్యగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానంలోని అంశాలను మా పార్టీ కాని, మా ప్రభుత్వం కాని వ్యతిరేకించటం లేదు దీనిలోని అన్ని అంశాలు పేదవారికి, చిన్నవారికి సంబంధించినవేనని ప్రభుత్వం గుర్తించింది. అయితే ఇందులో వున్న అంశాలను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టింది. వడ్డీరేటు గురించి సభ్యులంతా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిరైతుకు ఋణ సౌకర్యం కలుగచేయాలంటే 700, 800 కోట్లు షుమారుగా కావాలి. అయితే యీనాడు సహకార సంస్థల ద్వారా సుమారు 150, 200 కోట్లు. మిగతా నేషనలైజ్డు బ్యాంకుల ద్వారా సుమారు 70, 80 కోట్లు, ప్రభుత్వ ఏజన్సీల ద్వారా 20, 30 కోట్లు పరపతి సౌకర్యాలు కలగజేస్తున్నాం. ఇంకా 500

కోట్ల పరపతి సౌకర్యాలు కలగజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద మనందరి మీద బ్యాంకుల మీద వుంది. ఈ లోపాన్ని పూరించేది మొదట మన విధానంగా పెట్టుకోవలసిన అవసరం ఆసన్నమైంది. తమకు తెలుసు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యింతకుముందుకన్నా యిప్పుడు ఎంతో మార్పు చెందింది గత నాలుగైదు సంవత్సరాలకు పోల్చి చూచుకుంటే వారు ఎన్నో నిబంధనలను సడలించారు. ఈ దినం వున్న పరిస్థితి, మన డిపాజిట్సును బాగా పెంచుకోవాలి. మన వనరులను బాగా సమకూర్చుకుంటూ మనవద్ద వున్న డబ్బునుబట్టి పరపతి సౌకర్యాలను కలగజేసే కార్యక్రమం యీనాడు వుంది ఈనాడు సహకార సంస్థలలో మనకు వున్న డిపాజిట్సు అంతా చేరి వంద కోట్లు వున్నవి. రాష్ట్ర సహకార బ్యాంకులో 50 కోట్లు గ్రామ, జిల్లా సెంట్రల్ బ్యాంకులలో 50 కోట్లు వున్నవి దానినిబట్టి వారు అప్పు యిచ్చే పరిస్థితి వుంటుంది. దీర్ఘకాల డిపాజిట్సుమీద మనము 9నుండి తొమ్మిదిన్నర పర్సెంటు యింటరెస్టు యిస్తున్నాం. తొమ్మిదిన్నర పర్సెంటుకు ప్రజల నుండి తీసుకొని 6 పర్సెంటు వడ్డికి మళ్ళీ ప్రజలకు యివ్వమంటే అసాధ్యం. అందుకని వనరులు, సౌకర్యాలు బాగా పెంచుకోవాలి. బాగా పని చేసేట్లు వారు సకాలానికి అప్పులు యిచ్చేట్లు కార్యక్రమం రూపొందించాలి. జంగారెడ్డిగారు చెప్పినట్లు పాసు బుక్స్ కార్యక్రమం చేసుకోవాలి ఈ రాష్ట్రములో ల్యాండు డెవలప్‌మెంటు బ్యాంకులు దీర్ఘకాల అప్పుల మీద వడ్డీ రేటు తగ్గించిన సంగతి తమకు తెలుసు. దానికి సంబంధించిన సర్క్యులర్స్ పంపించడం జరిగింది. మైనరు ఇరిగేషన్‌కు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి ఆరున్నర పర్సెంటుకు మనకు యిస్తారు. అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకు వారు 8 పర్సెంటుకు తాలూకాలలో వుండే ఎల్. ఎం. బి. లకు యిస్తున్నారు. అల్టిమేట్‌గా బారోయర్‌కు అన్ని రకాల మైనరు యిరిగేషను కార్యక్రమాలకు పెద్ద ఫార్మర్సుకుగాని చిన్న ఫార్మర్సుకుగాని తొమ్మిదిన్నర పర్సెంటుకు పరపతి సౌకర్యం కలుగజేస్తున్నాం వడ్డీ రేట్సు గురించి గత శాసనసభ సమావేశములో ఎనౌన్స్ చేయడం జరిగింది. ఇటు మైనరు యిరిగేషను గాకుండా అటు రైతు గాకుండా వుండే వారికి రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా తొమ్మిదిన్నర పర్సెంటుకు యిస్తే పదిన్నర పర్సెంటుకు మనము యిస్తున్నాం. దీనిలో పెద్ద లాభాలు తీసుకోవడం లేదు. స్వల్పకాలిక మధ్యకాలిక అప్పుల విషయం చూచుకుంటే 6 పర్సెంటుకు రిజర్వు బాంకు ఆఫ్ యిండియా స్టేటు కోఆపరేటివ్ బ్యాంకుకు యిస్తే. అది సెంట్రల్ బ్యాంకుకు 7 పర్సెంటు చేసి యిస్తే తిరుగ అది తొమ్మిదిన్నర పర్సెంటుకు సి.సి బీస్.కు యిచ్చినట్లు యితే మెంబరుకు పోయేవరకు 11.25 పర్సెంటు అవుతున్నది. ఇదివరకు 13.5 పర్సెంటు వుండినది. గత సంవత్సరం కొంత తగ్గించాము. నాకు యింతకుముందు రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా పని చేసే అవకాశం కలిగింది. ఇప్పుడు కొంత తగ్గించాము. 11.25ను కూడ యింకా తగ్గించాలి. ఓవర్‌హెడ్ చార్జెస్‌ను కొంత తగ్గించి పరిపాలనా యంత్రాంగాన్ని బాగా స్ట్రీమ్‌లైను చేసి 11 25 వడ్డీని కూడా తగ్గించాలని సూచన చేయడం జరిగింది. ఆ కార్యక్రమం చేయడం జరుగుతోంది. ఇంతకుముందు కొన్ని కార్యక్రమాలు చేపట్టడంజరిగింది. పీనల్ ఇంటరెస్టును

వేవ్ చేశాము. దానికి సంబంధించిన ఆర్డర్సు అందరికి పంపించడం జరిగింది. ఈ పని మొదటిసారిగా భారతదేశంలో మనం చేయగలిగాము. తరువాత మదరాసు చేయగలిగింది. ఈ నెలాఖరువరకు కట్టినవారికి పీనల్ యింటరెస్టు వేవ్ చేస్తున్నా మనేది ఆర్డరు మూలంగా పంపించడం జరిగింది. ఎక్కడో లోపం జరిగిందని జంగారెడ్డిగారు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన అధికారులపైన చర్య తీసుకోడానికి ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తున్నాను. ఏమైనా మనం పరపతి సౌకర్యాలు పెంచుకోవాలి. ఇటీవల దురదృష్టవశాత్తు సైక్లోను సంభవించడం జరిగింది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాతో మాట్లాడడం జరిగింది. సైక్లోనుకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టేదానికి మన సూచనలను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చాలావరకు ఒప్పుకోవడం జరిగింది. ఇంకా ఒకటి రెండు సూచనలు ఒప్పుకోకుంటే మళ్ళీ పర్స్యూ చేయడం జరుగుతున్నది. అధికారులు వారితో మాట్లాడుతున్నారు. సైక్లోనుకు సంబంధించి ఈ రెండు జిల్లాలలో మేము చేసిన పరపతి సౌకర్యాల కార్యక్రమం గురించి చెప్పవలసిన అవసరం ఎంతైనా వున్నది. గత సంవత్సరం అంతకుముందు సంవత్సరంగాని తుఫానువల్ల
12-50 p.m. ఉప్పెనవల్ల గురైన ప్రాంతాలు, ముఖ్యంగా ఒంగోలు, నెల్లూరు జిల్లాలలో గత నాలుగైదు సంవత్సరాల క్రింద తీసుకున్న అప్పులు, ఓవర్ డ్యూస్ బ్లాక్ చేయాలని రిజర్వ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెప్పాము. రీ షెడ్యూల్ చేయుమని చెప్పాము. అంతేగాకుండా గత సంవత్సరము స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చడం జరిగింది. వాటిని కూడా మధ్యకాలిక రుణాలుగా రీషెడ్యూల్ చేయుమని కోరడం జరిగింది. గత ఖరీఫ్‌లో అయితేనేమి అంతకుముందు అయితేనేమి స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చడం, మూడు ఫేజులుగా ఈ కార్యక్రమం చేసేదానికి సూచనలు చేయడం వారు ఒప్పుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. సైక్లోనుకు గురిఅయిన ఈ రెండు జిల్లాలలో సుమారు 25 కోట్ల పరపతి కార్యక్రమం చేయాలి. ఇదివరకు ముఖ్యమంత్రిగారు చెప్పారు. తాలూకాలలో వుండే తహసిల్దార్లు అప్లికేషన్సు కలక్టు చేయాలని, రిజిస్ట్రేషనుకు సంబంధించి ఇబ్బందులను కూడ కొంచెం సడలించాలని, ఆ కార్యక్రమములో అవినీతి ప్రవేశించకుండా చూచి పరపతి బాగా పెంచాలని కార్యక్రమం చేపట్టిన సంగతి అందరకు తెలుసు. కన్వర్షన్ సంగతి బాగా తెలుసు. చాలా మంది అనుభవం వున్న పెద్దలు వున్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ రిలేషన్సు యాక్టు ప్రకారముగా ఎక్కడైనా స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చాలంటే దానికి అనావారి సర్టిఫికేట్ అవసరం. నెల్లూరు ఒంగోలు జిల్లాలలో అనావారి సర్టిఫికేట్ లేదు. ఎందుకంటే ఆరు అణాల పంట ముందుగానే వ్రాశారు. ఈనాడు నెల్లూరు, ఒంగోలు జిల్లాలలో నూతనమైన పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా అనావారి సర్టిఫికెటు లేకుండా ప్రభుత్వం ఎక్కడైతే తుఫాను ప్రాంతంగా ప్రకటించిందో ఆ ప్రాంతాన్ని అనావారీ సర్టిఫికెట్‌గా భావించి అక్కడ కన్వర్‌షన్ చేయాలని చెప్పడముతో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియావారు దయతో అంగీకరించారు మిగతా ప్రాంతాలకు అనావారి సర్టిఫికేట్ అవసరం. దానిలో ఎన్నో

మార్పులు తీసుకురావాలని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు, కోఆపరేటివ్ మినిస్టర్సు కాన్ఫరెన్సులో చెప్పడం జరిగింది. వడ్డీరేటు విషయం తమకు తెలుసు. రిజర్వు బ్యాంకువారు ఫిక్సు చేస్తారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా మనకు యిచ్చే స్వల్పకాలిక రుణాలకు గాని మధ్యకాలిక రుణాలకు గాని మనం ప్లాట్ చేసే డిబెంచేర్సుకుగాని ఎ. ఆర్. డి. సి. నుండి వచ్చే ఫైనాన్సెస్‌కు గాని వారు వడ్డీరేటు తగ్గించరు. వారు తగ్గిస్తే మనం కూడ మార్జిన్ తగ్గించుకొని రైతాంగానికి తక్కువ యింటరెస్టుకు యివ్వడానికి వీలుంటుంది. అది నేను ఆల్ ఇండియా కాన్ఫరెన్సులో చెప్పడం జరిగింది. మిగతావారు ఆలోచన చేస్తున్నారని నాకు అర్థం అవుతున్నది ఇంటరెస్టు రేటు తగ్గించాలి. బ్యాడ్ డెట్స్ రిజర్వు సహకార సంస్థలకు సంబంధించి కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టులోనే వుంది. ఇంతవరకు పెద్ద కార్యక్రమం చేయకపోయినా ఒంగోలు, నెల్లూరు జిల్లాలను మొదట తీసుకొని ఆ జిల్లాలలో వుండే సహకార సంస్థలలో బ్యాడ్ డెట్స్ రిజర్వు ఆ జిల్లా కేంద్ర బ్యాంకులో అయితేనేమి, రాష్ట్ర సహకార బ్యాంకులో అయితేనేమి కేంద్ర భూమి అభివృద్ధి బ్యాంకులో అయితేనేమి ఎంత మిగులు వుంది తెలుసుకొని చిన్నవారికి పేదవారికి రైటాఫ్ చేయాలనే కార్యక్రమం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఆ నిధుల విషయం తెలుసుకోడానికి ఆదేశాలు యివ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను.

చిన్నవారికి, పేదవారికి రైట్ ఆఫ్ చేయాలనే కార్యక్రమం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఆ నిధులు ఎంత ఉన్నాయో సేకరించమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తమకు మనవిచేస్తున్నాను ఆ రెండు జిల్లాలలో కార్యక్రమం తీసుకొని అక్కడ ఎక్కువ మొత్తం మనం ఇచ్చే పరిస్థితి లేకపోయినాకాని సైక్లోన్‌కు సంబంధించిన నిధులనుంచి ఇవ్వడానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. మొదట ఆ రెండు జిల్లాలలో కార్యక్రమం తీసుకొని తరువాత మిగతా జిల్లాలలో అప్పులు బాపతు ఎంత ఉన్నాయో చూసుకొని చిన్నవారికి, పేదవారికి ఋణ విముక్తి చేయడానికి ఈ ప్రభుత్వం ఏమాత్రమూ సంకోచించదని మనవిచేస్తున్నాను. ఈ రిజల్యూషనుకు ఇది సమయం, సందర్భం కాదు. దీనిని మనమందరం కలిసి పెట్టవలసిన సమయం వస్తుంది ఈ రిజల్యూషనులో ఉన్న అంశాలను ప్రభుత్వం తరపున నేను వ్యతిరేకించడం లేదుకాని ఇది సమయం, సందర్భం కాదు పెట్టవలసిన సమయం ఆసన్నమవుతుంది. మనం ఇంకా పరపతి సౌకర్యం పెంచుకొని రైట్ ఆఫ్ చేయడానికి మిగిలిన కార్యక్రమాలకు - వడ్డీ విషయంలో అయితేనేమి మిగిలిన విషయాలలో నైతేనేమి ఆ సమయం ఆసన్నమైనప్పుడు మనమందరం కలిసి తీసుకొనివద్దాము. ఇది సమయం, సందర్భం కాదు, సరైన సందర్భంలో మనమందరం కలిసి ఈ రిజల్యూషనును పాస్ చేసుకునే సమయం ఆసన్నమవుతుందని మనవిచేస్తూ గౌరవ సభ్యులను ఈ రిజల్యూషను విత్ డ్రా చేసుకోమని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, అనేకమంది గౌరవసభ్యులు మాట్లాడారు. గౌరవనీయులైన మంత్రిగారు ప్రభుత్వంయొక్క పాలసీ ఏమిటో 1-00 p.m.

వివరించారు. ఒక సామెత గుర్తుకు వస్తున్నది మా వాడికి అన్నీ ఉన్నాయి కాని 5వ తనం లేదని ఒక సామెత ఉంది. మొత్తంమీద అన్ని రకాల వడ్డీ రేట్లు ఏ విధంగా తగ్గిస్తూ వచ్చారనేది వివరించారు. మునుపటికన్నా ఆ మాత్రం తగ్గించినందుకు వారిని అభినందిస్తున్నాము, సంతోషిస్తున్నాము. కాని ప్రధాన మైన సమస్యను తాకకుండా పోవడం అనేది దురదృష్టకరమైన విషయం. వారు కొన్ని లెక్కలు ఇచ్చారు. అధికారులు ఇచ్చిన లెక్కల ప్రకారంగా సుమారు 800 కోట్లు చిన్నవారికి ఋణ సౌకర్యం కలుగజేయడానికి అవసరమని చెప్పారు. మా శాంపుల్ సర్వే ప్రకారంగా ఈ రోజున గ్రామాలలో సుమారుగా 1500 కోట్ల ఋణ భారం ఉంది.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:— నేను దానిని వ్యతిరేకించడం లేదు. అందరినీ కలిపితే 1500 కోట్లు ఉంటుంది.

శ్రీ ఎమ్. ఓంకార్:—ఇప్పుడున్నటువంటి స్టాండింగు లోన్సు అన్నీ కలపండి. అంటే ప్రయివేటు వ్యక్తులదగ్గర కాని సహకార సంస్థల దగ్గర కాని, బ్యాంకుల దగ్గర కాని, ప్రభుత్వ వివిధ ఏజన్సీలద్వారా కాని తీసుకున్నటువంటి లోన్సు-పట్టణ ప్రజలు మినహా గ్రామీణ ప్రజలు చెల్లించవలసినది సుమారు 1500 కోట్లకు పైగా ఉంది. అవసరాల గురించి నేను చెప్పడం లేదు. అవసరాలు ఇంకా చాలా ఉన్నాయనుకోండి. అంత ఋణభారం ఉన్నప్పుడు మనం ఏ యాంగిల్ నుంచి పరిశీలన చేయాలి. అసలు మొత్తం జనాభాలో నూటికి 80 మంది గ్రామాలలో ఉన్నారు. గ్రామాలలో ఉన్నవారిలో నూటికి 90 మంది ఈ ఋణభారంలో ఉన్నారు. వ్యవసాయ కార్మికులు, చిన్న వృత్తిదారులు, సన్నకారు రైతులమీద ఉన్న అప్పులన్నీ రద్దు చేయాలని మేము అంటున్నాము. ఈ సూత్రాన్ని 1977 వ యాక్టు క్రింద అంగీకరించారు. అయితే ఈ చట్టం క్రింద అంగీకరించి చేసింది ఏమిటి? ప్రభుత్వం యొక్క అప్పులకు కాని, ఇన్స్యూరెన్సు అప్పులకు కాని ఇతర సెమీ గవర్నమెంటు సంస్థలనుంచి తీసుకున్న అప్పులకు కాని వర్తించకుండా కేవలం ప్రయివేటు వ్యక్తులకే అన్నారు. అసలు ఇది ఇంత వరకు అమలులో లేకుండా కాగితాలమీద ఉంది. ఈ చట్టం క్రింద ఎన్ని కేసులు మీ దృష్టికి వచ్చాయి, ఎన్ని కేసులు పరిష్కారం చేసారు, పేరుకుమాత్రం చట్టం చేసారు. చట్టం చేసారు కాని అసలు సమస్యను తాకలేదు. గ్రామాలలో రెండు రకాల అప్పులు ఉన్నాయి. ధాన్యం రూపేణా అప్పులు. వాటికి సరినాగు, దేడునాగు, సవానాగులు అనే పద్ధతి ఉంది. 10 బస్తాలు నాగుకు తీసుకుంటే ఇంకొక 10 బస్తాలు వేసి ఇవ్వాలి. అంటే 20 బస్తాలు ఇవ్వాలి. అది ఒక పద్ధతి 10 బస్తాలకు 5 బస్తాలు అదనంగా చెల్లించే పద్ధతి ఇంకొకటి ఉంది. అలాగే 10 బస్తాలకు 2 1/2 బస్తాలు అదనంగా చెల్లించే పద్ధతి మరొకటి ఉంది. అవి ఈనాటి వరకు అమలులో ఉన్నాయి ఎక్కడో చాలా బలమైన పోరాటాలు వచ్చిచోట తగ్గాయి. ఇది బాధాకరమైన విషయం. 2. డబ్బు రూపేణా తీసుకున్న అప్పులు ఉన్నాయి. ఇందులో బోగర మిత్తీలు, గిరిగిరి మిత్తీలు, జట్టీలు అనేవి ఉన్నాయి. ఈ పద్ధతిన నెలకు 4 రూపాయలు మొదలుకొని 10 రూపాయలకు

తక్కువ కాకుండా సగటున వడ్డీ పడుతున్నది. ఆ విధంగా ధాన్యం రూపేణా అయితేనేమి నగదు రూపేణా అయితేనేమి ప్రయివేటు వ్యక్తులు ఇచ్చే అప్పులు మోయడానికి వీలులేకుండా పెరిగిపోతున్నాయి. మనం ఇదివరకు గ్రామీణ రైతాంగంయొక్క ఆర్థిక స్థితిగురించి చర్చించాము. ధరలు పడిపోవడం, పంటలు కలిసి రాకపోవడంవల్ల కొనుగోలు శక్తి పడిపోతున్నది వారి ఆదాయం పడిపోవడం వల్ల వారు తీసుకున్న అప్పులు చెల్లించలేక పోతున్నారు. గిరిజనులకు అప్పులు ఇచ్చారు. వారు చెల్లించలేకపోతున్నారు. అప్పుడు గిరిజన వెల్ఫేరు కమిటీ ఏమి సిఫార్సు చేసిందంటే 500 రూపాయల వరకు గిరిజనుల మీద ఉన్న అప్పులను రద్దు చేయాలని చెప్పారు. దీనివల్ల ఎంత తీవ్రమైన పరిస్థితి ఉందో మనకు అర్థం అవుతున్నది. మేము కోరినటువంటి ఈ కోర్కెలన్నీ కేవలం రాష్ట్ర ప్రభుత్వంతో పూర్తి అవుతాయని కాదు. ఇప్పుడున్నటువంటి వనరులతో చేస్తామని కాదు. రాష్ట్రం, కేంద్రం-రెండూ కలసి చేయాలి. రైతుకు భిక్ష పెట్టడం కాదు. రైతులపట్ల ప్రభుత్వానికి ఉన్నటువంటి రాజకీయ నైతిక హక్కు. మీరు అధికారంలో ఉన్నప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడానికి చేయవలసిన రాజకీయ కర్తవ్యం ఇది. ఈ ప్రభుత్వం చాలా తీవ్రమైన చర్యలు ఉన్నత స్థాయిలో తీసుకోవలసి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి చేయాలి. అన్ని రాజకీయ పార్టీలను, ప్రజలను మీ వెనకాల సమీకరించాలి. దీనికి తగినటువంటి చర్యలు తీసుకొనడానికి పూనుకోవాలి. అందులో నేను సైక్లోన్ ఏరియాల గురించి ప్రత్యేకంగా మాట్లాడడం లేదు, అది అయిపోయింది, దానిని గురించి జరుగవలసింది జరుగుతూ ఉంటుంది. మొత్తం రాష్ట్రంలోని గ్రామాలలో జరుగవలసిన ఋణభారం గురించి నేను మాట్లాడుతున్నాను. (1) అన్ని రకాల అప్పులు అంటే ప్రభుత్వానికి కాని ప్రయివేటువి కాని, ధాన్య రూపేణా కాని నగదు రూపేణా కాని సహకార సంస్థలు కాని బ్యాంకులు కాని ఎవరు ఇచ్చినా వ్యవసాయ కార్మికుల మీద, చిన్న చేతివృత్తి దారులమీద, సన్నకారు రైతులమీద ఉన్నవి మొత్తం రద్దు చేయండి. (2) 5 ఎకరాల మాగాణీ, 10 ఎకరాల మెట్ట వరకు ఉన్న రైతులమీద ఉన్నటువంటి ఋణాలు మార్చి దీర్ఘకాలిక ఋణాలను 10 సంవత్సరాలలోను, మధ్యకాలిక ఋణాలను 5 సంవత్సరాలలోను తీర్చడానికి అవకాశం కల్పించాలి. దానిపై 6% సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేయాలి, దీనికి మళ్ళీ కాంపౌండు వడ్డీ కాని పీనల్ ఇంటెరెస్టు కాని ఎట్టి పరిస్థితుల లోను ఉండకూడదు. అట్లాగే 5 ఎకరాలవరకు మాగాణి 10 ఎకరాలు మెట్ట పైన ఉన్న వారి విషయంలో అప్పులను కూడా దీర్ఘకాలిక ఋణాలుగా మధ్య కాలిక ఋణాలుగా మారుస్తూ వడ్డీ రేటు మాత్రము 9 పర్సంటుగా ఉంచండి. ఈ డిఫరెంటు ఇంటరెస్టు రేటు ఇదివరకు ప్రభుత్వము అనుసరిస్తున్నదే. ఒక రైతుకు ఒక తీరు వడ్డీ రేటు ఇంకో రైతుకు ఎక్కువ వడ్డీ ఎట్లా పెట్టాలి అని సాంకేతికమైన ఇబ్బంది ఏమీ లేదు. పేదవారి మీద కాస్త తక్కువ వేయడం కొంచెం ఉన్నవారిమీద కొంచెం ఎక్కువ రేటు వేయడం అది మామూలు పద్ధతి

కనుక ఆ దృష్ట్యా ఈ వడ్డీ రేటులు ఉండాలి. అదే విధంగా ఏ విధమైన పీనల్ ఇంటరెస్టు ఉండకూడదని సవవి చేశాము. దీనితోబాటు ఇదివరకు వసూలు చేసినటువంటి పీనల్ ఇంటరెస్టు అంతా కూడా ఆ రైతు చెల్లించవలసిన అసలు బాకీ క్రింద జమకట్టకోవాలి. ఇది కూడా ఒక ముఖ్యమైన సూచన. ఆ రకంగా అదే దండువెంటు ప్రిన్సిపుల్ ప్రకారంగా, అప్పు అనేది చెల్లించిన తరువాత అసలు. అసలుతో సమానంగా వడ్డీ లేనేలేదు అని ఇదివరకే చెప్పారు. ఆ సూత్రం ఇంతవరకు ఈ రాష్ట్రంలో అమలులో లేదు. ఇది కనీసం అమలు పరిచేటట్లు చూడండి. ఇది సమయమా సందర్భమా అని కాదు. కడుపు మాడినప్పుడు సమయం. ఇంతకన్నా ఇంకోసారి వేరే సమయం రాదు రైతాంగంకి ఈ రోజు ఉన్న దుస్థితి ఇదివరకు ఎన్నడూ లేదు. అది మరింతగా రోజు రోజూ పెరిగి అసను దివాళా తీయకముందే ఆదుకోవాలి కనుక ఈ తీర్మానాన్ని మీరు ఆమోదించండి. దీనిని మీరు సూత్రప్రాయంగా అంగీకరించడంమంచిదని కోరుతున్నాను.

1-10 p. m. శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :— అంశాన్ని గురించి నాకు ఏమీ అభ్యంతరములేదు. మేము కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఒలోచన చేస్తున్నాము కాని ఇప్పుడు సమయము సందర్భము కాదు, దీనిని గురించి కేంద్రము యొక్క రియాక్షను. రిజర్వు బ్యాంకు రియాక్షను అంతా తెలుసుకొని సరిఅయిన సందర్భంలో ప్రభుత్వమే ఒక రిజల్యూషను పెట్టేదానికి అభ్యంతరము లేదు. ఇది కేవలం సహకార సంస్థలకు సంబంధించిందే కాదు, సుమారు 1500 కోట్లు రూపాయలకు సంబంధించింది. ఇది వాయిదా వేసుకోవడం మంచిది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇప్పుడు ఈ తీర్మానాన్ని సూత్రప్రాయంగా ఏకగ్రీవంగా ఆమోదిద్దాము. మళ్లీ ప్రభుత్వము తీసుకువచ్చే తీర్మానాన్ని బలపరచడానికి మాకు ఏమీ అభ్యంతరము లేదు.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—వారు చెప్పింది అపోజు చేయడం లేదు. వారు చెప్పిన అంశాలపై నాకు అభ్యంతరంలేదు. ఇది సమయం కాదు.

శ్రీ ఎం. ఓంకార్ :— సమయం ఇది కాకపోవడం ఏమిటి. ఇదే సమయం ఓటింగు పెట్టి దీనిని ఏదో చేయాలని మా ఉద్దేశం కాదు. మంత్రిగారు ప్రిన్సిపుల్ ఏక్సెప్టు చేశారు కాబట్టి....

మిష్టర్ స్పీకర్ :- ఆయన ప్రిన్సిపుల్ ఏక్సెప్టు చేసినారు. కాని ఇది సమయం సందర్భంకాదు అన్నారు. ఇది మీరు విత్‌డ్రా చేసుకోవచ్చు.

శ్రీ ఎం. ఓంకార్ :— అదే అవుతుంది కాని ప్రభుత్వం చేస్తున్న పని ఇంకొకటి ఉంది.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :- రైతాంగాన్ని రుణవిముక్తులను చేయడానికి అందరను కలిసి ఫైటు చేద్దాము. సమయం సందర్భం వచ్చినప్పుడు చూద్దాము అంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :- మేము విత్‌డ్రా చేసుకుంటాం గాని ఈ సందర్భంలో వసూలు చేసిన పీనల్ ఇంటరెస్టును అసలు బాకీ క్రింద లేక్క కట్టుకొండి.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :– నేను అది పరిశీలన చేయిస్తాను. సోదర మంత్రి మండలి ఉంది. ముఖ్య మంత్రిగారు ఉన్నారు. అందువల్ల వారితో మాట్లాడి పరిశీలన చేయిస్తాను. దీనిని గురించి ఆలోచించడానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు. ఈ తీర్మానం అయిపోయింది కదా, నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

Mr. Speaker —The question is :

"That leave be granted to withdraw the following Resolution" :

"This House recommends to the Government to take the following steps to eradicate rural indebtedness :

(i) Writting off all loan arrears to be paid by Agricultural labourers, rural poor artisans, and marginal formers;

(ii) Conversion of the existing loans to be paid by other peasantry (excluding the marginal farmers) having land upto 5 acres wet or 10 acres dry, into long-term and medium-term loans payable in 10 years and 5 years respectively with simple interest of 6%;

(iii) For the rest of the peasantry having land more than 5 acres wet or 10 acres dry, the interest on the loans not to exceed 9%;

(iv) No penal interest to be charged in respect of any category of peasantry; and the penal interest collected so far, to be credited to the accounts of the ryots concerned and debited to their arrears to be paid".

The motion was adopted and leave was granted to withdraw the Resolution.

(Pause)

Mr. Speaker:—Now, Mr Sreenivasul Reddy has to move the Resolution. He may initiate the discussion. Since the time is not tnere, we can continue the discussion on the Resolution on the next Non-official day.

re: (2) Development of fisheries and Prawans in Pulicat Lake, Bay of Bengal in Andhra Coast

Sri Nallapareddy Sreenivasul Reddi :—Sir, I beg to move:

"This House recommends to the Government of India and the Government of Andhra Pradesh to develop fisheries and prawns in Pulicat Lake, Bay of Bengal in Andhra Coast and in the ponds, tanks etc., in Andhra Pradesh to provide food for countrymen, to

earn foreign exchange by exporting them and to provide employment to the fisherman and the educated unemployed."

Mr. Speaker :– Resolution moved.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి .—అధ్యక్షా, ఇది చాల ముఖ్యమైన తీర్మానం. ఇది నిర్వివాదమైన తీర్మానం అన్ని పార్టీలకు ఆమోద యోగ్యమైన తీర్మానం. ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు రకాలైనటువంటి ఫిషర్ మెన్ ఉన్నారు. మెరైన్ ఫిషర్ మెన్ ఉన్నారు. ఇన్‌లాండు ఫిషర్ మెన్ ఉన్నారు. వారికి అటు కేంద్రప్రభుత్వం నుంచి గాని ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాని ఏమీ అందడం లేదు. మెరైన్ ఫిషర్ మెన్‌కి బోట్సు కావాలి, నెట్స్ కావాలి, లాక్స్ కావాలి. అటువంటి ఎయిడులు ప్రభుత్వం విరివిగా కల్పించడంలేదు. అదే కాకుండా ఆ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ కావాలి. ఎలక్ట్రిసిటీ ఉంటేనే వారు కోల్డు స్టోరేజి ప్లాంటు పెట్టుకొని ఎక్కువ కేలెస్ ఉన్నప్పుడు దానిని స్టోరు చేసుకొని మార్కెటుకి పంపించుకునేదానికి అవకాశం ఉంటుంది. అటువంటిది లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— ఈ పులికాట్ లేక్ ఏ ప్రాంతంలో ఉంది ? అది చేపలకు అనువైనదేనా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇది మన రాష్ట్రములో గూడూరు, సూళూరుపేట తాలూకాల్లో బే ఆఫ్ బెంగాల్‌కి అనుకొని ఉంది. ఇది తమిళ నాడులో కూడా ఉంది. వీరిరువురు కలిసి కూడా ఒక జాయింటు వెంచర్ ప్రాజెక్టు కూడా ఒకటి తయారు చేసుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక 5, 6 సంవత్సరాల క్రిందట. ఆ ప్రాజెక్టు దురదృష్టవశాత్తు రాలేదు. ఎందువల్ల రాలేదో. తమిళనాడు ప్రభుత్వం వెనక్కు పోయిందో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనక్కు పోయిందో తెలియదు. ముఖ్యంగా పులికాట్ లేక్ లో ఉండే ప్రత్యేకత ఏమిటంటే ఎక్కడెక్కడనుంచో రొయ్యలు చేపలు కూడా ఆ పులికాట్ లేక్ కి కుప్పలు కుప్పలుగా వచ్చేస్తాయి. వచ్చినప్పుడు ఆ అదును చూసి ఫిషర్ మెన్ పట్టాలి. అట్లాగ పట్టడం జరగడంలేదు. ఫిషరీస్ డిపార్టుమెంటు నుంచి సరి అయిన గైడెన్సు లేదు. టెక్నికల్ నో హౌ ఫిషర్ మెన్‌కి తెలియదు. అందు వల్ల అవి ఎప్పుడు వస్తాయో ఎప్పుడు పోతాయో వారికి తెలియదు. ఆ కాలానికి అనుగుణంగా డిపార్టుమెంటు ఆఫీషియల్స్ గైడు చేసి ఉంటే మన రాష్ట్రంలో ఎక్కువ చేపలు రొయ్యలు పట్టుకోడానికి వీలుంటుంది. మన పులికాట్ లేక్‌లో ఇంకా ఎక్కువగా వాటిని పట్టుకొని ఫారిన్ ఎక్స్చేంజి కూడా సంపాదించుకునే దానికి అవకాశం ఉంటుంది. కేరళలో వడ్డుకు చేరింది వారు పట్టగలిగినారు. పులికాట్ లేక్ పెద్ద ప్రాముఖ్యమైనటువంటి లేక్. అక్కడ ఫిషరీస్ డెవలప్ చేయగలిగితే దేశానికి ఆహారమే కాకుండా అన్ని విధాల ఉపయోగం ఉంటుంది.

ఫిషర్ మెన్‌కి ఉద్యోగము కల్పించడమే కాకుండా ఫారిన్ ఎక్స్చేంజి కూడా కోస్తా జిల్లాలలో ఒక్క పులికాట్ లేక్‌లోనేకాకుండా సముద్రతీరప్రాంతం అంతా చేపలు రొయ్యలు అభివృద్ధి చేసేదానికి అవకాశం కలుగుతుంది. ఎక్కువగా దానిమీద కాన్సన్‌ట్రేట్ చేసి, రీసెర్చి చేసి ఒక ఎకరా గుంటలో చేపలను పెంచి, ఆ ఒక్క ఎకరా గుంటలోనే లక్ష రూపాయలవరకు ఆదాయం తేవడానికి అవకాశం వుందని ఋజువుచేసి చెప్పిన వ్యక్తి. ఒక గుంటలో పైన ఒక లేయర్. మధ్యన ఒకటి. క్రింద ఒక లేయర్ ఈ విధంగా ఒకే గుంటలో మూడు లేయర్స్ చేసి వాటిలో చేపలు పెంచడానికి అవకాశం వుంది. అదేగుంటలో ప్రాన్స్ పెంచ డానికి కూడా అవకాశం వుంది. ఈ విధంగా కొద్ది పెట్టుబడితో ఒక ఎకరం స్థలంలో చేపలను పెంచి లక్షరూపాయలదాకా ఆదాయం సంపాదించడానికి అవకాశం వుందని ఋజువుచేసిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్‌లో చాలా వున్నారు. దానికి శ్రద్ధ కావాలి. పర్సనల్ ఎటెన్షన్ కావాలి. ప్రతి పెరటిలోకూడా ఒక గుంట తయారుచేసి చేపలను పెంచగలిగితే ఆ కుటుంబానికి సరిపడే ఆహారం లభించడమే కాకుండా, కుటుంబపోషణకు సరిపడే డబ్బు కూడా సంపాదించడానికి అవకాశం వుందని ఋజువు చేసినటువంటి వ్యక్తులు వున్నారు. ఒక గుంటలో మూడు లేయర్స్‌లో చేపలు పెంచినప్పుడు పై లేయర్‌లో వుండే చేప ఆ లేయర్ లోనే బ్రతకకలిగిన పరిస్థితివుంది. దానికి కావలసిన ఆహారం కానీ, గాలి కాని ఆ లేయర్‌లో వుండినప్పుడే దానికి లభిస్తుంది. అదే విధంగా మధ్యలేయర్‌లో వున్నటువంటి చేపకు ఆ లేయర్‌లో వున్నప్పుడే దానికి కావలసిన ఆహారం, గాలి, వాతావరణం మొదలైనవి లభిస్తాయి. అదే విధంగా రొయ్య అన్నింటికన్నా క్రింద వున్నప్పుడే దానికి కావలసిన ఆహారం, గాలి వగైరాలు లభించడానికి అవకాశం వుంది. ఈ విషయంలో ప్రభుత్వం గైడ్‌చేసే అవకాశాన్ని ప్రసాదిస్తే...... 1-20 p.m.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—వారిని ఫిషరీస్ మినిస్టర్ చేస్తే బాగుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ఈ ప్రభుత్వంలో నాకు అలాంటి ఆశ లేదు. ఈ బ్రాకిష్ వాటర్‌లో చేపలు పెంచడానికి అవకాశంవుంది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని తలా ఒక ఎకరా యిస్తామని ప్రకటన చేయడం జరిగింది. కాని ఇప్పటికీ ఇది అమలు జరగలేదు. ఎడ్యుకేటెడ్ అనెంప్లాయీస్‌కి ఇప్పటి వరకు ప్లాట్స్ ఎందుకు కేటాయించలేదు, ఎందుకు ఇంత జాప్యం జరుగుతున్నదో అర్థం కాని పరిస్థితి వుంది. బ్రాకిష్ వాటర్‌లో చేపలు పెంచడానికి ఎడ్యుకేటెడ్ అనెంప్లాయీస్‌కి వెంటనే ప్లాట్స్ కేటాయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. నెల్లూరు జిల్లాలోని గూడూరు తాలూకాలో ఒక ఫిషర్ మెన్ విలేజివుంది. అక్కడ రోడ్లు లేవు. కమ్యూనికేషన్ ఫెసిలిటీస్ లేవు. ఆర్. అండ్ బి. లో ఈ రోడ్ చేరినా కూడా స్వర్ణముఖి అడ్డుగావుంది. బకింగ్‌హ్యామ్ కెనాల్ వుంది. ఈ విధంగా ఈ నేచురల్ బేరియర్స్‌ను దాటి చేపలను మార్కెట్‌కు తీసుకొనిపోయే

అవకాశం లేదు. అటువంటి పరిస్థితిలో కూడా కొంతమంది స్పాట్‌కు వచ్చి 35 రూ. లు 40 రూ. లకు కే. జీ. చొప్పున ఈ ప్రాన్స్‌ను కొంటున్నారు. విదేశాలకు ఎగుమతి చేయడం కోసం వాళ్లు అలా వచ్చి కొంటున్నారు దానిని మద్రాసుకు తీసుకుపోయి అక్కడ టిన్ చేసి విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తే కె. జీ. 35 లేక 40 రూ. లకు కొన్న దానిపైన 10 రెట్లు, 50 రెట్లు కూడా అధిక లాభాన్ని ఆర్జించడానికి మిడిల్‌మెన్‌కు అవకాశం దొరుకుతోంది. కష్టపడి పనిచేసే ఫిషర్‌మెన్‌కు కాని, ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిడ్‌కి గాని దీనివల్ల ఏమి లాభం లేకుండా పోతున్నది. వీళ్లని ఎక్స్‌ప్లాయిట్ చేసి మిడిల్‌మెన్ లాభపడుతున్నారు. ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ పెట్టడం జరిగింది కాని అవి డిఫంక్ట్ అయిపోయాయి. ప్రతి ఫిషర్‌మెన్ విలేజిలో, మెరైన్ ఫిషర్‌మెన్ వుండే చోట్ల కోఆపరేటివ్ సొసైటీస్ పెట్టి తీరాలనే నిర్ణయం తీసుకోవడం ఎంతైనా అవసరం. కోఆపరేటివ్ సొసైటీస్ తరపున వాళ్లకు నెట్స్, బోట్స్ మున్నగునవి సరఫరాచేసి, వాళ్లకు కావలసిన కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీస్ కల్పించి, ఫిష్ క్యూరింగ్ యార్డ్స్ కూడా పెట్టి చాలి అన్నిటికంటే ముఖ్యంగా కోస్టల్ ఫిషర్‌మెన్ విలేజెస్ అన్నింటికీ కూడా రోడ్స్‌వేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి బహుశా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వరల్డు బ్యాంకుతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా వార్త. ఇది ఒక ప్రొడక్టివిటీ స్కీమ్ చేపల పెంపకం అంటే ఆహారాన్ని వుత్పత్తి చేసే పథకం, అన్ని విధాలుగా దేశానికి వుపయోగపడే పథకం. మరి ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వరల్డు బ్యాంకువారిని ఎందుకు ఒప్పించలేకపోయిందో మెప్పించలేకపోయిందో తెలియదు కాని; వరల్డు బ్యాంకు ఎయిడ్ తీసుకొని వాళ్ళకు కావలసినటువంటి కోల్డు స్టోరేజ్ ఫెసిలిటీస్ కల్పించడం, రోడ్స్ వేయడం, ఎలక్ట్రిసిటీ సదుపాయం కల్పించడం ఈ విధంగా వాళ్ళకు కావలసిన సదుపాయాలన్నీ కల్పించినట్లయితే వాళ్ళకు ఎన్నో విధాలుగా వుపయోగపడే అవకాశం వుందని నేను మనవిచేస్తున్నాను. వాళ్లకి మార్కెటింగ్ ఫెసిలిటీస్ కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలి. టౌన్స్‌కి వెళ్ళి చేపల్ని అమ్ముకోడానికి వాళ్లకి వెహికిల్స్ మున్నగు సౌకర్యాలు లేనందువల్ల ఆ సముద్రతీర ప్రాంతంలోనే వాళ్ళు అమ్ముకోవలసొస్తోంది. వెహికిల్స్ లేనప్పుడు బుట్టల్లో ఎత్తుకుని ఏ రెండు మైళ్ళో, మూడు మైళ్ళో వెళ్ళి అమ్ముకోవడానికి వీలులేదు. ఎందుకంటే అది పెరిషబుల్ కమడిటి. దూరం పోయి అమ్మడానికి వీలుండదు, అట్లాకాకుండా వాళ్ళు సముద్రతీర ప్రాంతంలో వుండబడే ఏ పల్లెటూళ్లకో పోయి చాల తక్కువధరకు అమ్ముకోవలసి వస్తున్నందువల్ల ఫిషర్‌మెన్ బాగుపడే అవకాశం లేకుండా పోతున్నది. అందుకని మార్కెటింగ్ ఫెసిలిటీస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించవలసిన అవసరం వుంది. ఫిషర్‌మెన్ విలేజెస్‌కి రోడ్స్ వేయడమే కాకుండా చేపల్ని టౌన్స్‌కు తీసుకుపోవడానికి వాళ్లకు వెహికల్స్ సప్లయి చేయవలసిన అవసరం వుంది. ఇన్‌ల్యాండ్ ఫిషర్‌మెన్ గురించి

ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి బాధ్యతా తీసుకోలేదు. ఆ ఇన్‌ల్యాండ్ ఫిషర్ మెన్‌కు ఇంతవరకు నూలు గాని, వలలుగాని ఇచ్చినటువంటి పరిస్థితి ఎక్కడాలేదు. ఎక్కడైనా కొన్నిచోట్ల మెరైన్ ఫిషర్ మెన్‌కు యిచ్చారేమో కాని ఇన్‌ల్యాండ్ ఫిషర్ మెన్‌ను మాత్రం పూర్తిగా నెగ్లెక్ట్ చేయడం జరిగింది. బెస్తవాళ్ళు ప్రతి పూర్లోనూ వుంటారు. హరిజనులు, గిరిజనుల్లోకూడా చేపలు పట్టి జీవించే వృత్తి కలవారు చాలామంది వున్నారు. వాళ్ళకు చిన్న గుంటల్లోనో, చెరువుల్లోనో చేపలుపట్టి జీవించే అలవాటు వుంటుంది. అలాంటివాళ్ళకు ఈనాటి వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వపరంగా ఏ విధమైన ప్రోత్సాహం అందలేదని మనవిచేస్తున్నాను. ఇక కొన్ని చోట్ల ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ పేరుతో వున్న సొసైటీలకు ఫిషింగ్ రైట్స్ యిచ్చేస్తున్నారు. ఏ చెరువు అయినా గ్రామ పంచాయతీలో వుంటే ఫిషింగ్‌రైట్స్ వాళ్ళకు ఎంటెర్టైన్ చేస్తున్నారు. ఈ కోఆపరేటివ్స్ అన్నీ బేనామీగా తయారై, ఎవరో పెద్దవాళ్ళు ఫిషర్ మెన్ పేరుతో అజమాయిషీ చేస్తూ ఫిషర్ మెన్‌తో చేపలు పట్టించుకొని వాళ్ళచేతుల్లో నూటికి పది రూపాయలు పెడుతూ, మిగతా తొంభై రూపాయలు ఈ విధంగా మిడిల్ మెన్ తీసుకొంటున్న కోఆపరేటివ్ సొసైటీస్ ఈ రాష్ట్రంలో చాలా వున్నాయి. వాటిమీద సరిగా తనిఖీ లేకుండా నిజమైన ఫిషర్ మెన్‌ను మిడిల్ మెన్ ఎక్స్‌ప్లాయిట్ చేయడం జరుగుతోంది. దానిని చెక్ చేయవలసిన అవసరం వుంది. ఇక గ్రామాలలో వుండే గుంటలను పంచాయతీమీద బాధ్యతగా పెట్ట వలసిన అవసరం వుంది. కుంటలలో కాని, చెరువులలోకాని కలపడానికి ఫిషరీస్ డిపార్టుమెంట్ వాళ్ళు ఫిష్ సీడ్స్, నర్సరీస్ సీడ్ తీసుకుపోతే ఆ సీడ్‌ను డబ్బుపెట్టి కొనడానికి పంచాయతీ వాళ్ళు నిరాకరిస్తున్నారు. వాటితోవుండే అవసరాన్ని గ్రహించలేక ఈ విధంగా పంచాయితీవాళ్ళు నిరాకరించడం జరుగుతోంది. ఈ విధంగా నిరాకరించడం వల్ల ఫిషరీస్ డిపార్టుమెంట్‌వాళ్ళు తెచ్చే సీడ్ చెడిపోయే పరిస్థితికూడా ఏర్పడుతూవుంది.

Mr. Speaker : The House now stands adjourned till 5-00 p.m. 1-30 p.m.

(The House then adjourned to meet again at 5-00 p.m.)

(The House reassembled at 5 p.m. with the Hon'ble Speaker in the Chair.)

## GOVERNMENT BILLS

### The Tirumala Tirupathi Devasthanam Bill, 1979.

### Clause 23—(Contd).

(శ్రీ) కె.బి. సిద్దయ్య :— క్లాజ్ 23 సబ్ క్లాజు 4 (8) లో ఒక ఎమెండ్‌మెంట్ మూవ్ చేశాను. ఇది సాహిత్యము ప్రచురణకు సంబంధించిన విషయం. తమకు బాగా తెలుసు. ఈనాడు సాహిత్యం ప్రచురణలో యితర మతస్థులు కూడ ఉచితంగా ఎన్నో కరపత్రాలు, చిన్న చిన్న పుస్తకాలు వేసి తమ యొక్క మత వ్యాప్తి కోసం ఎన్నో ప్రచురణలు చేస్తున్నారు. ఒక చిన్న కరపత్రం కూడ ఫ్రీ ఆఫ్ కాస్టు వేయడానికి వీలులేకుండా చేసినారు. ఇది న్యాయంకాదు. మంత్రిగారు

పునరాలోచన చేయవలసిందిగా ప్రార్థించుచున్నాను. అందులో ఒక వాక్యం కలపాలని కోరుతున్నాను ఇంగ్లీషులో ఫ్రీ ఆఫ్ కాస్టు అని తెలుగులో తక్కువ ధరకు అని వున్నది. తక్కువ ధరకు మరియు ఉచితంగా, అవి ఏదైనా ఒక చిన్న కరపత్రము దేవాలయం గురించి గాని, భగవద్గీత గురించి గాని. వేదాలనుగురించి గాని ఏదైనా ప్రచురణ చేయడానికి, ఉచితంగా కరపత్రము వేసే దానికి అవకాశం లేకుండా వున్నది. ఈ దేశంలో మతానికి ముఖ్యమైన సంస్థ అని చెప్పుకుంటూ, కోటానుకోట్ల ఆదాయం వస్తున్నటువంటి అలాంటి పెద్ద సంస్థకు అవకాశం లేకుండా పోవడం చాల విచారకరమైన విషయం. మంత్రిగారు పునరాలోచన చేసి ఉచితంగా అనే పదము కలిపెట్టందుకు అనుమతించవలసిందిగా మరల మరల ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker :—The question is :

"In sub clause (4) (iii) of Clause 23 add the following at the end: "and also at free of cost."

The Amendment was negatived.

శ్రీ కె.బి. సిద్దయ్య :—ఈ ప్రొద్దు ప్రజలు ఉపనిషత్తులు, వేదాలు అర్థం చేసుకొనే స్థితిలో లేరు. వేదాల సారాన్ని ఉపనిషత్తుల సారాన్ని క్రోడీకరింపచేసి సామాన్య జనానికి అర్థం అయ్యేటట్లు చేసేది భగవద్గీత అనే విషయం అందరికి తెలుసు. ఈ రెండు పదాలు అందులో యాడ్ చేయాలి ఈ ఎమెండ్ మెంట్ ద్వారా అని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is;

"In sub-clause (4)(iv) of Clause 23 after the words "study of vedas," add the words "Bhagavad Geetha, Upanishads".

The Amendment was negatived.

Mr. Speaker : Now the Amendment No. 46,

శ్రీ కె. బి. సిద్దయ్య :—నేను దానిని గురించి చెప్పవలసిన అవసరంలేదు. అర్చకుల విషయం ప్రభుత్వానికి చాల చక్కగా తెలిసిన విషయమే. ఎన్నో పర్యాయములు, ఎన్నో మారులు వాగ్దానాలు చేసి ఉన్నారు. అందులో అన్ని కులాలకు సంబంధించిన వారిని కూడ అర్చకులుగా నియమించేదానికి ఈ ప్రభుత్వానికి ఎలాంటి సంశయం, సంకోచము లేదని చెప్పి ఉన్నారు. తప్పనిసరిగా అన్ని కులాల వారు భగవంతుని అర్చన చేసుకొనేదానికి హక్కులేదు అంటే న్యాయం లేదు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, యింకా వెనుకబడిన వర్గాలకు మేమే ప్రాతినిధ్యం వహిస్తున్నాము అంటున్నారు. ఎంతవరకు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారో చూడాలి. అలాంటి పదాన్ని కలిపేదానికి అభ్యంతరం ఉన్నదా? ఆ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని పరిశీలించేదానికోసం ఈ ఎమెండ్ మెంట్ తేబడింది. ఇప్పుడైనా మంత్రిగారు కలుపుతామని చెపుతారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాన్యం):—అధ్యక్షా, ఈ అమెండుమెంటును నేను బలపరుస్తున్నాను. అయితే, అర్చకాస్—అంటే క్లారిఫికేషన్ కావాలి. అన్ని కాస్టులలో వుండే వారందరినీ రిక్రూట్ చేసే అవకాశం యిస్తామని సుస్పష్టంగా చెప్పాలి. అర్చకులు-ఫలాన కులానికి చెందిన వారికి మాత్రమే యిప్పుడు పరిమితమై వున్నది. ఇతర కులాలకు సంబంధించి నిషిద్ధం లేదు—అనే మాట వారు వివరిస్తే మేము ప్రెస్ చెయ్యవలసిన అవసరం వుండదు. 5-10 p.m.

మిస్టర్ స్పీకర్:—అర్చన చేసే వారు అర్చకులు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—దీని డెఫినిషన్ వారి నోటి నుంచి వినాలను కుంటున్నాం.

Sri K. Venkatramaiah :—In clause 2 (a) Archaka includes a Pujari or other persons. So, it is very clear. They have not mentioned anything about the caste.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—గౌ. వెంకట్రామయ్యగారిని క్లాజు-43 ని దయ చేసి చూడమని చెబుతున్నాను. క్లాజు-43 లో —"Save as otherwise expressly provided in or under this Act nothing herein contained shall obstruct any established usage, custom, tradition or ritual of any temple or rights, honours, emoluments and the perquisites to which any person may by custom or otherwise be entitled to such temples". ఇవన్నీ భంగం చేయడానికి వీలులేదని వుంది. "Save or otherwise expressly provided in or under this Act". రేపు అర్చకులను, వేరే కులాల వారిని అప్పాయింట్ చేసినప్పుడు, యీ క్లాజు-43 అడ్డం రాబోతున్నదేమో, అందువలన అది అడ్డము రాదని వారు వివరిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:—అడ్డం వస్తుందని ఎట్లా అనుకుంటారు?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—క్లాజు-43 చూడండి. "Save or otherwise expressly provided in or under this Act nothing herein contained shall abstruct 'any established usage'

Mr. Speaker:— That is with regard to any person. That is the whole trouble.

Sri E. Ayyapu Reddy :—We are very happy. You are agreeing with us but we require the elucidation from the Government authoritatively. If they can agree with your opinion we will be quite happy. But the question is they are keeping silent. Clause 43 is so sweeping, i e., the existing established usage, custom and tradition shall remain as it is.

Mr. Speaker :—That is not in relation to archakas. That is only in relation to any person who has got any customary right. 43 has nothing to do with the archakas.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—దయచేసి మీరు ఒక విషయం గమనించండి. అందు అర్చకత్వం అనేది మాకు హెడిషనల్ గా వస్తున్నదని కొంతమంది వాదిస్తున్నారు అందువలన, తమరు దయచేసి క్లాజు-43కు సంబంధించి ఉన్న ఇంప్లికేషన్స్ చూడండి. 'As otherwise expressly provided in the Act nothing herein contained shall affect any established usage, custom, tradition or ritual of any temple'. A particular community has been doing only that ritual.

Mr. Speaker :—Section 43 has nothing to do with it.

Sri E. Ayyapu Reddy:—It has everything to do. Why are you supporting? What is this?

Mr. Speaker:—What do you mean by that?

శ్రీ పి. సుబ్బయ్య:—అర్చకత్వం ఒక కులం యొక్క గుత్త కాదని, ఎవరినయినా వేయవచ్చునని చెప్పమనండి.

Sri K. Venkatramaiah:—(Interruption).

Sri E. Ayyapu Reddy:—Clause 43 is there which requires....

Mr. Speaker:—It is your interpretation.

Sri E. Ayyapu Reddy:—It is not my interpretation. My interpretation has to be answered. I cannot see through your eyes. I see only through my eyes. As I understand as an ordinary......

Mr. Speaker:—You are perfectly entitled to see through your eyes and the Government is entitled to see through its eyes.

Sri E. Ayyapu Reddy:—We want to see whether we are seeing in the same way.

Mr. Speaker:—No. No. It is not the way.

Sri Ayyapu Reddy:— We want to see what we are seeing whether they are also seeing. If what they are seeing is different.. ఏ కులానికి చెందినవారయినా అర్చకులుగా వుండవచ్చునని మీరు చెబుతున్నారు.

మిష్టర్ స్పీకర్:— ఎవరు అర్చన చేస్తూ వుంటారో వారు అర్చకులు అని చెబుతున్నారు...

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— నేను వెళ్ళి అర్చన చేస్తే నేను అర్చకుణ్ని అవుతానా?

మిష్టర్ స్పీకర్:—ఎవరయినా అక్కడ అర్చన చేసే వారు వుంటే వారు అర్చకులు అవుతారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఆ విషయం మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి

Sri K. Venkatramaiah:—(Interruption) It is very clear. It is not ambiguous.

Sri C. Janga Reddy :— Is he replying Sir ?

Mr. Speaker:—He has got a right to say, just as you have.

శ్రీ ఎం. ఓంకార్:— ఆ వివరణ మంత్రిగారి నోటి నుంచి రానివ్వండి.

శ్రీ పి. వి. చౌదరి:— అధ్యక్షా, ప్రభుత్వం యొక్క అభిప్రాయం ఇందులో పొందుపరచబడింది వారు ఆ విధంగా అర్థం చేసుకుంటే అందుకు నాకు అభ్యంతరణ లేదు. నేను మాత్రం అంగీకరించడం లేదు. ప్రభుత్వం యొక్క అభిప్రాయం ఇందులో పొందుపరచబడింది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ప్రభుత్వం యొక్క అభిప్రాయాన్నే మేము కోరుతున్నాం. అధ్యక్షా, తమరు చెప్పినదానితో మేము సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం. తమరు చెప్పింది-అర్చకులు ఒక కులానికి చెందవలసినది కాదు కులనిషిద్ధం లేదు అన్నారు, సంతోషం, కాని క్లాజు-43 ప్రకారం యిదివరకు వున్న యూసేజ్, కస్టమ్, రిచ్యువల్ యివన్నీ యథాతథంగా ఉండాలి, వీటిని ఏ మాత్రం ఎఫెక్టు చెయ్యడానికి వీల్లేదు అని వుంది, అంటే మార్పు చేపడానికి వీల్లేదు అని. ఇప్పుడు వున్న ఆచారాలు తుచ తప్పకుండా అనుసరించాలని వుంది. అందువలన, అదే మా ఉద్దేశం అని గనుక వారు అంటే, వేరే కులం వారికి, అర్చకత్వానికి అర్హత లేదు—అని స్పష్టంగా చెప్పమనండి, సంతోషిస్తాము, ద్వార్థికం లేకుండా చెప్పమనండి.

మిష్టర్ స్పీకర్:— ఈ క్లాజు ప్రకారం కూడా యిందులో కులప్రసక్తి లేదనుకుంటాను.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పటివరకూ ఎవరయితే అర్చన చేస్తున్నారో వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. అన్ని కులాలవారికి కాదు. కాదు అని వారు స్పష్టంగా చెబుతున్నారు, మీరిట్లా అంటున్నారు. చట్టం చేసిన తరువాత మేము బయటకుపోతే, ఎవరయినా అడిగితే ఏ కులం వాడయినా వుండవచ్చునని చెప్పమంటారా, లేక మొదటి నుండి వున్నవారే వుండాలని చెప్పమంటారా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— బోర్డును ఫార్మ్ చేసినప్పుడు, దీనిలో స్పష్టంగా చెప్పారు. "A person who represents category 5, where any one of the persons appointed shall be a person belonging to the Scheduled Caste" ఒక షెడ్యూల్డుకాస్టు పర్సన్ వుండితీరాలి అని. ఈవిధంగా స్పష్టంగా క్లాజు-4 లో పెట్టారు. బోర్డులో వుండాలని, అది ఎందుకు పెట్టవలసిన అగత్యం వచ్చింది వారికి? 'Any person can be appointed. Any person includes a person who belongs to a Scheduled caste, అధ్యక్షుల వారు ఇచ్చిన ఇంటర్‌ప్రిటేషనుతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నదా?

Sri Ahmed Sherif:—The word "Archaka" is more comprehensive. I have come across a Shiva Temple case where the "Shiva Archakudu" was interpreted to mean a person who has got faith and devotion for the service he does in the temple; he is a servant of the temple. One who has got faith and devotion, whoever he may be, doing service is called "Archakudu".

శ్రీ కె. బి. సిద్దయ్య:—అర్చకత్వం అనే దానికి డిఫినిషను క్లాజు 3 లో ఇవ్వబడింది. ఎవరు పూజలు చేస్తే వారు అని చెప్పారు. అందులో ఎవరికి భేదాభిప్రాయం లేదు. క్లాజు 4 లో ఈ చట్టంలో ప్రత్యేకంగా చెప్పబడిఉంటే తప్ప ప్రస్తుతం ఉన్న ఆచారాలు, పద్ధతులు అనుసరించవలసి ఉంటుందని చెప్పారు. చట్టంలో స్పష్టంగా చెబితే తప్ప ప్రస్తుతం ఉన్న ఆచారంలో మార్పు తేవడానికి వీలు లేదు కనుక ఈ సవరణ తీసుకురాబడింది. If clause 43 is read with clause 23, a clear answer will come out.

5–20 p.m. శ్రీ కె. వెంకటరామయ్య:—ప్రతి చట్టంలోను సేవింగ్ క్లాజు ఉంటుంది. క్లాజు 43 అటువంటిది.

Sri E. Ayyapu Reddy:—Shall we take it that the Government is agreeing with the Speaker's interpretation.

Mr. Speaker:—They are coming with their own interpretation.

Sri A. Veerappa:—The customs and traditions - whatever is existing—that will also be there. The definition is more important. Here the definition clearly includes - "archaka" inludes a pujari or other person who performs or conducts archana.

Sri E. Ayyapu Reddy:—We are not able to understand the view of the Government or the stand taken by them.

Sri A. Veerappa:—When there is infringement of customs and traditions—for that also a provision is there.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఇప్పుడున్న కష్టం, ట్రెడిషన్ ప్రకారం ఒక కులానికి చెందిన వారు తప్ప అర్చకత్వం చేయడానికి లేదు. తమరు ఒక ఇంటర్ప్రిటేషను ఇచ్చారు. దానిని ప్రభుత్వం ఒప్పుకుంటుందా?

శ్రీ పి.వి. చౌదరి:—లేదు.

శ్రీ ఎం. ఓంకార్:—మేము బైటకు వెళ్లిన తరువాత ఎవరైనా మమ్మల్ని అడుగుతారు చట్టంలో ఏమని పాస్ చేశారని. మేము ఏమి చెప్పాలి? మేము చెప్పింది వారు ఒప్పుకోనక్కరలేదు. కాని చేసిన చట్టం అర్థం ఏమిటంటే చెప్ప గలగాలి కదా.

మిస్టర్ స్పీకర్:—నేనేమీ ఇంటర్ప్రిటేషను చేయలేదు. ఎవరైనా అడిగితే మీకు అర్థమైనదేదో చెప్పండి, సరిపోతుంది.

శ్రీ యం. ఓంకార్ :—అర్థమయ్యేట్లు నిర్దిష్టంగా చెప్పమనండి. అన్ని కులాల వారు అర్చకత్వం చేయవచ్చును అనే మాట మంత్రిగారి నుంచి రానివ్వండి. లేకపోతే ఇప్పుడున్న సాంప్రదాయం ప్రకారం ఒక్క కులం వారే ఉంటారని అదే చట్టంలో పెట్టారని అనుకోమంటారా? చెప్పమనండి.

Mr. Speaker :—Has the Minister got anything to say?

(No reply)

Mr. Speaker :—He has nothing more to add. I am putting the amendment to vote. The question is:

"In sub-clause (4) (v) of Clause 23 after the word 'Archakas' add the words 'belonging to all castes.' "

Division:-( Ayes..52; Noes..52; Neutrals..Nil).
The amendment was negatived.

Mr. Speaker :—Now Mr. Siddiah will speak on Amendment No. 47.

శ్రీ కె. బి. సిద్దయ్య :—ఈ సవరణ చాలా ముఖ్యమైనది. భగవద్గీత చాలా పవిత్రమైనది. చట్టంలో ఆ పదం వాడకూడదంటే సంతోషిస్తాను. విచారపడ బోయేది లేదు. ఈ చట్టంలో భగవద్గీత ప్రచారం చేయాలని ఉండాలని నా సవరణ. దీనిని ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :—హిందూమత ప్రచారానికి సంబంధించి చట్టంలో ఉంది. అందులో భగవద్గీతకూడా వస్తుంది. వేరే ప్రత్యేకం పెట్టవలసిన అవసరం లేదు. భగవద్గీత పుస్తకాలను అప్పుడే ప్రింట్ చేస్తున్నాం ఈ ప్రచారంలో అది కూడ చేరి వుంటుంది.

Mr. Speaker:— The question is:

"In sub-clause 4 (v) of Clause 23 add the following at the end:—

'and also Bhagavad Geetha Pracharaks'."

The amendment was negatived.

Sri B. Machinder Rao:— We are not pressing amendments Nos. 48 and 49.

Mr. Speaker:— The question is:

"That the following amendments be withdrawn by leave of the House:—

'In the proviso (2) sub-clause (4) (ii) of Clause 23 delete the words' alter, added to.'

'Delete sub-clause (4) (iii) of Clause 23.' "

5-30 p.m. The motion was adopted and the amendments were withdrawn.

Mr. Speaker:—Now Mr. Machinder Rao will speak on Amendment No. 50.

Sri B. Machinder Rao:— Sir, Tamilnadu Government has accepted ; our Government may also accept.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అర్చకులను ట్రెయిన్ చేసేదానిలో 14 శాతం షెడ్యూల్ కాస్ట్, 5 శాతం షెడ్యూల్ ట్రైబ్స్. 25 శాతం వెనుకబడిన తరగతుల వారు అని సవరణ ఉద్దేశ్యము. అవ్వయ్యార్, నంబళ్వార్ మొదలైనవారు ఎంతో మంది వున్నారు. అర్చకులలో యీ కులాలవారుకూడ యింతమంది వుండితీరాలి అనేది పెట్టకపోతే వారు వచ్చేదానికి అవకాశం వుండదు, అస్పృశ్యతను పాటించ కూడదన్నాం. హరిజన్స్ పెడల్ మీదకు వీరిని తీసుకుపోవాలంటున్నాం. వారికి కూడ అవకాశమిస్తే ప్రభుత్వ చిత్తశుద్ధి యిక్కడ తేటతెల్లమవుతుంది చెప్పేది ఒకటి, చేసేది యింకొకటి అనే అభిప్రాయం పేద ప్రజానీకంలో వుంది. వెనుకబడిన వర్గాలలో అంతకంటె ఎక్కువ వుంది. Let us see whether the Government is able to stand the test.

శ్రీ పి. వి. చౌదరి :—ఎవ్వరికైనా ట్రెయినింగ్ ఇవ్వడానికి అభ్యంతరం లేదు. రిజర్వేషన్ అనేది ఇందులో లేదు. అందువల్ల వారి సవరణను ఒప్పుకోవడం లేదు. అర్చకుని గురించి చర్చించేటపుడు కులప్రసక్తి రాదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—వారికికూడ యింత పెర్సంటేజి అని అబ్జర్వ్ చేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—ట్రెయినింగ్ ఇవ్వడానికి అభ్యంతరం లేదు. ఎంత మంది వచ్చినా ట్రెయినింగ్ ఇస్తాం.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇంతమందిని తప్పకుండా పెడతామని హామీ ఇస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—రిజర్వేషన్ అనేది లేదు. ట్రెయినింగుకి ఏ కులాల వారు వచ్చినా ఆక్షేపణ లేదు. రిజర్వేషన్ ప్రభుత్వపరంగా లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The question is:

"Add the following after the sub-clause (4) (v) of Clause 23:

'provided Archakas so trained include not less than 14% of members belonging to SCs, 5% to S.Ts. and 25% to B.Cs.' "

Division : (Ayes..12, Noes..53, Neutrals.. Nill).

The amendment was negatived.

Sri S. Jaipal Reddy:—Amendments Nos. 51, 52 and 53 are not pressed.

Mr. Speaker:—The Question is:

"That the following amendments be withdrawn by leave of the House:—

'Add the following after sub-clause (4) (xiii) of Clause 23:

(xiv) any proposal chosen to provide educational and medical facilities or to promote the economic well being of the needy people.

In sub-clause (6) of Clause 23 for the words 'for such charitable..be prescribed' substitute the words 'for such developmental activities in this State as may be prescribed.'

In sub-claute (6) (c) Clause 23 for the word 'Committee' substitute the word 'Board."

The motion was adopted and the amendments were withdrawn.

Mr. Speaker :—Now, Mr. Omkar will speak on Amendment No. 54.

శ్రీ ఎం. ఓంకార్ :—క్లాజు 6 క్రింద అడిషనల్ క్లాజును పెట్టాలని అన్నాం. దేవస్థానంయొక్క నిధులను పారిశ్రామికాభివృద్ధికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టడానికి అవకాశం వుండాలని సవరణ. ఎస్టిమేట్స్ కమిటీలో నేను వుండి అక్కడకు పోయి మాట్లాడినప్పుడు ఎట్టి పరిస్థితులలోను ఈ రకమైన కార్యక్రమాలకు డబ్బును మరలించము అన్నారు. 30 కోట్లు నిలువ వున్నాయి. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. వైద్యం, విద్యతో పాటు ఇతర కార్యక్రమాలకుకూడ ఖర్చుపెడితే బాగుంటుంది అని. మత ప్రచారానికి ఖర్చు పెట్టుకొనవద్దని నేను అనలేదు.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇహం, పరం అన్నారు. పరానికి చేసుకొంటున్నారు. అభ్యంతరం లేదు. సర్ప్లస్ ఫండ్స్ ఈ లోకములో వున్న మనుష్యుల అభివృద్ధికోసం ఖర్చుపెట్టడం న్యాయంకదా. అందువల్ల సర్ప్లస్ ఫండ్స్‌ని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టడం న్యాయం.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్షా, ఈ సవరణ ముఖ్యమైనది. 5-40 p. m.
గవర్నమెంటు పాలసీ కూడా అభ్యుదయ పాఠశాలలను ఏర్పాటు చేయాలనేదే. అయితే అభ్యుదయ పాఠశాలలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వంవద్ద డబ్బులేదు. కనుక దీని నుండి డబ్బు తీసికొంటే ఏమి అభ్యంతరం వుంది? మన శ్రేయస్సుకే డబ్బును వినియోగం చేయటంలో ఎవరికీ అభిప్రాయభేదం వుండవలసిన అవసరం లేదు. దీనిని ఇప్పటికైనా దేవాదాయ శాఖామంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. దీనిని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి:—ప్రస్తుతం వున్న పాలసీ మాదిరిగా తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన ప్రచారం, అక్కడి యాత్రికులకు కావలసిన సౌకర్యాలు సేఫ్‌గార్డ్సు కోసం తప్ప ఇటువంటి వాటికి ప్రభుత్వం అనుమతించటం లేదు.

Mr. Speaker:—The question is:

"Add the following after sub-clause (6) of Clause 23 :

'(7) the Board shall with the approval of or by the order of the Government invest in the industry other developmental programme of the State.

Sri M. Omkar Pressed for division and the House divided thus:

Ayes—11; Noes—53 Neutrals—Nil.

The Amendment was negatived.

శ్రీ కె. బి. సిద్ధయ్య :—అధ్యక్షా, ఎమెండ్‌మెంటు నం. 55 చాలా ముఖ్యమైన ఎమెండ్‌మెంటు. దీని గురించి మంత్రిగారికి స్వయంగా చెప్పాను. ఇది రాజ్యంలోని పెద్ద మత సంస్థ అని మీరే అంగీకరించారు. మతం కొరకు డబ్బు వినియోగించాలనుకొంటున్నారు. దేశంలో ఆధ్యాత్మిక చింత తగ్గి, నైతికంగా పతనమైన స్థితిలో వున్నాము. అభ్యుదయ పాఠశాలలు పెట్టి చిన్నతనం నుండే ఆధ్యాత్మిక శిక్షణ, యోగాభ్యాసము నేర్పాలని ప్రభుత్వధ్యేయం. దేశం మొత్తం మీద ఇటువంటి ప్రచారం జరగటానికి వీలుగా ఈ ఎమెండ్‌మెంట్ తేవటం జరిగింది. దీన్ని మంత్రిగారు అంగీకరించకపోయినా ఇందుకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. నేను రెండు భాగాలుగా కోరాను. ఒకటి ప్రచార ట్రయినింగ్ ఇన్స్టిట్యూట్స్ పెట్టి తెలుగులోనే గాక ఇతర భాషలలో కూడా భగవద్గీతను ప్రింట్ చేయించి, యోగాలలో ట్రయినింగ్ ఇప్పించి, భగవద్గీత ప్రచారకులను అన్ని ప్రాంతాలకు పంపి ప్రచారం చేయించాలని. రెండవది ప్రతి స్కూలులో, ప్రతి కాలేజీలో భగవద్గీత యోగాభ్యాసం క్లాసులు పెట్టి నేర్పించాలని. మంత్రిగారు దీనిని అంగీకరించకపోయినా చిన్మయా మిషన్ వారు చేసినట్లుగా ఎమేండ్‌మెంట్‌లో చెప్పిన రీతిలో చేయటానికి పూనుకొంటామనే హామీని మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :—గౌరవ సభ్యులు చేసిన సూచన మంచిదే. తెలుగు భాషలోనే కాక ఇతర భాషలలో భగవద్గీతను అచ్చు వేసి ఇవ్వటానికి అభ్యంతరం లేదు ఎంత విస్తృతంగా ప్రచారం కావాలని సభ్యులు అభిప్రాయపడుతున్నారో అంత విస్తృతంగా ప్రచారం అయే అవకాశాలు కలుగచేస్తామని దానికి ఈ ఎమెండ్‌మెంటు అవసరం లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:— The question is:

"Add the following after sub-clause (6) of Clause 23:

'(7) It shall be lawful to the Board to establish an institution called."

'The Bhagavad Geetha Pracharaks Training Institution' and the institute shall give training to as many persons as possible in as many languages as possible regarding Bhagavad Geetha and Yogas and after having appointed one Bhagvad Geetha Pracharaks for each taluk in Andhra Pradesh and as many pracharaks as possible in the rest of the country at reasonable honororium to spread the teachings of Bhagavad Geetha. It is also lawful to the Board to give training to the elementary schools, high school teachers and lecturers of colleges and appoint at least one teacher for each elementary school and one teacher for each high school and one lecturer for each college as part-time Bhagavad Geetha Pracharaks at reasonable honororium."

Sri K. T. Siddaiah pressed for division.

The House divided thus:

Ayes—7, Noes—54, Neutrals—Nil.

The amendment was lost. 5-50 p. m

Mr. Speaker:- The question is:

"Add the following after sub-clause (6) Clause 23:

'(7) The Tirumala Tirupathi Devasthanam shall insure with the General Insurance Corporation of India all the valuables such as gold, silver, diamonds to make good the losses in case of thefts etc.,

The amendment was lost.

Mr. Speaker.—The question is:

"In the proviso to sub-clause (4) (ii) of Clause 23 the words 'On a resolution passed by both Houses of the State Legislature' shall be omitted."

The Amendment was carried.

Mr. Speaker :— The question is:

"In sub-clause (5) of Clause 23 for the words 'a sum of not less than rupees two and half lakhs' substitute the following:

'a sum of not less than rupees seven lakhs."

The Amendment was carried.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— తిరుమల తిరుపతి దేవస్థానం నిధి అనేది ప్రీవియస్ యాక్టులో లేదు. వారు తెలివితేటలతో ఆ డెఫినిషను జోలికి పోకుండా వదిలిపెట్టారు. తిరుపతి నిధులు ఏ విధంగా వుపయోగించాలనే డెఫినిషను చెప్ప

లేదు. చెప్పడానికి సాహసించలేదు. ఇక్కడ యిష్టం వచ్చినట్లు, కానకాన్స్, లడ్డూన్ అని వ్రాశారు. క్లాజు 3లో All monies belonging to the funds of the Trirumala-Tirupathi Devasthanams shall be deposited in such bank or treasury or be invested in such security in accordance with the guidelines that may be the Government in this behalf. గైడులైన్సు అంటే ఆల్ మనీస్‌కు మాత్రమే వుంది. అంటే మిగతా కానుకలగురించి ప్రభుత్వం గైడులైన్సు యిచ్చేదానికి వీలు లేదనేది స్పష్టం. మనీస్‌కు మాత్రం వుంది, బంగారంలాంటి దానికి లేదు డబ్బుమీద మాత్రం వుంది. You are interested in cash where to deposit, how to deposit, where to take it and where not to take it. You are not interested in other things.

స్పెషల్ యింటరెస్టు మనీపైన దేనికి? గైడులైన్సు యిస్తామంటున్నారు. నిధి అనేది బ్యాంకులో ట్రెజరీ యిన్వెస్ట్ చేసేదానిలో రీయిన్వెస్ట్ చేయబోతున్నారా, మార్చబోతున్నారా? ఇన్వెస్ట్‌చేసిన ఫండ్సు యథాతథంగా వుంటాయా? what the Government is going to do with the monies already invested? Is it goving to change? యీ యాక్టు వచ్చిన తరువాత యీ పవర్సును పురస్కరించుకొని దానిని మెడిల్ చేయబోతున్నారా ?

శ్రీ పి. వి. చౌదరి:— అధ్యక్షా, ప్రభుత్వానికి జనరల్‌గా అన్నింటి మీద అధికారాలు వున్నవనేది వారికి తెలియనటువంటిది కాదు. తిరుపతి దేవస్థానం నిధులు ఏ విధంగా వినియోగించాలనే దానికి ప్రభుత్వం యొక్క గైడులైన్సు ప్రకారముగా వినియోగించాలనే వుద్దేశముతో యిది చేయబడింది.

Mr. Speaker:- The question is :

"That Clause 23, as amended, do stand part of the Bill".

The Motion was adopted and Clause 23, as amended, was added to the Bill.

Class—24

శ్రీ యం. ఓంకార్ :—హిందూ ధర్మ రక్షణ సంస్థ స్థాపితం గురించి చెప్పాలి. మనది సెక్యులర్ స్టేటు. ఇంతవరకున్న చాప్టర్లు, సెక్షన్సు వేదాలకు భగవద్గీత ప్రచారానికి సంబంధించి వున్నవి. మతానికి సంబంధించి చేసుకోవచ్చు కాని హిందూ ధర్మ రక్షణ సంస్థ అనే దానికి స్టాట్యూటరీ హోదా యిచ్చి యీ బిల్లులో పెట్టి యాక్టు చేయడం సెక్యులర్ స్టేటు అనుకునే దానికి ప్రభుత్వ పాలసికి చాలా భంగకరమైనటువంటిది. దేశములో యీనాడు భిన్న మతాల వారు వున్నటువంటి పరిస్థితులలో యిది అపోహాలకు దారి తీయడానికి తోడ్పడుతుంది. దీనిని కంప్లీటుగా తీసిపారవేయాలి. మిగతా ప్రచారం వగైరా

చేసుకోడానికి ఆక్షేపణలేదు. హిందూ ధర్మ రక్షణ సంస్థ స్థాపితం అనేది బిల్లులో పెట్టడం వల్ల మతోన్మాదానికి దోహదం చేసినవారం అవుతాము. ఆ అప్రతిష్ట యీ శాసన సభకు రాకుండా వుండాలి. భిన్న మతాలలో అపోహలు ఎందుకు తీసుకురావాలి ? దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం. దీనిని వుపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

మిస్టరు స్పీకరు :— తిరుపతికి పోయేది హిందువులు. హిందూ ధర్మ రక్షణ సంస్థ పెట్టుకుంటే తప్పు ఏమిటి ?

శ్రీ యం. ఓంకార్ :— ఇది సెక్యులర్ స్టేటు, పాకిస్తాను యిస్లాం రిపబ్లిక్ అన్నది, హిందూ రిపబ్లిక్ అని చెప్పుకోండి.

మిస్టర్ స్పీకర్ :— ధర్మ సంస్థ డబ్బు ధర్మ ప్రచారానికి వుపయోగిస్తారు.

శ్రీ పి. సుబ్బయ్య :— విషయం ఏమంటే యిక్కడ మనం డబ్బు వసూలు చేస్తున్నాం. హిందూ ధర్మ రక్షణ సంస్థ అనేది రాజ్యాంగములో వున్న కాన్సెప్టుకు తప్పనిసరిగా విరుద్ధం. ఎందుకుంటే లౌకిక విధానం మన ప్రధాన లక్ష్యం. లౌకిక విధానానికి యిది భిన్నంగా వుంది. రాజ్యాంగములో చెప్పబడినదానికి భిన్నంగా వుంది. దానిని డిలిట్ చేస్తే సరిపోతుంది. తక్కిన విషయాలు ప్రచారం వగైరాలకు అభ్యంతరం లేదు. కాని హిందూ ధర్మ లక్షణ సంస్థ అనేది పెట్టడం న్యాయంకాదు.

శ్రీ పి. వెంకటరావు :— అధ్యక్షా, ఈ వాదనను ప్రొద్దున కూడ లేవదీశారు. This is a Hindu temple. This belongs to Hindu religion. So you cannot interpret secularism to this. It purely belongs to Hindu religion.

శ్రీ పి. సుబ్బయ్య :— బీబి నాంచారమ్మ ఎవరు ?

మిస్టరు స్పీకరు :— బీబి నాంచారమ్మ యిప్పుడు లేరు.

శ్రీ యం. ఓంకార్ :— బీబి నాంచారమ్మ లేనిది తిరుపతి దేవస్థానం ఎక్కడ ?

శ్రీ కె. వెంకటరామయ్య :— సెక్యులరిజం అంటే మతం వుండకూడదని కాదు. అన్ని రకాల మతాలు ఫ్లరిష్ కావాలి. సెక్యులరిజానికి యిది విరుద్ధం కాదు.

మిస్టరు స్పీకరు :— సుబ్బయ్య గారు, ఓంకారు గారు వారి సిద్ధాంతం ప్రకారముగా చెప్పేది కరక్టు, వీరు చెప్పేది కరక్టే.

శ్రీ యం. ఓంకార్ :— మన ప్రభుత్వం అందులో ఏ విధమైనటువంటి భాగస్వామిగా లేకుండా కేవలం ఆ సంస్థ చేసుకుంటే అభ్యంతరం లేదు. మన సూపర్విజను, అజమాయిషీ ఉంటుంది. మన ఉద్యోగస్తులు నిర్వాహకులుగా వుండబోతున్నారు. డబ్బుమీద ఆ సంస్థమీద అధికారంవుంటుంది. అటువంటప్పుడు దానినిఇప్పు

కుంటామంటే సెక్యులరిజమ్‌కు భంగకరం. రాజ్యాంగములో నిర్దేశించిన సూత్రాలకు భంగకరం. ఇది భిన్న మతాలలో విద్వేషం రెచ్చగొట్టడానికి తోడ్పడుతుంది. కాబట్టి విత్‌డ్రా చేసుకోవాలి.

6-00 p.m. శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—హిందూ ధర్మ రక్షణ సంస్థ అనేది ఇందులో వుంది. దీనివల్ల యితర మతాలవారికి అనుమానం వస్తుంది. రక్షణ సంస్థ అని వుంది. వేరే విధంగా పెట్టండి. అభ్యంతరంలేదు. సెక్యులరిజానికి యిది వ్యతిరేకం. ఇతర మతస్థులవారికి అనుమానం కలుగుతుంది కనుక వేరే విధంగా పెట్టండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ సి. జంగారెడ్డి:—ఈ పైసలు ప్రభుత్వానికి కావు. హిందూ మతం మీద నమ్మకం ఉండి ఇచ్చిన పైసలు. ఆ డబ్బును హిందూ మత రక్షణకు ఖర్చు పెట్టడంవల్ల వేరే మతస్థులకు ఏమీ కోపం రాదు. వేరే మతస్థులవారు ఏమి చేసుకున్న మనకు కోపం రాదు, సెక్యులర్ స్టేట్ అంటే అన్ని మతాలను సమానంగా చూడడం. ఒక మతానికి ప్రభుత్వపరంగా ప్రచారం అనేది ఉండకూడదు. మిత్రులు సుబ్బయ్యగారు ఆర్.ఎస్.ఎస్. ఆ ఆర్.ఎస్.ఎస్‌కు. హిందూ మతానికి ఏమీ సంబంధంలేదు. కనుక ఈ క్లాజు ఏదైతే ఉందో అది ఉండి తీరవలసిందే.

Sri B. Machinder Rao:—Sir, We are not pressing amendments 57 to 59.

Mr. Speaker:—The question is that lave be granted to withdraw the following amendments:

"In Clause 24 for the word 'Committee' substitute the word 'Board' wherever it occurs."

"Add the following after sub-clause (2) (iii) of Clause 24:

'Provided the literature to be published is scrutinised and approved by a Committee of experts appointed for the purpose by the 'Board."

"Add the following after sub-clause (2) (iv) of Clause 24:

'Provided the personnel to trained include not less thad 14% members belonging to S. Cs., 5% to S. Ts. and 25% to B. Cs,"

The motion was adopted and the amendments were withdrawn.

Mr. Speaker:—The question is:

"That Clause 24 do stand part of the Bill."

Sri M. Omkar pressed for division and the House divided thus:

CLASS-25

Ayes—56; Noes—5; Neturals—Nil.

The Motion was adopted and Clause 24 was added to the Bill

Srl B. Machindar Rao:—I am not pressing all the six amendments.

Mr. Speaker ;—The question is :

"That leave be granted to withdraw the following amendments ;

"In sub-clause (2) (i) of Clause 25 delete the words "in the traditional manner."

"In sub-clause (2)(i) of Clause 25 for the words "in the traditional manner" substitute the words "to the people belonging to all castes".

"Delete-Sub-clause (2) (ii) of Clause 25".
"Delete Sub-clause (2) (iv) of Clause 25".
"In sub-clause (2) (v) of Clause 25 after the words "Veda Pandits" add the words "from all castes".

and

"Add the following provisio after sub-clause (2) (v) of Clause 25 :

"Provided the Veda Pandits so elected are trained include less than 14% members belonging to S Cs and 25% members belonging to B. Cs."

The Motion was adopted and the amendments were withdrawn.
Mr. Speaker :—The question is :

Clause 25 do stand part of the Bill.
The motion was adopted and Clause 25 was added to the Bill.

CLAUSE 26

శ్రీ ఎమ్. ఓంకార్ :— ఆదాయాన్ని లెక్క కట్టేప్పుడు వ్యవసాయంలో ఖర్చు ఎంత తీస్తారు? 10 తీస్తారా? అంటే 10% బస్తాలు పండితే ఒక బస్తా మాత్రమే ఖర్చుకు మిగిల్చి 9 బస్తాలు నికరాదాయం క్రింద పరిగణిస్తారా? అది ఎక్కడయినా సాధ్యం అవుతుందా? అది విజ్ఞత అనిపిస్తుందా? అందులో ఉన్న రహస్యమేమిటి? మామూలు ఆచారం ప్రకారం 30, 40% పోతుంది. కనీసం 25% అయినా పెట్టండి. లేకపోతే దొంగ లెక్కలు చెప్పవలసి వస్తుంది. 20 బస్తాలు పండితే 10 బస్తాలు పండినట్లు లెక్క చెప్పి మిగిలిన 10 బస్తాలు ఏదో రకంగా కాజేసే పరిస్థితి ఉంటుంది. అధ్యక్షా, కనుక వ్యవసాయకులుగా ఆ పాయింటును మీరు నిర్ణయించండి.

Mr. Speaker :—The question is:

"In the provisio to sub-clause (3) (iii) (i) of Clause 26 for the words 'ten per cent' substitute the words 'twenty-five per cent".

The Amendment was negatived.

Mr. Speaker : — The question is :

"That Clause 26 do stand part of the Bill".

The Motion was adopted and Clause 26 was added to the Bill.

Clauses 27 to 35

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఈ డ్రాఫ్టు According to us it is Constitutionally invalid. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఆర్డరు పాస్ చేస్తే ఆ ఆర్డరును వయొలెట్ చేస్తే అది అఫెన్సు అవుతుంది. Clause 27 (3) says "Subject to such rules as may be prescribed, it shall be lawful for the Executive Officer" ఏది అఫెన్సు, ఏది అఫెన్సు కాదు అనేది డిటర్మిన్ చేయవలసింది లెజిస్లేచర్.

Mr. Speaker:—You please wind up.

Sri E. Ayyapu Reddy: I want to show the unconstitutionality and illegality, Clause by Clause.

Sri A. Veerappa : —What is the illegality in it? If it controvenes the Constitution, then, it is illegal

Mr. Speaker :—' It is accepted practice in the Lok Sabha that Speaker does not give any ruling on any matter of Constitution, within the legislative competence of the House or not. The House also does not take the decision on single question of vires of a Bill. It is open to the Members to express their views in the matter and to press arguements for or against vires for the consideration of the House..."

Sri E. Ayyapu Reddy;—I am not requesting you to give any order. I am expressing my opinion about the Constitutional validity. ' Subject to such rules as may be prescribed it shall be lawful for the Executive Officer by order to prohibit. within the Tirumala hills area notified under sub-section (1)." It can be tried by a Magistrate and can be punished with an imprisonment for three months. He has to say what is an offence and what is not an offence. That is an assential function of the Legislature which should not be left to the sweet will and pleasure of an Officer as to what is an offence and what is not an offence. If the Legislature is not defining as to what is an offence and what is not offence, it cannot delegate its power of an essentially legislative function to an officer. He may prohibit or he may not prohibit. He may create an offence or he may not create an offence. But one thing is that this delegation of powers to an Executive Officer is bad.

6 10 p. m. రెండవది ఇది కర్ణాటక గవర్నమెంటుకి అయినా డెలిగేట్ చేయవచ్చు. వారు నోటిఫై చేసి అది చేయవచ్చును, ఇది చేయకూడదు అది ఈ గవర్నమెంటుకి డెలిగేట్ చేసుకుంటగా, బోర్డుకి డెలిగేట్ చేయకుండా ఇది ఎగ్జిక్యూటివ్

ఆఫీసరుకి డెలిగేట్ చేయడం అన్నది చాలా విచిత్రము. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇష్టపడితే అఫెన్సు క్రియేట్ చేయవచ్చును. లేకపోతే అఫెన్సు క్రియేట్ చేయకుండా పోతుంది. ఇంత లో లెవెలులో అతని అఫెన్సా కాదా అన్నది నిర్ణయించేఅధికారాన్ని, గవర్నమెంటుకి లెజిస్లేచరుకు వున్నటువంటి అధికారాన్ని ఒక ఆఫీసరుకి ఇవ్వడం. రెండవది ఇది ఒక్క తిరుమల తిరుపతి దేవాస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకే ఈ అధికారాన్ని ఇవ్వడం మిగతా వారికి లేకపోవడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— ఒక్క క్లారిఫికేషన్. ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ప్రొహిబిట్ చేస్తాడు అనుకోండి. That offence will be tried by First Class Magistrate

Sri E. Ayyapu Reddy:—He is not going to punish them. ఏది ప్రొహిబిట్ చేయాలి, ఏది ప్రొహిబిట్ చేయకూడదు అనేది అతని డిస్క్రిషన్ He may prohibit a particular section and may not prohibit a particular section. దీనిలో చాల అవకతవకలు ఉన్నాయి. ఇది క్రిమినల్ ప్రొసీజర్ కోడుకి మిగతావాటికి వ్యతిరేకంగా ఉంది. By passing an order he is saying this is going to be an offence. To determine what is going to be an offence or not is essentilly a lesgislative function. లేకపోతే మనం చెప్పాలి. ఇది అఫెన్సు అవుతుంది, ఇది అఫెన్సు కాదు అని గవర్నమెంటు అయినా అధికారం ఇస్తే అర్థం ఉంది

మిస్టర్ స్పీకర్ :— ఈ ఆరే కదా ఆయన అఫెన్సు అని చెప్పబోయేది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఈ లైన్సు పైన ఏ భాగాన్ని ప్రొహిబిట్ చేయవచ్చును. చేయకుండా పోవచ్చును. ఆరింటిలో ఒకటి చేయవచ్చును ఇంకొకటి చేయకపోవచ్చును ఒక టైముకి చేయవచ్చును ఇంకొక టైముకి చేయకపోవచ్చును. అతని ఆర్డరుపైన ఉంది. It is left to the sweet will and pleasure.

మిస్టర్ స్పీకర్ :— అట్లా కాదు. ఈ ఆరు అఫెన్సుని ఎన్యూమరేట్ చేశాము.

Sri E. Ayyapu Reddy:—We have not precribed any limitations. ఈ ప్రొద్దు ఆర్డరు పాస్ చేస్తాడు రేపురద్దు చేస్తాడు. ఒక విషయంలో పాస్ చేస్తాడు ఇంకో విషయంలో పాస్ చేయడు. అది ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుయొక్క డిస్క్రిషన్‌లో అతనికి ఇష్టము వచ్చినప్పుడు ఇష్టము వచ్చిన నేరానికి, ఇష్టము వచ్చిన ఏరియాకి ఇష్టము వచ్చిన క్లాజుకి పరిమితం చేసి ఆఫీసరుయొక్క డిస్క్రిషనులో అతను ఇష్టము వచ్చినట్లు పరిమితం చేసే పద్ధతిలో ఆర్డరు పాస్ చేయవచ్చును గాని ఫిక్సెడ్‌గా ఒకటి చేసి తీరాలి అనే నిబంధన లేదు.

Mr. Speaker:—"Subject to such rules as may be prescribed The Government presciibes the rules. ఏమి ప్రొహిబిట్ చేయాలి. ఎట్లా ప్రొహిబిట్ చేయాలి అనే విషయం రూల్సు ప్రొవైడు చేస్తారు.

Sri E Ayyapu Reddy:—This is further deligation. There is already a delegation to the Government and further delegation for further delegation. That is one aspect the other aspect is this. There is some Act or other covering all these aspects. ఈ సబ్జెక్ట్సు అన్నీ కవరు అయిపోయాయి. ఇతర ఎనాక్టుమెంట్సులో ఆర్టికల్ 14 క్రింద ఈ క్లాజు హిట్ అవుతుంది. పవిత్ర దేవాలయములో ఇటువంటి కార్యక్రమాలు చేయకూడదు అన్నదాంట్లో వ్యభిచారము ఇన్‌క్లూడ్ చేయలేదు మరి అది నేరము కాదు అనుకుంటున్నారా? నిషిద్ధము కాదు అనుకుంటున్నారేమో నాకు తెలియదు. జూదము మొదలైన విషయాలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి పవరు ఇవ్వడం మంచిదే. అయితే ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకే ఈ అధికారాలు ఇవ్వడం ఏమిటి? శ్రీశైలము సింహాచలము. యాదగిరి, వేములవాడ దేవాలయాలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుకి ఈ అధికారాలు ఇవ్వలేదు ఏమిటి? ఇటువంటి అధికారాలు ఈ తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి మాత్రమే పెట్టడంతో విశిష్టత ఏమిటి? ఒక జనరల్ రెస్ట్రిక్షను కనుక ఉంటే ఒక సమగ్రమైన బిల్లును తీసుకుని రమ్మనండి. ఏ దేవాలయములోపల అయినా సరే 5 కిలో మీటర్లు మూడు కిలో మీటర్ల లోపల ఇటువంటి కార్యక్రమాలు అన్ని నిషేధించేటట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి అధికారం ఉంది అనేటట్లు ఒక సమగ్రమైన బిల్లు తీసుకు రండి. అది అందరు హర్షిస్తారు. కాని కేవలం ఒక తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి మాత్రమే ఈ స్పెషల్ పవర్సు అని అంటే మిగతా దేవాలయాల గురించి మీ అభిప్రాయం ఏమిటి?

Mr. Speaker:—You cannot go on speaking.

Sri E. Ayyapu Reddy:—If you find I am not speaking anything relevant you can call me to order. So long as I am speaking relevant......

M. Speaker:—You conclude.

Sri E. Ayyapu Reddy:—Let us take . this words "begging by any person; straying of any cattle, pigs or dogs." Are not the pigs and dogs cattle? "possession, use or consumption of any intoxicating liquor or drug." What about our xcise Act and the Minister? Suppose, if a man has got a legitimat permit, is this Act going to over-ride it? Suppose a man has got possession. I have got a right Therefore, there should be 'notwithstanding anything contained in any other Act."

Sri Ch. Parasurama Naidu:—It is implied.

Sri E. Ayyapu Reddy :—How is it implied? There is conflic between one Act and the other. Then, "possession, preparation or consumption of meat". Animal flesh is called meat. Fish, foul and poultry is not meat. The chicken meat can be eaten there, according to it.

Mr. Speaker:—You please conclude.

Sri E. Ayyapu Reddy:—If we are not allowed to speak.. మేము ఇక్కడ ఉండవలసిన పనే లేదు. నెలకు వెయ్యి రూపాయలు తీసుకుంటున్నది నిద్రపోయేదానికి కాదు. మాట్లాడే దానికి, లేకుంటే వచ్చి దస్కత్తు పెట్టి పోయేదానికి కాదు. బుద్ధిని పరిశ్రమ చేసేదానికి.

మిస్టర్ స్పీకర్:— దేనికైనా టైము లిమిట్ ఉంది.

Sri E. Ayyapu Reddy:—Clause 27 (3) (b) reads like this: 6-20 p.m.

"(b) Any person contravening an order made by the Executive Officer under clause (a) shall be punishable with imprisonment which may extend to three months or with fine which may extend to five hundred rupees or with both". దీనిని అఫెన్స్ క్రింద వాళ్ళు ఆర్డర్స్‌ను ప్రొహిబిట్ చేస్తే ఇది అఫెన్స్ అవతుందా? ఇది కాగ్నిజిబుల్ అఫెన్సా, నాన్ కాగ్నిజబుల్ అఫెన్సా అని చూసినట్లయితే ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం ఇది నాన్-కాగ్నిజబుల్ అఫెన్స్. పోలీసు వాళ్ళు ఈ కేసును దర్యాప్తు చేయడానికి గాని, ఎందులో ఇంటర్‌ఫియర్ కావడానికి గాని ఏ మాత్రం స్కోప్ లేదు. In case of non-congnisable offience, the police officers have nothing to do with it. They cannot Investigate ఈ అధికారాన్ని ఎవరు వుపయోగిస్తారు నేరం చేసిన వాళ్లను ఎవరు పరిశోధిస్తారు? ఎవరు పట్టుకుంటారు మొదలైన విషయాలగురించి ఏమీ లేదు. ఊరికేనే ఇట్ ఈజ్ పనిషబుల్ అని వదిలివేసారు. అన్నింటికంటే విచిత్రమైనది ఏమిటంటే—

Clause 27 (3) (c) "Not withstanding anything contained in the Code of Criminal procedure, 1973, an offence punishable under clause (b) shall be tried in a summary way by a Magistrate of the First Class specially empowered in this behalf by the Government". క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో దీనికి ఏదో విరుద్ధంగా వుంది. అయినప్పటికి దీనిని ఒక ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ట్రై చేయాలని అంటున్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఏది విరుద్ధంగా ఉందో చెప్పమనండి. Which provision of the C.P.C. is opposed to summary trial? Does it not provide for summary trial? There is a provision in the C.P.C. for summary trial. You please go through the contents of this clause, If these provisons are repugnant to the provisions of the C.P.C. it has to go for the assent of the President of India under the Constitution.

Sri N. Amarnath Reddy:—It is giving for the assent of the President of India.

Sri E. Ayyapu Reddy:—You have referred C.P.C. ఏ ప్రొవిజన్స్‌లో సమ్మరి ప్రొసీజర్ క్రింద ట్రై చేయరాదని వుందో చెప్పండి, సమ్మరి ప్రొసీజర్ క్రింద ప్రొవైడ్ చేసారు.

Mr. Speaker :—Then, there is ample scope for striking down this one by the Court. You do not bother about it.

Sri E. Ayyapu Reddy :—There is no question of botheration here.

మిస్టర్ స్పీకర్ :—బాదరింగ్ కాదండి Can you say that is good for us to go on arguing like this.

Sri E. Ayyapu Reddy :—When we are pursuing them, let us discuss over the important provisions.

Mr. Speaker :—I do not allow unnecessary discussion. For everything, there is a limit.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మేము ఇక్కడికి ఎందుకు వచ్చాం. సంతకం చేసి జీతాలు తీసుకోవడానికా ? I am very sorry, Sir. You are trying to curb the fundamental right of the Member. I am not speaking anything illegal. I am speaking Clause by Clause . .

మిస్టర్ స్పీకర్ :—ఒకే ఎమెండ్‌మెంట్ మీద అదే పనిగా మాట్లాడుతూ వుంటే ఎట్లా? There is some time limit

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (ముషీరాబాద్) :—మరి అటువంటి బిల్సు తీసుకువస్తే... ....

Sri E. Ayyapu Reddy :—Will you tell me what this Clause means? What is the C.P.C.? Which provision obstruct the summary trial? Are we to simply pass this Bill? Let any one of them tell me..

మిస్టర్ స్పీకర్ :—మీకు ఇష్టం లేకపోతే మీరు అపోజ్ చేయండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—నేను ఇంత రిలవెంట్‌గా మాట్లాడుతున్నాను. ఏవరైనా చదువుకున్న వాళ్లు వున్నారా వాళ్లలో. చదువుకోకుండా వచ్చి....

(Interruptions)

Sri A. Veerappa: —I strongly object to this kind of comment. Do not prove yourself to be an intelligent ....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వి. చౌదరి :—గౌరవ సభ్యులు ఎవరైనా చదువుకున్న వారు వున్నారా అన్నారు ఆ మాటను విత్‌డ్రా చేయకపోతే అది సభా గౌరవానికి బాగాలేదు. వారు చట్టం చదివివుంటే వుండవచ్చు, చట్టం చదువకపోయినా విజ్ఞానం గలవాళ్ళు, అర్థం చేసుకోగలిగినవాళ్ళు ఈ వక్కన చాలమంది వున్నారు. కాబట్టి దయచేసి విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

(Interrputions)

Sri E Ayyapu Reddy :—Let myself make it clear, Sir....

Sri Ch. Parausurama Naidu :—Mr. Ayyapu Reddy has uttered those words, which are highly objectionable. It is a wording with too much of arrogance and presumption.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—ఎవరి గౌరవాన్ని తగ్గించాలనే వుద్దేశం లేదు.

Mr. Speaker :—You are an experienced Lawyer. You should not speak in such a way....

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— పరుశురామనాయుడుగారు! నేను ఎవరిని ఇన్సల్ట్ చేయదలుచుకోలేదు. I will express my regrets. If I have hurt anybody, if I have by implication, directly or indirectly cast aspertions on the capacity of any one of these Members, I will say sorry. That is not my intention at all. What all, I said was— "I do not understand this Clause, i.e. 27 (3) (c) and let it be explained...." That is all. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో దీనికి విరుద్ధంగా ఏమున్నదో చెప్పండి ఏదీ లేదు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సమ్మరీ ట్రయల్స్ ప్రొవిజన్ వున్నది అని చెబుతున్నాను. కాబట్టి క్లాజ్ యొక్క అర్థం నాకు అర్థం కావడమే లేదు, ఇది ఎక్స్‌ప్లెయిన్ చేయండి, చదివివుంటే చెప్పండి అని అన్నాను. You can read out the particular portion of the C. P. C. and explain.

(Interruptions)

Sri Ch. Parasurama Naidu:-- Holding the Book and showing it to us and asking us to explain is a sort of insult, Sir. 6-30 p. m.

(Interruptions)

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— మరొకసారి తమరు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చూడండి.

You please see Clause 27 (3) (c)

"Not withstanding anything contained in the Code of Criminal Procedure, 1973, an offence punishable under clause (b) shall be tried in a summary way by a Magistrate of the First Class espicially empowered in this behalf by the Government".

In fact, every Magistrate is empowered by the High Court, under Criminal Procedure Code, to hold a summary trial. It is not necessary for us, for the Government to again empower the same gentleman to try a case summarily. Therefore that Clause.. "shall be tried in a summary way by a Magistrate of the First Class specially empowered in this behalf by the Government" appears to have been included by mistake or by over-sight. Then, see Clause 27 (3) (d).. ఇంతవరకు మనం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఎన్ని ఎనాక్టుమెంట్స్ పాస్ చేశాము. కాని అఫెన్స్ కమిట్ చేస్తే దానికి కంపెన్సేషన్ క్రింద ప్రాసిక్యూటర్ వేయడం.. మేజిస్ట్రేట్ దగ్గరకు వస్తే కాంపౌండ్ చేయవచ్చు. But what about these powers given to the Executive Officer? ఎక్జిక్యూటివ్ ఆఫీసరే రీజనబుల్ సస్పిషన్ ఉంటే కూడ డబ్బు తీసుకోవచ్చునట. ఇలాంటి విస్తృతమైన అధికారం ఎక్కడైనా యిచ్చారా? అక్కడున్నటువంటి పిలిగ్రిమ్‌ను వాడికి యిష్టం లేక పోతే నీ దగ్గర అది పెట్టుకున్నావు, యిది పెట్టుకున్నావు, నేను సస్పెక్టు చేస్తున్నాను. నీవు డబ్బు యిస్తేనే వదలి పెడతాను లేకపోతే లేదు అని చెప్పే విస్తృతమైన అధికారాలు, డిస్‌పాటిక్ పవర్స్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌కు యివ్వడం వల్ల వచ్చే ఫలితాలు ఏమిటో అది ఒకసారి ఆలోచన చేశారా? ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు యిలాంటి పవర్స్ యివ్వడం వల్ల వచ్చే ఫలితాలు ఏమిటి? ఈ కేసు ఎవరు పెట్టాలి? పోలీసు పెట్టదు. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పెట్టాలనా? ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో పెట్టాలనా? స్పెషల్లీ ఎమ్‌పవర్డ్ బై గవర్నమెంట్ పెట్టాలనా? పెట్టకుండానే ముందు..

Sri N. Amarnadh Reddy :—It is compounding. In orginal drafting, compounding అని వున్నది.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—నేను ఈ క్లాజ్ పైన మాట్లాడకపోతే వారు కరెక్టు చేసే వారు కారు. Compensation for an offence అని పాస్ అయి ఉండేది మంచిది. 500 రూపాయలు తీసుకొని ఆయన యిష్టానుసారంగా వదలి పెట్టేదానికి అధికారం యిచ్చారా ? పేదవారి కథ ఏమి ? అఫెన్స్ కమిట్ చేసే వారు షావుకారు అయితే వాడు గప్‌చిప్‌గా త్రోవపట్టుకొని పోవచ్చు. పేదవాడు అయితే వాని తిప్పలు ఏమిటి? ఇంత నిర్దాక్షిణ్యంగా పేద పిలిగ్రిమ్స్‌కు, బాగా డబ్బు కలిగిన వారికి వ్యత్యాసం చూపిస్తున్నారు. వాడు త్రాగి తందనాలాడినా 500 రూపాయలు ముఖాన కొట్టేస్తే కాంపౌండ్ చేసుకొనిపోవచ్చు. చేతకాని వాడు అయితే వాని గతి ఏమి ? To err is human. 500 రూపాయలు యిచ్చి తీరాలి అంటే ఏమి చేయాలి ? తాకట్టు పెట్టాలనా ? ఏ యాక్టులో లేని అధికారం ఎందుకు యిచ్చారు. అఫెన్స్ అనుకుంటే యూనివర్సల్‌గా let it go before the Magistrate. మేజిస్ట్రేట్ దగ్గరకు పోతే ఒక వార్నింగుతో వదలి పెట్టవచ్చు. లేకపోతే ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ యాక్టు క్రింద మొదటి తప్పు చేసిన వాడు అయితే వాడిని వదలి పెట్టవచ్చు.

Sri A. Veerappa :—Even this is there in the I.P.C. The punishment is there either simple imprisonment or Rs. 500 fine

శ్రీ ఇ అయ్యపు రెడ్డి —ఈ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కోర్టుకు పోయి కాంపౌండ్ చేయకుండా తనంతట తానే కాంపౌండ్ చేసే అధికారం ఎవరు యిచ్చారు దీని వలన మీ ప్రయోజనం సాధించాలి అనుకుంటున్నారు? రెండవది, అతడు చార్జు షీట్ పెట్టాల్సిన పని లేదు. చార్జి షీట్ ఎక్కడ పెట్టాలి? If the accused person is in custody, it is a different matter. కస్టడీ అంటే ఎవరు కస్టడీలోకి తీసుకుంటారు? ఇది కాగ్నిజబుల్ అఫెన్స్ కాదు. నాన్ కాగ్నిజబుల్ అఫెన్స్. అరెస్ట్ చేసే దానికి లేదు. పోలీసు వారు ముట్టుకొనే దానికి లేదు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముట్టుకునే దానికి లేదు అరెస్ట్ చేసే దానికి లేదు. ఎవరో ఏదో చేస్తూ ఉంటే వారి దగ్గరకు పోయి నాలుగు డబ్బులు వసూలు చేసుకొనే దానికి వస్తుంది అంతకు మినహాయించి నాన్ కాగ్నిజబుల్ అఫెన్స్ కాబట్టి అతనిపై కేసు పెట్టి అరెస్ట్ చేసే ప్రశ్నే లేదు.

మిస్టర్ స్పీకర్ —నాన్ కాగ్నిజబుల్ అఫెన్స్‌లో అరెస్ట్ చేయకూడదా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : —లేదు

మిస్టర్ స్పీకర్ :—నాన్ కాగ్నిజబుల్ అఫెన్స్ వారెంట్ లేకుండా అరెస్టు చేయడానికి వీలులేదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి —మేజిస్ట్రేటు దగ్గరకు పోయి వారెంటు తెచ్చుకోవాలి

మిస్టర్ స్పీకర్ ·—కాగ్నిజబుల్ అఫెన్స్‌లో వారెంటు లేకుండా అరెస్టు చేస్తారు. నాన్‌కాగ్నిజబుల్ అఫెన్స్‌లో వారెంటు తెచ్చుకొని అరెస్టు చేస్తారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి ·—వారెంటు లేకుండా అరెస్టు చేయడానికి లేదు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడ మేజిస్ట్రేటు దగ్గరకు పోయి వారెంటు తెచ్చుకొని అరెస్టు చేయవలసిందే.

(Bell)

Mr Speaker :—If you go on arguing like this, the alternative open for this is to move the Closure Motion.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— మూవ్ చేయమనండి. మాకేమి ఆక్షేపణ లేదు. బిల్ పైన, పాయింట్ పైన మాట్లాడుతున్నారా? అది చూడాలి గాని యిర్రెలివెంట్‌గా మాట్లాడుతున్నారా? అది చూడాలి గాని క్లోజర్ మూవ్ చేస్తారు అంటే మూవ్ చేయమనండి. వద్దనేది ఎవరు? ఈ కాంపౌండ్ చేసే అధికారం—This is going to be the first rate harassment to the people there. గేమింగ్ యాక్టు వున్నది. ఎక్సైజ్ యాక్టు వున్నది. గేమింగ్ యాక్టు ఉండగా స్పెషల్ పవర్స్ యివ్వడం అనవసరం. ఈ క్లాజ్ ఎవరు డ్రాఫ్ట్ చేశారో, ఎందుకు డ్రాఫ్ట్ చేశారో అర్థం కావడం లేదు. Such a provision was not there in any one of the Enactments of the Hindu Religious and Charitable Endowments. The entire

clause has to deleted. If you want to bring an Enactment like this, let it be regarded as sacred and religious. ఈ పద్ధతిలో తీసుకువస్తే మంచిది కాదు. ఈ క్లాజ్‌ను ఉపసంహరించవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

6-40 p.m శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— ఈ క్లాజు ఇంతకుముందు మనం చర్చించిన దానికి కాంట్రడిక్టరీగా వుంది. ప్రభుత్వం పెట్టిన క్లాజెస్ వున్నాయి. పవిత్రమైన దేవాలయమని, ఎవరూ త్రాగకూడదని, మాంసం తినకూడదని, త్రాగడం గాని, జూదంగాని యివి వుండకూడదని, ఇది మనమందరం అంగీకరిస్తాం, కాని, ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. డిస్‌క్వాలిఫికేషన్స్ యాక్టులో 8వ సెక్షన్ చూడండి. అందులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు త్రాగడానికి అధికారం యిచ్చారు, ఇది చాలా విచిత్రంగా వుంది. ఇందులో ఏ విధంగా వుందో తమరు ఒకసారి గమనించండి.

"Clause 8 (viii) ....

Provided that nothing in this clause shall apply to the Executive Officer."

మీరు చెప్పిన ప్రకారం, పవిత్రమైన దేవాలయం కాబట్టి మనమందరం అంగీకరించవలసిందే. త్రాగకూడదు, కాని, డిస్‌క్వాలిఫికేషన్స్‌లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు స్వేచ్ఛ ఇచ్చారు, త్రాగడానికి.

మిస్టర్ స్పీకర్:— త్రాగమని కాదు. డిస్‌క్వాలిఫికేషన్స్‌లో చెప్పిన దానికి దీనికి ఏమీ సంబంధం లేదు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎప్పుడూ దేవుని దగ్గరనే వుంటారు.

మిస్టర్ స్పీకర్:— దానికి, దీనికి ఏమీ సంబంధం లేదు.

శ్రీ కె. వెంకటరామయ్య:— అధ్యక్షా, గౌ. అయ్యపురెడ్డిగారు చెప్పిన ప్రకారంగా, ఇది కేవలం తిరుపతి దేవస్థానానికి వర్తిస్తుంది, మిగతా దేవాలయాలకు వర్తించదు—అన్నారు. నా అభిప్రాయం ఏమిటంటే - ఎనాక్టుమెంట్, ఇంతకుముందు 66 యాక్టు వుంది. అది అన్ని టెంపుల్స్‌కు వర్తిస్తుంది, ఆ యాక్టు వున్నది, అది పోలేదు. ఇది తిరుపతి దేవాలయానికి సంబంధించిన స్పెషల్ ఎనాక్టుమెంట్. ఇది దేవాలయంలో పవిత్రత వుండడం కొరకు పెట్టారు. ఓల్డు యాక్టులో ట్రస్టీకి ఒక పవర్ ఇచ్చారు. ఏ దేవాలయానికి సంబంధించి అయినప్పటికి శిక్షించడానికి, మాజిస్ట్రేట్‌కు యిచ్చారు, 1966 దానికి సంబంధించి దీనిని ఏ కోర్టు స్ట్రైక్ డౌన్ చెయ్యలేదు. అది అన్‌కాన్‌స్టిట్యూషనల్ కాలేదు ఇది ప్రత్యేకంగా తిరుపతి దేవాలయానికి సంబంధించి తీసుకువచ్చినటువంటిది, ఇందులో అన్‌కాన్‌స్టిట్యూషనల్‌గా ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—The question is :

"That Clauses 27 to 35 do stand part of the Bill".

The Motion was adopted and Clauses 27 to 35 were added to the Bill.

CLAUSE 36

Mr. Speaker:—There is one amendment given notice of by Sri S. Jaipal Reddy and others. I am putting the amendment to vote.

The question is :

"For sub-clause 36 (2) of Clause 36 substitute the following:

"(2) the quorum for meeting of the Board shall be five and that of Committee two."

The amendment was negatived.

Mr. Speaker:—There are two Government amenduents. I will put them now to vote.

The question is :

"For sub-clause (2) of Clause 36, substitute the following :-

"(2) The quorum for a meeting:-

(a) of the Board shall be five of which one shall be the Chairman or the Commissioner ;

(b) of the Committee shall be two of which one shall be the Chairman or the Commissioner.

The Amendment was adopted.

Mr. Speaker :—The qusstion is :

"After sub-clause (3) of Clause 36, add the following as new -subclause (4) :-

(4) The Board shall meet once in every three months,"

The Amendment was adopted.

Mr. Speaker:—The question is:

"That Clause 36, as amended do stand part of the Bill".

The Motion was adopted and Clause 36 as amended was added to the Bill.

Sri E. Ayyapu Reddy:—Sir, let me speak about the other Clause too. There are certain Clauses— Clause 38, and Clause 44, we have to seriously think about them. You please go through Clause 38(2).

అధ్యక్షా, తమరు దయచేసి ఒక విషయం గమనించాలి. "కోర్టు ఆఫ్ కాంపిటెంట్ జూరిస్‌డిక్షన్" అన్నారు. ఏది కాంపిటెంట్ జూరిస్‌డిక్షన్? క్రిమినల్ కోర్టా? సివిల్ కోర్టా? రెవిన్యూ కోర్టా? రైల్వే స్టేషన్‌కుపోయి మా వూరికి టికెట్ యివ్వండి అన్నట్లుగా వుంది యిది. ఆయా కోర్టులకు సంబంధించి ఫైల్ చెయ్యడంలో వివిధ రకాలైన ప్రొసీజర్ వుంది. అది స్పెసిఫిక్‌గా చెప్పకుండా వేగ్‌గా చెబుతున్నారు. ఫలానా కోర్టు అని చెప్పవలసి వుంటుంది ఇదివరకు వున్న ఎనాక్టుమెంట్స్‌లో ఏమి చెబుతూ వచ్చామంటే "Judicial First Class Magistrate having local jurisdiction....' అని చెప్పుకుంటూ వచ్చాము. అందువలన, అతనికి జూరిస్‌డిక్షన్ వస్తుంది. Then, he gets jurisdiction to discharge the duties' If he is not named, how can he get the jurisdiction? నేను ఇంతకుముందు చెప్పినటుగా, మా వూరికి టికెట్ ఇవ్వమని రైల్వేస్టేషన్‌కు పోయి అడిగినట్లుగా వుంటుంది యిది. కోర్టు ఆఫ్ కాంపిటెంట్ జూరిస్‌డిక్షన్ అన్నారు. ఏ కోర్టు? సివిల్, క్రిమినల్, రెవిన్యూ కోర్టులకు సంబంధించి ప్రొసీజర్ వేరువేరు విధంగా ఉంది. అందువలన, దీని గురించి ఎక్కడబడితే అక్కడ నిర్ణయించ డానికి లేదు. ఇలా చేసినందువలన. సివిల్ కోర్టుకు జూరిస్‌డిక్షన్ యిచ్చినట్లవు తుంది. తరువాత, జూరిస్‌డిక్షన్ క్రియేట్ చేసిన యాక్టు, కింద, ఎన్‌క్రోచ్‌మెంట్ విషయంలో క్లాజు-37 అనుకుంటాను, "First Class Magistrate of Local Jurisdiction......" అన్నారు. తరువాత, క్లాజు-38-2 లో by some mistake or by over sight, they failed to mention that. It is the First Class Magistrate of local jurisdiction. ఇది సర్దుకోవలసివుంది. ఇందులో కూడా ఫస్టుక్లాస్ మాజిస్ట్రేట్ అని చెప్పారు. ఇది సరిదిద్దుకోవలసి వుంది. సివిల్ కోర్టుకు క్లాజు-44 క్రింద ఎలాంటి అధికారం లేదు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏమి నిర్ణయం చేసినా, కమిటీ ఏమి నిర్ణయం చేసినా ఎలాంటి అధికారంలేదు.

6.50 p.m. కట్టం, టాక్సిడిపను, రిచియల్ యథాతథంగా ఉంటాయని క్లాజు 43లో చెప్పారు. ఒక రిచియల్ గురించి కాని కట్టం గురించి కాని ఏదైనా డిస్‌ప్యూట్ వస్తే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కమిటీ, బోర్డు పరిశీలించిన తరువాత అదే ఫైనల్ అవుతుంది తప్ప ఏ కోర్టుకు అధికారం లేకుండా చేసారు. చట్ట ప్రకారంగా చెల్లదు. ఆర్డినరీ సివిల్ కోర్టుకు జూరిసిడిక్షన్ లేకుండా ఈ విధంగా ఊస్టు చేయడం న్యాయం కాదు క్లాజు 43 క్రింద ఇచ్చినదేదైనా ఉంటే దానిని క్లాజు 44 క్రింద హరించడం జరిగింది. దానిని గురించి సావకాశంగా ఆలోచన చేయలేదేమో, చేసినప్పటికి వారి ఆలోచనా పద్ధతికి నా ఆలోచనా పద్ధతికి పొత్తు కుదిరినట్లు లేదు. కోర్టుకు జూరిసిడిక్షను లేదు. ఎగ్జిక్యూటివ్ ఎవరైనా, ఏమైనా చేయాలంటే ప్రభుత్వానికి పోవాలి. అప్పీలుకు రివిజనుకు రివ్యూకు కూడా విస్తృతమైన అధికారం ఇచ్చారు. ఈ క్లాజులు పొరపాటుగా ఉన్నాయి. దీనిని సవరించుకోవలసివుంది. ఇంతకు ముందు ఇనాక్టుమెంట్సులో ఇటువంటివి లేవు. ఒక వేళ ఉంటే ఇంతటి విస్తృతమైన పదజాలంతో ఉండలేదు దీని కానిస్టిట్యూషనల్ వాలిడిటీ సందేహాస్పదం. దీనిని పునరాలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య:—క్లాజు 44 కు అయ్యపురెడ్డి గారి ఇంటర్ ప్రిటేషను సమంజసంగా ఉంది. 1966 పాత చట్టంలో సెక్షను 105 వర్డింగ్ నే ఇక్కడ రిపీట్ చేసారు. You please, go through Clause 44, Sir. "44. Save as otherwise, expressly provided in this Act, no notification issued, order passed, decision made proceedings or action taken, or other things done under the provisions of this Act by the Government, the Board, the Committee, the Executive Committee shall be liable to be questioned in any court of law." These wordings are the repetition of Section 105 of 1966 Act. Now, with regard to Clause 38(2) about the court of competent jurisdiction. కాంపిటెంటు జూరిసిడిక్షను అన్నప్పుడు క్రిమినల్ ప్రొసీడింగ్స్ కు ఎవరికి కాంపిటెంటు జూరిసిడిక్షన్ ఉందో తెలుసు. సివిల్ ప్రొసీడింగ్స్ ఐనప్పటికీ హైయరార్కీ ఉంది. ప్రాపర్టీ వాల్యూ బట్టి మున్సిఫ్-మేజిస్ట్రేటు కోర్టు, సబ్ కోర్టు, లేకపోతే జిల్లా కోర్టు కాంపిటెంటు అవుతాయి. ఇందులో ఇబ్బంది లేదు. It is not a civil proceedings. There is nothing wrong in this clause. They will select the competent court according to the value of the property. It is quite clear and everything is in order.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఆ చట్టాన్ని పూర్తిగా పరిశీలనచేస్తే వాళ్ళు ఏదీ ఒక చట్టంలోని ఒక సెక్షనును వక్కకి మక్కి గ్రుడ్డిగా కాపీచేసి పెట్టా పావిజన్సు నెగ్లెక్టు చేయడం వల్ల వచ్చే డిఫికల్టీసు చూడండి. ఆ చట్టంలో ఛాప్టరు 12 చూడండి పవర్స్ ఆఫ్ ది డిప్యూటీ కమిషనరు ఐన తరువాత పవర్ టు ఫైల్ ఎ సూట్ అని ఇచ్చారు. సెక్షన్ 78 లో —Right of suit against the decision of the Deputy Commissioner under Section 77:—

"78. Any person aggrieved by the decision of the Duputy Commissioner under Section 77 may, within one year from the date of publication of the decision, institute a suit in the District Court." అని వుంది. సెక్షన్ 77 క్రింద ఏదైనా డిప్యూటీ కమిషనర్ చేస్తే ఆటంకం కలిగితే within one year from the date of publication of the decision, institute a suit in the District Court.... అన్నారు. ఈ ప్రొవిజను ఉంటే నాకు ఆక్షేపణ లేదు. కొన్నింటిలో కోర్టుకుపోయి రుజువు చేసుకునే అధికారం ఉంది. సెక్షను 77 క్రింద డిప్యూటీ కమిషనరు కొన్ని నిర్ణయాలు చేస్తాడు సెక్షను 78 మరిచి పోయారు. ఒక సంవత్సరం లోపల కోర్టుకు వెళ్ళి కంటెస్టు చేయవచ్చు.

శ్రీ కె. వెంకటరామయ్య :— కాంపిటెంటు కోర్టు అనే దానికి చెప్పాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—క్లాజు 44 అనేది ప్రీవియస్ ఇనాక్ట్ మెంట్ లో ఒక సెక్షను మాత్రమే. But in Clause 43, it is mentioned as follows : "43. Save as otherwise expersslу provided in or under this Act, nothing herein contained shall affect any established usage, custom, tradition or ritual of any temple or the rights, honours, emoluments and perquisite to which any person may, by custom or otherwise, be entitled in such temple." క్లాజు 43లో చెప్పిన కస్టం, రిచియల్, ట్రాడిషన్

గురించి సందేహం వస్తే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చెప్పిన దానిపై కోర్టుకు వెళ్ళకుండా చేసారు. దానికి దీనికి తేడా లేదా? Previously, according to the 1966 Act, on any decision given by the Dy. Commissioner over so many subjects, they could go to a Court in the District and get the matters adjudicated. But, now, here, the final decision is only with the Government. And as a matter of fact,....

Sri K. Venkatramaiah :— Sir, if there is any lacuna, that has to be seen in future. As it is, there is nothing wrong in the Clauses.

Mr. Speaker:—Now, we have sufficient debate on this

The question is:

"That Clauses 37 to 51, First and Second Schedule do stand part of the Bill".

The Motion was adopted and Clauses 37 to 51, First and Second Schedules were added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title.

Mr. Speaker:—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do standpart of the Bill".

The Motion was adopted and the Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. V. Chowdary:—I beg to move:

"That the Tirumala Tirupathi Devasthenam Bill, 1979, be passed.',

Mr. Speaker:—Motion moved.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ఆఖరున ఒక విషయం చెప్పదలచుకున్నాను. ప్రతిపక్షం వైపు నుంచి చాలా రీజనబుల్ సవరణలు పెట్టాం. హరిజనులకు, గిరిజనులకు, స్త్రీలకు ప్రాతినిధ్యం భంగం కలుగకుండా చేయాలి అన్నాం. దానికి వారు ఒప్పుకోలేదు. ప్రజలు టిటిడికి ఇచ్చిన డబ్బును ప్రజలకే ఉపయోగపడేటట్లు పరిశ్రమాభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలని అన్నాం. దానికి వారు ఒప్పుకోలేదు. అయ్యపురెడ్డి గారు బయటకు వచ్చి వెడితే నగుబాటు కాకుండా చట్టానికి అనుగుణంగా మార్పులు చేయాలని సూచించారు. వాటికి కూడా అంగీకరించ లేదు. తరువాత నైనా మంత్రిగారు ఆలోచనకు పూనుకుంటారేమో చెబితే మంచిది. ఇప్పుడు పాసైనప్పటికి తరువాత సవరణ తీసుకురావచ్చును.

శ్రీ పి.సుబ్బయ్య :—అధ్యక్షా, ఇంత ఇల్-డ్రాఫ్టెడ్ బిల్ వాస్తవంగా చెప్పాలంటే ఏ ఒక్కటి లేదు. ఇందులో, అనర్థాలు చాలా ఉన్నాయి. ఇది లీగల్ బాటిల్ కాదు కనుక ఆ ప్రస్తావనలోకి పోను. సముచితమైన సవరణలను కూడా వారు ఒప్పుకోలేదు. సి ఆర్. పి సి. సందర్భంగా చెప్పినవి ఒప్పుకోలేదు. అన్నిటికంటే అర్చకత్వం విషయంలో, ఎవరు అర్చకులుగా ఉండాలనే విషయంలో అర్చకత్వం ఒక కులం వారి సొత్తు కాదనే విషయంలో ఎంత చెప్పినప్పటికి వారు ఒప్పుకోలేదు. ప్రజల దయా ఇచ్చే సొత్తు దేవస్థానానికి వస్తుంది దీనిని మానవతా దృష్టిలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాలి అనేది ప్రధానమైనది. కరువు పీడితమైన రాయలసీమలో దేవుడున్నాడు అక్కడ ఈ డబ్బును ఖర్చుచేసే సదుపాయం ఈ బిల్లులో కనబరచ లేదు. ఈ బిల్లుకు పరమే కాని ఇహం లేదు. మానవ సేవ లేదు. దీనిని ఏ మాత్రం అంగీకరించే పరిస్థితిలో లేము

శ్రీ కె.బి. సిద్దయ్య :—అధ్యక్షా, చాలా సవరణలు తెచ్చాము ప్రతిపక్షం వైపునుంచి తెచ్చిన సవరణలు అంగీకరించడానికి ప్రభుత్వానికి ప్రిస్టేజి అడ్డుకో వచ్చును. ఆ కారణంగా ఆలోచించి ఉండకపోవచ్చును. ఇక మీదటనైనా మేము తెచ్చిన సవరణలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో చట్టం తేవడానికి పూనుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. టిటిడి వారు ఒక రూపాయికి భగవద్గీత 30 వేల కాపీలు అచ్చు వేస్తే కొన్ని రోజులలో అయిపోయాయి. మరల చేస్తాం అన్నారు కాని ఇంతవరకు కాలేదు. దీనిని పూర్తి చేయాలని కోరుతున్నాను. మా సవరణలను దృష్టిలో పెట్టుకొని చట్టంలో మార్పులు భవిష్యత్తులోనైనా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri E. Ayyapu Reddy:—Sir, I am very sorry to say that this is one of the most ill-drafted Bills. As you are aware that the latest judicial pronouncement had clearly stated that "this ill-drafting has become chronic". But inspite of that, no attempt is made to thoroughly examine and make improvements. Something is copied from this enactment and that enactment and a hotch-potch Bill is put before this House; and the methods employed in allowing these Bills to become law is rather very depressive and rather, it seems to be at curse to study the Bill throughly, or to throw any enlightment or atleast raise points which required provocation and deeper thought. If any member comes forward with any useful suggestions, probably, he is Merely wasting his time. That is the impression we are going to get. It is not necessary to participate intelligently in discussions of the Bills. This is an original Bill running into 51 Clauses concerning a primary institution, a very big institution; very well-known throught India and the world also. Therefore, when we are passing a special enactment regarding that Bill, we ought to have taken all the care, not just hustled it. There has been practically no replies to some of the points made out. The Minister is merely saying that "I have nothing more to say! When I said with regard to a particular cause, 7.00 p.m.

he said "this Is a speacial provision and there is no provision with regard to other temples", Mr. Venkataramaiah said that there was a provision in previous enactment. I have again gone through the previous enactment. There is no such provision whether an Executive Officer is empowered to prohibit and convert it into an Act under the previous enactment. Again I have gone through when Mr. Venkataramaiah points out that particular provison. I am bound to correct myself. I do not say, am infallible, I may be committing mistakes, I may read it; but I may miss a point. I am not saying as if I am the authority and the infallible authority. But the necessity to have an intelligent debate and discussion is there. That cannot be stopped or chocked. But unfortunately what we have witnessed today is rather anger and passion but nothing with any type of reference to the enactment.

Sri A. Veerappa:—Speaker, Sir, here again I am referring to the previous position. His saying is not correct. When he says something not relevant i.e. "others are not educated and not learned" then we have to protest. This is not the correct way, Sir....

(Interruptions)

Sri E. Ayyapu Reddy:—Sir, I am not yielding for all these. He has a way of understanding things pervertly. What I have been saying is that you have to encourage intelligent and enlightened discussion on every clause especially when certain legal points arise. It is necessary to examine thoroughly and get them clarified. Sir, You know that in courts of law we take days together for interpretation. For example a word "meat" is used. Tomorrow a man may cut a foul and eat it and say it does not come under the definition of meat.

Therefore in all such cases, whenever we have pointed out, it is necessary for the Government to come forward without mistakes. I am not sying infallibly on the part of anybody. I have also stated that by mistake probably this might not have been properly drafted and so also there are printing mistakes also. It is especilly whenever the highest courts are coming forward with the litigation is on account of the fact that "the ill-drafting has become a chronic" and that has to be curbed Therefore, Sir, my object is that herealter atleast the Bills of such proportion and quality come forward it is better if they (the Bills) go to Select Committees where a thorough debate and reharsal can be done.

Sri K. Venkataramaiah:—Mr. Speaker, Sir, I know Mr. Ayyapu Reddy. I am very grateful to him and I have got every esteem because he is a very learned man: and he has interpreted so many things and it is for the interest of the House. But, to say that it is ill-drafted with carelessness' and all these things, we do not agree.

Because it is a draft approved and placed before ... are entitled to discuss and we have discussed, and ... a part of the enactment. So it is no use of saying that it is ...ted, careless and calousness etc. All these things, we do not agree.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—అధ్యక్షా, ఈ బిల్లు మొదట ... సెలక్టు కమిటీకి పంపాలని, తప్పులున్నాయని, లీగల్‌గా ... న్నాయని అయ్యపురెడ్డిగారు చెల్లారు. మీకు కోపం వచ్చి ... ఉన్నారు. మనం చేసే బిల్లులలో 50 పర్సెంటును కోర్టులు కొట్టేస్తున్నాయి. ... కు, ఫీజ్ ఇవ్వటానికి మనం ఇలా బిల్లులు పాస్ చేస్తున్నామా అనే అనుమానం కలుగుతున్నది. మేము ఏమి చెప్పినా ప్రభుత్వం అంగీకరించక పోవటం విచారకరం. దీనిని సీనియర్ ఎడ్వకేట్స్‌తో సంప్రదించి తిరిగి డ్రాఫ్ట్ చేసి ... ఓంకార్‌గారు ఇండస్ట్రీస్‌కు డబ్బు వినియోగించండి అని చెప్పారు, ... గారు ప్రచారం కోసం వినియోగించండి అన్నారు అధ్యాత్మిక చింతన ...కు, ప్రచారం కొరకు ఉపయోగించండని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:-Now the question is that The Tirumala Tirupathi Devasthanams Bill, 1979, be passed.

The motion was adopted and the Bill was Passed.

The Visakhapatnam Municipal Corporation Bill 1979

Mr. Speaker —Now I request the Minister for Endowments and Municipal Administration to move the Bill.

Sri P.V. Choudary : —Mr. Speaker Sir, with your kind permission I beg to move that the Visakhapatnam Municipal Corporation Bill, 1979 be taken in consideration.

Mr. Speaker : —The motion is moved.

The question is that The Visakhapatnam Municipal Corporation Bill. 1979, be taken into consideration. 7-10 pm.

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker: —I request the Members to move their amendments.

Sri K. B. Siddaiah :—Sir I beg to move:

In sub-clause (1) of clause 5 for the word "fifty" substituted the words "one hundred.

Sri N. S. N. Reddy:—Sir, I beg to move:

In sub-clause (1) of clause 5 for the words "at any time substitute the wards for the present,"

Sri K. B. Siddaiah:—Sir, I beg to move:

Add the following as new sub-caluse (iii) after sub-clause (2) (ii) of Clause 5.

"(iii) The Chairman, Zilla Parishad, Vishakhapatnam district shall be an ex-officio councillor of the Corporation "

Sri N. S. N.Reddy :—Sir, I beg to move.

In the third provisio to sub-clause (3) of Clause 5 for the word "two" substitute the word "four".

Sri K. B. Siddaiah :— Sir, I beg to move:

In the third proviso to sub-clause (3) of Clause 5 for the word two" substitute the words "one tenth of total seats shall be reserved for women".

Sri K. B. Siddaiah :—Sir I beg to move:
Add the following as new sub-clause (9) after sub-clause (8) of Clause 8—

"(8) Advance town planning with provision of roads and market etc., shall be made to the extent of 5 kms. having due regard to the continuous development of the city."

Sri K. B. Siddaiah :—Sir I beg to move:

In sub-clause (1) of Clause 9 for the the words "a special officer" substitute the words "an Advisory Committee consisting of those members of the Legislative Assembly and the Legislative Council of the State who shall be ex-officio Councillors, under sub-clause (1) and (ii) of sub-clause (2) of clause 5, and the Chairman of Zilla Parishad, Visakhapatnam District."

Sri K. B. Siddaiah :— I beg to move:

In sub-clause (3) of Clause 9 for the words " a new Special Officer" substitute the words "an advisory Committee."

Mr. Speaker :— Amendments moved:

Mr. Speaker:-There are no amendments to Clauses 2,3 and 4.

The question is that the Clauses 2,3 and 4 do stand part of the Bill.

The motion was adopted and Clause 2,3 and were added to the Bill.

CLAUSE 5

శ్రీ కె.బి. సిద్దయ్య: – హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో 100 మంది సభ్యులున్నారు రేపు విశాఖపట్టణం కూడా అభివృద్ధి అయి పెద్దది కావచ్చు మీరు ఎమెండ్ చేసే బదులు మార్జిను 100 వుంటే బాగుంటుంది.

శ్రీ పి.వి. చౌదరి:– ప్రస్తుతం వున్న జనాభాను బట్టి 50 వుంటే సరిపోతుంది జనాభా పెరిగినప్పుడు 100 వరకూ పెంచుకోవచ్చును.

Mr. Speaker:–The question is:

"In sub-clause (1) of Clause 5 for the word "fifty" substitute the words "one hundred".

The amendment was lost.

Mr. Speaker:–The question is :

"In sub-clause (1) of Clause 5 for the words at "at any time" substitute the words 'for the present'.

The amendment was lost.

Sri K.B. Siddaiah:–Sir, I am not pressieg, amendment No. 3.

Mr. Speaker:-The question is leave be granted to withdraw the following amendment.

"Add the following as new sub-clause (iii) after sub-clause [2] (ii) "clause 5."

"(iii) The Chairman, Zilla Parished, Visakhapatnam district shall be an ex-officio councillor of the Corporation".

The motion was adopted and the amendment withdrawn.

Mr. Speaker:--The question is:

"In the third proviso to sub-clause (3)of Clause 5 the word two substitute the four.

The amendment was lost.

శ్రీ కె.బి. సిద్దయ్య:— ఇందులో స్త్రీలకు ప్రాతినిధ్యం యివ్వాలని కోరడం జరిగింది. గ్రామీణ ప్రాంతం కాదు. మన జనసంఖ్యలో అర్ధభాగం స్త్రీలు. కార్పొరేషను వుండే ప్రాంతం. పట్టణాలలో వుండే స్త్రీలు ఎన్‌లైటన్‌గా వుంటారు. కార్పొరేషనులో ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వడం ధర్మంగా వుంటుంది. దీనిని ప్రభుత్వం పరిశీలించి యీ అమెండుమెంటును ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి.వి. చౌదరి:— "Not less than" అన్నాం, ఎక్కువ చేసుకో కూడదని ఎక్కడా లేదు. We can include at any time. There is no bar.

శ్రీ కె.బి. సిద్దయ్య:— ప్రభుత్వం ఉదారంగా వుండాలి.

Mr. Speaker —The question is:

"In the third provisio to sub-clause (3) of Clause 5 for the word "two" substitute the words "one tenth of total seats shall be reserved for women."

The amendment was lost.

Mr. Speaker :—The question is Clause 5 do stand part of the Bill.

The motion was adopted and Clause 5 was added to the Bill.

Clauses 6 and 7

Mr. Speaker:—The question is Clauses 6 and 7 do stands part of the Bill.

The motion was adopted and Clauses 6 and 7 were added to the Bill.

Clause 8

శ్రీ కె.వి. సిద్ధయ్య:— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. ప్రభుత్వం
7-20 p. m. ఆలోచన చేయవలసిన విషయం. మిత్రులు చాలా మంది బెంగుళూరు సిటి చూచి వుంటారు. ఆ సిటీ పరిమితి చూస్తే దాని పరిధి దాటి 5 కి. మీటర్లు మొదట రోడ్ ఫార్మేషను, ఎక్కడ మార్కెటు వుండాలి, ఎక్కడ స్కూలు వుండాలి, ఎక్కడ హాస్పిటలు వుండాలి, ఎక్కడ బస్ స్టాండు వుండాలి అని ఎడ్వాన్సు టౌను ప్లాన్ తయారు చేసి నాలుగు వైపులా ఒక ప్లాను ప్రకారముగా కట్టబడి చూడడానికి ఎంతో డీసెంటుగా వుంది. విశాఖపట్నమును యీ దినము కార్పొరేషను చేస్తున్నాము. స్టీలు ప్లాంటు వస్తున్నది అధికంగా కార్మికులు పెరిగిపోయే స్థితి. కాబట్టి 5 కి మీ. ల పరిమితి వరకు రోడ్స్ అన్ని నిర్ణయం చేసి ఎడ్వాన్సు ప్లాను వేస్తే ఆధునికమైన పట్టణముగా తయారు చేయడానికి వీలుంటుంది. పట్టణాన్ని ప్లాను ప్రకారముగా చేసుకోవాలంటున్నాం గాబట్టి యీ అమెండుమెంట్‌ను ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి.వి. చౌదరి:— అధ్యక్షా, వైజాగ్‌కు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వుంది, వారు కావలసినటువంటివి చేస్తారు గాబట్టి దీనివి ఆలోచించవలసిన అవసరం లేదు.

Mr. Speaker:— The question is :

"Add the following as new sub-clause (9) after sub Clause (8) of Clause 8."

'(8) Advance town planning with provision of roads and market etc., shall be made to the extent of 5 kms. having due regard to the continuous development of the city.'

The amendment was lost.

Mr. Speaker:— The question is

Clause 8 do stand part of the Bill.

The motion was adopted and clause 8 was added to the Bill.

(Clausc) 9

శ్రీ కె.బి. సిద్ధయ్య :—అధ్యక్షా, దీని వుద్దేశమ్ము ఏమంటే కౌన్సిలర్సు లేని సందర్భములో స్పెషల్ ఆఫీసర్ను వేసి మొత్తం ఆధిపత్యాన్ని వారి చేతిలో పెట్టే బదులు యీ చట్టములోని సబ్ క్లాజు మరియు 2 క్రింద విశాఖపట్నానికి సంబంధించిన శాసనసభ్యులను, మరియు విధాన మండలి సభ్యులను కౌన్సిలర్సుగా వేయవచ్చునని వారితోపాటు జిల్లాపరిషత్తు చైర్మన్ ను ఎడ్వైజరీ కమిటీలో వేస్తే బాగుంటుంది. స్పెషల్ ఆఫీసరును వేయవలసిన అవసరం లేదని ఈ అమెండుమెంటు మూవ్ చేస్తున్నాను. దానికి ప్రభుత్వం సమ్మతిస్తుందనుకుంటాను.

శ్రీ పి.వి. చౌదరి:—త్వరలో మనం ఎన్నికలు జరుపుకుంటున్నాం కాబట్టి ఎడ్వయిజరీ కమిటీ వేసి వెంటనే తొలగించడం బాగుండదు.

Mr. Speaker :—The question is :

"In sub-clause (1) of Clause 9 for the words "a Special Officer" substitute the words "an advisory Committee consisting of those members of the Legislative Assembly and the Legislative Council of the State who shall be ex-officio Councillors. under sub-clauses (i) and (ii) of sub-clause (2) of clause 5, and the Chairman of Zilla Parishad, Visakhapatnam District.".

Sri K.B. Siddaiah pressed for division.

The House divided thus :

Ayes—7, Noes—46, Neutrals—Nil.

The amendment was lost.

Mr. Speaker : The question is :

"In sub-clause (3) clause 9 for the words "a new Special Officer" substitute the words "an Advisory Committee".

The amendment was lost.

Mr. Speaker:—The question is Clause 9 do stands part of the Bill.

The motion was adopted and Clause 9 was added to the Bill.

Clauses 10, 11 and 12

Mr. Speake —The question is Clauses, 10, 11 and 12 do tand part of the Bill.

The motion was adopted and Clauses 10, 11 and 12 were added to the Bill.

Mr Speaker —The question is Clause 1, Enacting Formula and long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the the Bill

Sri P V Choudary —Sir, I beg to move that The Visakhapatnam Municipal Corporation Bill, 1979 be passed.

Mr, Speaker —Motion moved.

శ్రీ కె. సిద్దయ్య: అధ్యక్షా ఒక అడ్వాన్స్ ప్లాను వేయండి. క్రమబద్ధంగా పట్టణాలు కట్టండి, మురికి వాడలతో సక్రమంగా లేవు, సక్రమంగా చేసి అభివృద్ధి చేయమంటే డెవలప్ మెంటు బోర్డు వుంది అన్నారు చట్టములో చేస్తే ఏమిటి? 5 కి.మీటర్లు అని పెట్టి మార్కెటు ఎక్కడ వుండాలి మిగిలావి ఎక్కడ వుండాలి అని చెప్పి చేసి ఉంచవచ్చు. ప్రస్తుతం వారు తెచ్చింది ఎందుకు ఆమోదించాలి అనుకున్నా భవిష్యత్తులో అయినా ప్రతి పట్టణానికి ఒక అడ్వాన్స్ ప్లాను వుండటం అవసరం ప్రభుత్వం దానికి తగిన చర్య తీసుకుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి —అధ్యక్షా, ప్రతిపక్షంనుంచి అనేకమైన నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం జరిగింది మన దేశం సెక్యులరిజంకు కట్టుబడిన దేశం ఈ చట్టం అందుకు అనుగుణంగా లేదు మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా ఉంది.

7-30 p. m. మిస్టర్ స్పీకర్ —సెక్యులరిజం అంటే నాస్తికత్వమని తమ ఉద్దేశమా?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—సెక్యులరిజం అంటే తమకు తెలుసు, మాకు తెలుసు, అది పవిత్రమైనది. అన్ని మతాలకు సమాన స్థాయి ఉండాలి. ఒక మతంపై మరొక మతానికి ద్వేషం ఉండకూడదు. ఈ చట్టం సెక్యులరిజంకు విరుద్ధంగా ఉంది ఒక మతం పై మరొక మతం ద్వేషం కలిగించేట్లు ఉంది. ఇందులో అన్ని కులాలకు అవకాశం ఇవ్వలేదు. విశాల దృక్పథంతో సృజనాత్మకమైన దృక్పథంతో చేసిన సూచనలను తమ మెజార్టీతో త్రోసిపుచ్చారు. ఈ చట్టం మత తత్వాన్ని రెచ్చగొట్టేట్లు ఉంది కనుక దీనిని వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ బి. మఛ్చేందర్ రావు :—అధ్యక్షా, చాలా చర్చలు జరిగాయి. ఎస్.సి. ఎస్.టి లకు దేవస్థానం ఉద్యోగులలో అవకాశం లేదు. ఒక్కరే ఉన్నారు. తప్పకుండా రూల్సు ప్రకారం అక్కడ రిజర్వేషను అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— పేదలపై పన్నులభారం బాగా ఉంది. ఇళ్ళ పన్ను అధికంగా వేశారు. పైరవీ చేసి డబ్బు ఇస్తే తక్కువ పన్ను వేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మురికివాడలలో అన్ ఆథరైజ్డు అక్యుపేషన్సు చాలా ఉన్నాయి. వారి ఎడల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వారికి వేరే చోట్ల స్థలం చూపించి వారిని అక్కడినుంచి మార్చండి. పట్టణ అభివృద్ధి అనేది అందరికి సంబంధించిన విషయం. అందులో రాజకీయాలు ప్రవేశించకుండా చూడండి. అందరి సహకారం తీసుకునే విధంగా వ్యవహారం చేయండి. రాజకీయ పరమైన దురుద్దేశంతో కావాలని ఇప్పటివరకు ఎలక్షన్సు అవుతూ వచ్చారు. అనవసరంగా మరల పోస్టుపోన్ అయ్యేట్లు చేయకండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— విశాఖపట్టణం మునిసిపాలిటీని కార్పొరేషను చేశారు అది చేసినా అసలు ఎన్నికలు అనేవి జరుగుతాయా అనే విషయంలో ప్రజలందరికి అనుమానం ఉంది. ఎలక్షన్సు అయి ఇప్పటికి 10 సంవత్సరాలు అయింది. హైదరాబాద్ కార్పొరేషనుకు కాని వరంగల్‌లో కాని ఎక్కడ చూసినా స్పెషల్ ఆఫీసర్లు పాలిస్తున్నారు. ఎన్నికలు పెడతారనే విశ్వాసం ప్రజలలో కలగడం లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయితీలకు, సమితులకు, జిల్లా పరిషత్తులకు ఎలక్షన్సు పెడతామని అన్నారు. కాని అది జరగలేదు. ఇప్పుడైనా గ్రామ పంచాయితీయలకు ఎలక్షన్సు పెట్టండని అంటే హైకోర్టులో కేసు ఉందనే సాకుతో పెట్టడం లేదు. అసెంబ్లీ అయిన వెంటనే ఆగష్టులో కాని, సెప్టెంబర్‌లో కాని మునిసిపాలిటీలకు ఎలక్షన్సు జరుపుతామని ముఖ్యమంత్రిగారు వాగ్దానంచేస్తే బాగుంటుంది. ఆ అపోహను పోగొట్టడానికి మీరు వాగ్దానం చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— విశాఖపట్టణం మునిసిపాలిటీని కార్పొరేషనుగా చేసినందుకు నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను. నేను దీనిని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. విశాఖపట్టణమునకు ఈ నాడు ఒక బ్రహ్మాండమైన ఉక్కు ఫాక్టరీ రాబోతున్నది. దీనికి సోవియట్ యూనియన్‌తో అగ్రిమెంటు అయినారు. ఇది చారిత్రాత్మకమైన విషయం. ఈ ఉక్కు ఫ్యాక్టరీ గురించి మా కమ్యూనిస్టులం అంతా అప్పుడు అపోజిషనులో ఉన్నవారమంతా రాజీనామా చేసి వెళ్లిపోయాము. ఈనాటికి ఆ ఉక్కు ఫ్యాక్టరీ సాధించుకోగలిగాము. ఇప్పుడు విశాఖపట్టణం చాలా అభివృద్ధి అయ్యే అవకాశాలు ఉన్నాయి. మనం ఆ పట్టణాన్ని ఒక శృంగారమైన పట్టణంగా రూపొందించుకోవాలి. మంత్రిగారు మునిసిపాలిటీలకు తొందరగా ఎన్నికలు జరిపిస్తామని చెప్పారు. ఈ సందర్భంలో వారికి నేను అభివందనములు

తెలియజేస్తున్నాను. మీరు మాటలు చెప్పడం కాదు ఆచరణలో చూపించండి. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలో ఎన్ని ఆపదలు వచ్చినా మనం ఎన్నికలు జరిపించుకోవాలి. ప్రజాస్వామ్యంలో సకాలంలో ఎన్నికలు జరిపించకపోతే ప్రజలలో ఒక విధమైన అభిప్రాయం వస్తుంది కనుక ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఎన్నికలు తొందరగా జరిగేట్లు చూడవలసి ఉంది. వెంటనే ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యం ఉందని ప్రజలకు విశ్వాసాన్ని కలుగజేయగలరని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మశ్చీంద్ర రావు :—అధ్యక్షా, విశాఖపట్టణాన్ని కార్పొరేషనుగా చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అచ్చట అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి, డైరక్టర్ ఆఫ్ టౌను ప్లానింగుకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనుకు కో ఆర్డినేషను ఉండాలని మనవిచేస్తున్నాను. మురికివాడలు శుభ్రపరచడంలో కాని డ్రైయినేజి ఏర్పాటు చేయు విషయంలో కాని ఇళ్ళ స్థలాలు కేటాయింపు విషయంలో కాని. కో ఆర్డినేషను ఉండాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :- అధ్యక్షా, విశాఖపట్టణం చాలా పురాతనమైన పట్టణం అని అందరికి తెలుసు. అది దినదినం పారిశ్రామికంగా పెరిగిపోతున్నటువంటి విషయం సభ్యులందరికి తెలుసు. అక్కడ చాలా పరిశ్రమలు వస్తున్నాయి. ముఖ్యంగా స్టీల్ ప్లాంటు వస్తున్నది. విశాఖపట్టణం దినదినం పెరిగిపోతున్నది. అచ్చటి ప్రజల అవసరాలను గుర్తించి మునిసిపాలిటీ ప్రతిపత్తిగల దానిని నగర ప్రతిపత్తిగా చేస్తున్నాము. ఆ విధంగా ప్రజల అవసరాలు తీర్చేవిధంగా ఈ కార్పొరేషనును తీసుకొని రావడం జరిగింది. నేను ఎన్నికల విషయం మనవిచేస్తాను. వెంటనే మేము ఎన్నికలు జరిపించాలనే ఉద్దేశంతో బ్యాలెట్ పేపర్ను ముద్రించడానికి అవకాశం కల్పించాము. 21 సంవత్సరాల వయసు నుంచి 18 సంవత్సరాల వయసునకు తగ్గించి వారందరికి ఓటింగు హక్కు ఇవ్వాలనే ఉద్దేశంతో కొంత ఆలస్యం జరిగింది పంచాయితీ ఎన్నికలు కాని మునిసిపల్ ఎన్నికలు కాని వెంటనే ప్రభుత్వం జరిపించాలనే ఉత్సాహంతో ఉంది. ప్రజాస్వామ్యం మీద మాకు కూడా అభిమానం ఉంది. అయితే కొంతమంది మిత్రులు కోర్టుకు పోయారు. లీగల్‌గా వచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి ప్రభుత్వం రిస్కు తీసుకొని ముందుకుపోతే హైకోర్టునుంచి ఇంకొక అభిప్రాయం వస్తే మనం చేసిన వ్యయం అంతా వృధా అవుతుంది. దీనివల్ల కొంత ఆలస్యం జరుగుతున్నది. కాబట్టి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఎన్నికలు జరిపిస్తామని మనవిచేస్తున్నాను. మేము వారం రోజుల క్రితం విశాఖపట్టణం వెళ్ళివచ్చాము. అక్కడ స్టీల్ ప్లాంటు వచ్చినప్పుడు, మరికొన్ని ఫ్యాక్టరీలు

వచ్చినప్పుడు అచ్చటి ప్రజల ఆరోగ్యం కొంచెము కుంటుబడుతుంది. దానిని ఏ విధంగా నివారించాలనే విషయం దృష్టిలో ఉంచుకొని కార్యక్రమం రూపొందించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మిత్రులు, ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన సలహాలను దృష్టిలో ఉంచుకొని ముందు కార్యక్రమం జరిపిస్తామని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—The question is:

"That The Visakhapatnam Municipal Corporation Bill, 1979 be passed".

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker :—The House now stands adjourned till 8-30 a.m. 7-40 p. m.
on 25-6-1979.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Monday the 25th June, 1979.)